


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 14 బుధవారం | మే 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 239
Navabhoomi daily fallows..
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

# ఆపరేషన్ కెల్లర్

- కాల్పుల విరమణను ఉల్లంఘించిన పాక్
- షోపియాన్ జిల్లాలో ఉద్రిక్తత..పోలీసుల గాలింపుచర్యలు
- బలగాలు- ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు
- ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టిన భద్రతాదళాలు
- ఆపరేషన్ కెల్లర్‌ను ప్రకటించిన భారత ఆర్మీ

2





**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**
భారత్- పాకిస్తాన్ మధ్య కొనసాగిన యుద్ధం, శతృదేశ సైనికుల నుంచి ఎదుర్కొన్న ప్రతిదాడులు, మోర్టార్ షెల్స్ కాల్పుల మధ్య ఆందోళనకర వాతావరణం నెలకొన్న జమ్మూ కాశ్మీర్‌లో ఇప్పుడిప్పుడే పరిస్థితులు కుదుటపడు తున్నాయి. సాధారణ జనజీవనం ఏర్పడుతోంది. ప్రజలు తమ రోజువారీ పనుల్లో నిమగ్నమౌతోన్నారు. ఈ పరిణామాల మధ్య షోపియాన్ జిల్లాలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. భద్రత బలగాలు- ఉగ్రవాదుల మధ్య భారీ ఎన్‌కౌంటర్ సంభవించింది. జిల్లాలోని షుక్రూ ప్రాంతంలో ఈ ఉదయం ఈ ఎదురుకాల్పులు ఆరంభం అయ్యాయి. నాలుగు గంటల పాటు కొనసాగాయి. తుపాకుల శబ్దంతో ఈ ప్రాంతం మొత్తం దద్దరిల్లింది. షుక్రూ ప్రాంతంలో ఉగ్రవాదులు మాటువేసినట్లు పక్కా సమాచారం అందడంతో భద్రత బలగాలు, పారా మిలటరీ సిబ్బంది, జమ్మూ కాశ్మీర్ జాయింట్ సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. కార్డన్ అండ్ సెర్చ్ చేపట్టారు. ఈ తెల్లవారు జాము నుంచీ గాలింపు చర్యలు కొనసాగాయి. దీనికి ఆపరేషన్ కెల్లర్ అని పేరు పెట్టింది భారత ఆర్మీ. కార్డన్ అండ్ సెర్చ్ కొనసాగుతున్న సమయంలో సమయంలో ఉగ్రవాదులు వారిపై కాల్పులకు తెగబడ్డారు. దీనితో భద్రత సిబ్బంది ఎదురు కాల్పులు జరిపారు. ఎన్‌కౌంటర్ తీవ్రత

# యూకేలో కష్టమే

- వలసలను తగ్గించడానికి వీసా, వలస చట్టాలలో గణనీయమైన మార్పులు
- ప్రతిపాదిత మార్పులు యూకేలో పనిచేయాలని, స్థిరనివాసం పొందాలని ఆశిస్తున్న వేలాది మంది వలసదారులపై తీవ్ర ప్రభావం
- దేశానికి అర్థవంతమైన సహకారం అందించేవారికి మాత్రమే యూకేలో ఉండేందుకు అనుమతి: ప్రధాని స్టార్మర్ స్పష్టీకరణ

2



**లండన్-నవభూమిబ్యూరో**
ఇక యూకేలో భారతీయులకు కష్టమే.. బ్రిటన్ ప్రభుత్వం వలసలను తగ్గించడానికి వీసా, వలస చట్టాలలో గణనీయమైన మార్పులు తీసుకురావాలని యోచిస్తోంది.
బ్రిటన్ ప్రభుత్వం వలసలను తగ్గించడానికి వీసా, వలస చట్టాలలో గణనీయమైన మార్పులు తీసుకురావాలని యోచిస్తోంది. ఈ ప్రతిపాదిత మార్పులు యూకేలో పనిచేయాలని, స్థిరనివాసం పొందాలని ఆశిస్తున్న వేలాది మంది వలసదారులపై, ముఖ్యంగా భారతీయులపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. బ్రిటన్ ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఇమ్మిగ్రేషన్ శ్వేతపత్రం ఈ మార్పులకు సంబంధించిన వివరాలను వెల్లడించింది. - వలసల తగ్గింపు లక్ష్యం: వలస కార్మికుల సంఖ్యను తగ్గించడం, ఇమ్మిగ్రేషన్ వ్యవస్థపై ప్రభుత్వ నియంత్రణను బలోపేతం చేయడం ఈ సంస్కరణల ప్రధాన లక్ష్యాలుగా ప్రభుత్వం పేర్కొంది. బ్రిటన్‌లో పెరుగుతున్న వలస వ్యతిరేక సెంటిమెంట్, రిఫార్మ్ యూకే వంటి పార్టీలకు పెరుగుతున్న ప్రజాదరణ వంటి అంశాలు ఈ కఠినతరం చర్యలకు దారితీశాయి. దేశానికి అర్థవంతమైన సహకారం అందించేవారికి మాత్రమే యూకేలో ఉండేందుకు అనుమతి ఉంటుందని

# చీటింగ్ కేసులో శ్రవణ్‌రావు అరెస్ట్

- ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుల్లో ఒకరైన శ్రవణ్ రావుపై సీసీఎస్‌లో కేసు నమోదు
- విచారణకు పిలిచిన పోలీసులు..అనంతరం అరెస్టు..న్యాయమూర్తి ఎదుట హాజరు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడి శ్రవణ్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. చీటింగ్ కేసులో ఆయనపై అభియోగాలు రావడంతో.. కేసు నమోదు చేశారు. ఈ మేరకు విచారించేందుకు నోటీసులు ఆయనకు అందజేశారు. కాగా మంగళవారం సీసీఎస్ పోలీసుల ఎదుట శ్రవణ్ రావు విచారణకు హాజరయ్యారు. ఈ విచారణ అనంతరం శ్రవణ్ రావును పోలీసులు అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు.
గతంలో అఖండ ఎంటర్ ప్రైజస్ సంస్థను రూ. 6 కోట్ల మేర మోసం చేసినట్లు శ్రవణ్ రావుపై ఆరోపణలున్నాయి. ఈ మేరకు బాధితులు సీసీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అతడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం నాంపల్లి కోర్టులో ని న్యాయమూర్తి ఎదుట అతడిని హాజరుపరిచాలని నిర్ణయించారు. అందుకోసం అతడిని న్యాయమూర్తి ఇంటికి తరలించారు.

# 5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

- లోతైన అధ్యయనంతోనే రాష్ట్ర ఆదాయంలో పెరుగుదల
- అమరావతిలో ఉన్నతాధికారులతో ఆదాయార్జన శాఖలపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష
- ఈ ఏడాది రూ.1,34,208 కోట్ల ఆదాయం లక్ష్యం
- 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశం

2




**అమరావతి-నవభూమిబ్యూరో:** అక్షర క్రమంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో సైతం ఆ స్థానంలో నిలిపేందుకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులోభాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. అలాగే దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ ఉంది. దీంతో రాజధాని అమరావతి నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.అదే విధంగా రాష్ట్రంలో ఆదాయం పెరుగుదల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు.. లోతైన అధ్యయనంతోనే రాష్ట్ర ఆదాయంలో పెరుగుదల కనిపిస్తోందని స్పష్టం చేశారు. మంగళవారం రాజధాని అమరావతిలో ఉన్నతాధికారులతో ఆదాయార్జన శాఖలపై సీఎం చంద్రబాబు నాయుడు సమావేశమై సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా ఈ ఏడాది రూ. 1,34,208 కోట్ల ఆదాయం లక్ష్యమని తెలిపారు. 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇక సాంకేతికత వినియోగం ద్వారా పన్ను ఎగవేతలకు చెక్ పెట్టవచ్చునని చెప్పారు. అంతర్జాతీయంగా ఎర్ర చందనం విక్రయాలకు కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు.
ఇతర రాష్ట్రాల అక్రమ మద్యాన్ని రాష్ట్రంలో నిరోధించాలన్నారు. అందుకు తగినట్లుగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బంగారం కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉందని.. కానీ పన్ను ఆదాయం మాత్రం ఆ స్థాయిలో లేదని ఆయన పెదవి విరిచారు. ఈ విషయంపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# నైరుతి వచ్చేస్తోంది..

- చల్ల చల్లని కబురు చెప్పిన వాతావరణ శాఖ
- బంగాళాఖాతంతో పాటు అండమాన్ సముద్రంలోని కొన్ని ప్రాంతాలలో నైరుతి రుతుపవనాల రాక
- ఈ రుతుపవనాలు క్రమంగా దేశవ్యాప్తంగా
- విస్తరించబోతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడి

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** వేసవిలో ఎండలతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు భారత వాతావరణ విభాగం చల్లని కబురు చెప్పింది. బంగాళాఖాతంతో పాటు అండమాన్ సముద్రంలోని కొన్ని ప్రాంతాలలో నైరుతి రుతుపవనాల రాక ప్రారంభమైనట్లు అధికా రికంగా ప్రకటించింది. ఈ రుతుపవనాలు క్రమంగా దేశవ్యాప్తంగా విస్తరించబోతున్నట్లు తెలిపింది. దీంతో మరో వారం, రెండు వారాల్లో దేశవ్యాప్తంగా వర్షాలు కురవబోతున్నాయి. మే 13న నైరుతి రుతుపవనాలు దక్షిణ బంగాళాఖాతం, దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, ఉత్తర అండమాన్ సముద్రంలోని కొన్ని ప్రాంతాలలోకి విస్తరించినట్లు భారత వాతావరణ విభాగం ప్రకటించింది. వచ్చే మూడు, నాలుగు రోజుల్లో దక్షిణ అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాలు, మాల్దీవులు, కొమోరిన్ ప్రాంతాలు, దక్షిణ బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలు, మొత్తం అండమాన్-నికోబార్ దీవులు, అండమాన్ సముద్రంలోని మిగిలిన ప్రాంతాలు, మధ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలలో నైరుతి రుతుపవనాలు ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు వెల్లడించింది. %ూశ్రీంశీ =ముం% " రేపు నైరుతి ఆగమనం, ఇటు వడగాల్పులు- ఏపీ జిల్లాలకు తాజా హెచ్చరిక..!!" ఈ ఏడాది రుతుపవన వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా ఉంటుందని మరో కీలక విషయాన్ని కూడా భారత వాతావరణ విభాగం వెల్లడించింది. సాధారణంగా దేశంలో వర్షపాత దీర్ఘకాలిక సగటు 880 మి.మీ. ఉండగా.. ఈసారి ఇది 105 శాతం ఉంటుందని అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో ఉత్తర భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవడం, దిగువ వాతావరణ స్థాయిలలో పశ్చిమ గాలుల ప్రభావం, ఎగువ వాతావరణ స్థాయిలలో తూర్పు గాలుల ప్రభావం దక్షిణ ద్వీపకల్పంలో దాదాపు 40 రోజుల పాటు ఉరుములతో కూడిన ముందస్తు వర్షపాతం ఉంటాయని తెలిపింది. అలాగే వాయువ్య పసిఫిక్ మహాసముద్రంపై సాధారణం కంటే ఎక్కువ పీడనం ఉండటం వంటి అంశాలు రుతుపవనాల రాకను సూచించే ముఖ్య కారకాలు అని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మోహపాత్ర ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు తెలిపారు. ప్రస్తుతం దేశంలో వాతావరణ పరిస్థితులు ముందస్తు రుతుపవనాల రాకకు అనుకూలంగా ఉన్నట్లు వాతావరణ విభాగం ఛీఫ్ తెలిపారు. వీటి ప్రభావంతో కేరళలో రుతుపవనాల ప్రారంభం ఖాయమని ఆయన తెలిపారు. ప్రస్తుత గాలి

**అమృత్‌సర్‌లో కల్తీ మద్యం తాగి 21 మంది మృతి** 3

# లిక్కర్ స్కాంలో జగన్ సన్నిహితుడి అరెస్ట్



- లిక్కర్‌స్కామ్‌లో జగన్ సన్నిహితుడు బాలాజీ గోవిందప్ప అరెస్టు
- బాలాజీ గోవిందప్ప భారత సిమెంట్స్‌కు పూర్తికాలపు డైరెక్టర్
- ఏపీ లిక్కర్ స్కాం కేసులో బాలాజీ గోవిందప్ప ఏ 33 నిందితుడు
- ముందస్తు బెయిల్ పిటిషన్ ఏపీ హైకోర్టు డిస్మిస్
- ఎప్పుడైనా అరెస్టు తప్పదని బెంగుళూరులో ఆశ్రయం

2

**అమరావతి-నవభూమిబ్యూరో:**ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ముఖ్యమైన నిందితులుగా ఉన్న బాలాజీ గోవిందప్పను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. జగన్ కు అత్యంత సన్నిహితుడైన బాలాజీ గోవిందప్ప మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి ముడుపులు వసూలు చేసి ఆ సొమ్మును షెల్ కంపెనీలకు మళ్లిస్తారనే ఆరోపణలు ఉన్నాయి. జగన్‌కు అత్యంత సన్నిహితుడు బాలాజీ గోవిందప్ప అరెస్ట్ ఈ క్రమంలో పక్కా సమాచారంతో మైసూర్ లో ఉన్న ఆయనను అరెస్ట్ చేసి విజయవాడకు సిట్ అధికారులు తీసుకువస్తున్నారు. జగన్‌కు అత్యంత సన్నిహితుడైన బాలాజీ గోవిందప్ప భారతి సిమెంట్స్ కు పూర్తికాలపు డైరెక్టర్‌గా ఉన్నారు. ఇదిలా ఉంటే ఏపీ లిక్కర్ స్కాం కేసులో బాలాజీ గోవిందప్ప ఏ 33గా ఉన్నారు. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది. జగన్‌కు సన్నిహితులైన ముగ్గురికి నోటీసులు ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ దశలో ఉంది. కాగా మూడు రోజుల క్రితం బాలాజీ గోవిందప్ప తో పాటు ఏపీ సీఎంవో

# టాలీవుడ్ హీరో ఓవర్ యాక్షన్



- బెల్లంకొండ శ్రీనివాస్ ఓవర్ యాక్షన్
- జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీలో కారులో రాంగ్ రూట్‌లో హల్‌చల్
- ట్రాఫిక్ కానిస్టేబుల్‌పైకి కారుతో దూసుకు వెళ్లిన బెల్లంకొండ
- ట్రాఫిక్ కానిస్టేబుల్‌తో వాగ్వాదం..సీసీ కెమెరాల్లో రికార్డు

2




**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** టాలీవుడ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ ఓవర్ యాక్షన్ చేశారు. జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీలో కారులో రాంగ్ రూట్‌లో వచ్చిన అతడు హల్‌చల్ చేశారు. అక్కడే ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌పైకి కారుతో దూసుకు వెళ్లాడు. అయితే కానిస్టేబుల్ అడ్డుకొని నిలదీయడంతో.. బెల్లంకోండ శ్రీనివాస్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఇక హీరో బెల్లంకొండ శ్రీనివాస్ వ్యవహారాన్ని ట్రాఫిక్ కానిస్టేబుల్.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లినట్లు సమాచారం. బెల్లంకొండ శ్రీనివాస్ రాంగ్ రూట్‌లో రావడం ఒక తప్పు అయితే.. అక్కడ విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌తో దురుసుగా ప్రవర్తించాడం మరో తప్పు.
అంతేకాకుండా ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను కారుతో ఢీకొట్టేందుకు అతడు యత్నించాడు. దీంతో కారులో ఉన్న వ్యక్తి ఎవరనే విషయాన్ని ట్రాఫిక్ కానిస్టేబుల్ సరిగ్గా గుర్తించ లేదని తెలుస్తోంది. కానీ వాగ్వివాదం మాత్రం వీరిద్దరి మధ్య చోటు చేసుకుంది. మీరు.. ఇలా రాంగ్ రూట్‌లో రాకుడదు. మీరు ఇలా రావడం వల్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడిందంటూ హీరో

# డీఎస్పీ ఇంట్లో అక్రమంగా 100 బుల్లెట్లు

- లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన సూర్యాపేట డీఎస్పీ పార్థసారథి
- ఆయన ఇంట్లో అధికారులు తనిఖీలు చేపట్టగా అక్రమంగా 100 బుల్లెట్లు ఉన్నట్లు గుర్తింపు.

2



**సూర్యాపేట-నవభూమిప్రతినిధి:** ప్రజలకు అండగా ఉంటూ అక్రమాలను అరికట్టాల్సిన పోలీసు అధికారులే అవినీతికి పాల్పడుతున్నారు. లంచాలకు అలవాటు పడి పేద ప్రజలను వేధిస్తున్నారు కొందరు పోలీసు అధికారులు. తాజాగా ఓ డీఎస్పీ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. సూర్యాపేట డిఎస్పి పార్థసారథి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు.

# వల్లభనేని వంశీకి బెయిల్

- సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీకి బెయిల్
- వంశీతో పాటు మరో నలుగురికి బెయిల్ మంజూరు
- గన్నవరం టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్టు


2



**విజయవాడ-నవభూమిబ్యూరో**
వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి బెయిల్ మంజూరు అయింది. విజయవాడలోని ఎస్సీ/ఎస్టీ కోర్టు మంగళవారం వంశీకి బెయిల్ మంజూరు చేసింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీకి బెయిల్ దక్కింది. వంశీతో పాటు మరో నలుగురికి ఈ కేసులో కోర్టు బెయిల్ మంజూరు చేయడం జరిగింది. వల్లభనేని వంశీని 2023లో గన్నవరం టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో ఫిబ్రవరి 13, 2025న హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో సాక్షిగా ఉన్న ముదునూరి సత్యవర్ధన్ అనే వ్యక్తిని వల్లభనేని వంశీ బెదిరించి, కిడ్నాప్ చేసి తప్పుడు అఫిడవిట్ దాఖలు చేయించాడని ఆరోపణలు వచ్చాయి. సత్యవర్ధన్ మొదట కోర్టులో తనకు ఈ కేసుతో సంబంధం లేదని చెప్పాడు. అయితే, తర్వాత పోలీసులను ఆశ్రయించి వల్లభనేని వంశీ తనను కిడ్నాప్ చేసి బెదిరించాడని ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు ఆధారంగా వల్లభనేని వంశీపై కిడ్నాప్, బెదిరింపు, ఎస్సీ/ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు చేశారు. ఇప్పటికే టీడీపీ ఆఫీస్‌పై దాడి చేసిన కేసులో వంశీకి బెయిల్ వచ్చింది.గన్నవరం కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. తాజాగా కిడ్నాప్ కేసులో కూడా ఆయనకు బెయిల్ మంజూరు చేసింది కోర్టు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 13న వంశీని పోలీసులు

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 హైదరాబాద్ బుధవారం 14 । మే । 2025

## నవ వార్త



## సరస్వతీ పుష్కరాలకు సర్వం సిద్ధం.. ఈ నెల 15 నుంచి 26 వరకు పుష్కర పుణ్యస్నానాలు

**కాళేశ్వరం-నవభూమి:** రాష్ట్రంలో మహాప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కాళేశ్వర ముక్తీశ్వర పుణ్యక్షేత్రం సరస్వతీ పుష్కరాలకు సిద్ధమవుతున్నది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈ నెల 15 నుంచి 26 వరకు సరస్వతీ నది పుష్కరాలు వైభవంగా జరుగనున్నాయి. ఈ వేడుకలకు తెలంగాణతోపాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. ప్రతిరోజూ దాదాపు లక్ష మంది భక్తులు వస్తారని అధికారులు భావిస్తున్నారు. దీనికి తగినట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. దక్షిణ భారతదేశంలో ఒక్క కాళేశ్వరంలోనే సరస్వతి పుష్కరాలు జరుగుతుండటం విశేషం.
సరస్వతి పుష్కరం అనేది సరస్వతి నదికి జరిగే పండుగ. ఇది సాధారణంగా ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. సరస్వతి నదిని త్రివేణి సంగమం వద్ద ప్రవహించే అంతర్వాహిని (అదృశ్య నది)గా పరిగణిస్తారు. ఈ పుష్కరాన్ని బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించినప్పటి నుంచి 12 రోజుల పాటు ఆచరిస్తారు. మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభం కానుంది. మరుసటి రోజు సూర్యోదయం నుంచి పుష్కర పుణ్యస్నానాలు ఆచరించాల్సి ఉంటుందని కాళేశ్వరం పుణ్యక్షేత్ర ఆలయ అర్చకులు తెలిపారు. నది ఒడ్డున ఉన్న 10 అడుగుల సరస్వతి విగ్రహం, అరచేతుల్లో తాళపత్ర గ్రంథాల నిర్మాణం ఈ పుష్కరాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. దేశంలో ఎక్కడాలేని విధంగా ఒకే పానవట్టంపై ెం ం డ ు ు శివలింగాలు (కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి) ఉన్న పుణ్యక్షేత్రం కాళేశ్వరం ఒక్కడే కావడం గమనార్హం. ఈ రెండు లింగాలకు నిత్యం అభిషేకించిన నీరు గోదావరి, ప్రాణహిత నదుల సంగమ స్థానంలో కలుస్తుండటంతో ఇక్కడి సరస్వతి నదిని అంతర్వాహినిగా పిలుస్తారు. గతంలో 2013లో సరస్వతి పుష్కరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న తొలి పుష్కరాలు ఇవే కావడం గమనార్హం.

## 4సార్లు ఎమ్మెల్యే.. ఇందిరమ్మ ఇంటి కోసం ఎదురు చూపు



**హైదరాబాద్-నవభూమి:** నేటి కాలంలో వార్డు మెంబర్‌గా చేసే వారు సైతం భారీగా వెనకేసుకుంటున్నారు. ఇక సర్పంచ్, ఎంపీటీసీ, ఇలా వారి స్థాయిలను బట్టి.. వెనకుసుకునేవారి సంఖ్య ఇప్పుడు బాగా పెరుగుతోంది. ఇక ఎమ్మెల్యేల విషయానికి వస్తే.. వారి సంపాదన గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి సైతం.. తరాలబడి కూర్చుని తిన్నా తరగని ఆస్తిని వెనకేసుకునే వారు ఉన్నారు. మరి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి అంటే ఎంత సంపాదన వెనకేసుకుని ఉండాలి. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే వ్యక్తి.. ఒక్కటి కాదు.. రెండు కాదు ఏకంగా 4సార్లు ఎమ్మెల్యేగా పని చేశాడు. కానీ అతడి కుటుంబ సభ్యులు మాత్రం కడు పేదరికంలో ఉన్నారు. ప్రస్తుతం వారు ఇందిరమ్మ ఇంటి కోసం ఎదురు చూస్తున్నారంటే.. ఆ ఎమ్మెల్యే ఎంత నిజాయితీపరుడో అర్థం చేసుకోవచ్చు. వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు సూర్యాపేటకు చెందిన ఉప్పల మల్సూర్. కానీ ఆయనకు కనీసం సొంతిల్లు కూడా లేదు. పైగా ఆయనకు వారసత్వంగా వచ్చిన భూమిని సైతం ప్రభుత్వ పాఠశాలకు దానం చేశారు. ఇప్పుడు ఆయన కుటుంబ సభ్యులు ఎంత దారుణమైన పరిస్థితుల్లో ఉన్నారంటే.. పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న ఇంటిలో బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారు. ఇందిరమ్మ ఇంటి కోసం ఎదురు చూస్తున్నారు. దీంతో ఈ విషయం సంచలనంగా మారింది. గతంలో మల్సూర్.. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పని చేశారు. విలువలకు కట్టుబడి జీవించారు. అక్రమ సంపాదన కాదు కదా.. ఆయన జీతం డబ్బులను కూడా ప్రజా సేవకే వినియోగించారు. ప్రభుత్వం నుంచి ఆయన పొందింది ఏం లేదు. పైగా తనకున్న ఆస్తిని కూడా ప్రజల కోసమే దానం చేశారు. దీంతో ఇప్పుడు ఆయన కుటుంబ సభ్యులు దీన స్థితిలో జీవనం వెళ్లదీస్తున్నారు. వారు ప్రస్తుతం ఉంటున్న ఇల్లు కూడా సగం కూలిపోతే, మిగిలిన దాని పైన మీద టార్పాలిన్ కవరు కప్పిఆ కొద్ది జాగాలోనే తలదాచుకుంటున్నారు. ఎన్నికల ప్రచారం వేళ తమ ఇంటికి వచ్చిన నేతలు.. అధికారంలోకి రాగానే.. తమకు ఇల్లు ఇస్తామని, సంక్షేమ పథకాలు అందజేస్తామని హామీలు ఇచ్చారని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు చెప్పుకొచ్చారు. కానీ ఇప్పుడు ఆ నాయకులు, అధికారులు ఎవ్వరూ కూడా తమను పట్టించుకోవడం లేదని మల్సూర్ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మల్సూర్ కుటుంబ సభ్యులు అభ్యర్థిస్తున్నారు. ఈ వార్త తెలిసిన జనాలు.. నిజమైన ప్రజా సేవకులు అంటే వీళ్లు. ఇలాంటి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది అంటున్నారు. మరి నేతలు, అధికారులు వీరి అభ్యర్థనను ఏమాత్రం పట్టించుకుంటారో చూడాలి అంటున్నారు.

## తెలంగాణలో రెండురోజులు వడగండ్ల వానలు.. ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. పలు జిల్లాల్లో వడగండ్ల వానలు పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మంగళవారం నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ వడగండ్లు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని తెలిపింది. బుధవారం ఆదిలాబాద్, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ వడగండ్లు పడే అవకాశాలున్నాయని పేర్కొంది. యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని హెచ్చరించింది. అలాగే ఆసిఫాబాద్, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులతో కూడిన వానలు పడేందుకు అవకాశం ఉందని అంచనా వేసింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లోనూ వానలు కొనసాగుతాయని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది హైదరాబాద్ వాతావరణ కేంద్రం. అలాగే, ఈ నెల శుక్ర, శనివారాల్లోనూ రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని తెలిపింది.

## సైబర్ నేరస్తుల కోసం స్పెషల్ ఆపరేషన్

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో సైబర్ నేరస్తుల కోసం టీజీసీఎస్‌బీస్పెషల్ ఆపరేషన్ చేపట్టింది. 20 మంది సైబర్ నేరస్తులను అరెస్టు చేసింది. సైబర్ క్రిమినల్స్‌కు మ్యూల్ బ్యాంకు ఖాతాలు సరఫరా చేస్తున్న ఏజెంట్లతో పాటు.. సహకరిస్తున్న ముఠాను సైబర్ సెక్యూరిటీ బ్యూరో అరెస్ట్ చేసింది. మే నెల 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. అరెస్ట్ అయిన వారిలో 14 మంది మ్యూల్ ఖాతాదారులు, ఆరుగురు ఏజెంట్లు పట్టుబడిన వారిలో ఉన్నారు. నిందితులపై తెలంగాణలో 60కి పైగా కేసులు ఉన్నాయి. దేశవ్యాప్తంగా 515 సైబర్ నేరాలతో సంబంధం ఉన్నట్లు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు గుర్తించారు. పాథమిక విచారణలో 27 మ్యూల్ ఖాతాల ద్వారా దేశవ్యాప్తంగా రూ. 44.37 కోట్ల అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు గుర్తించారు. తెలంగాణలోనే ఐదుగురు నిందితులు చెక్కుల ద్వారా రూ 22,64,500 విత్ డ్రా చేశారు. నిందితులలో ప్రైవేటు ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, బ్యాంకు ఉద్యోగి ఉన్నారు. వ్యాపారం, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్, ట్రేడింగ్ పార్ట్ టైం ఉద్యోగాల పేరట మోసాలు జరుగుతున్నాయి.

## లేడీ అఘోరీ రాసలీలలు.. తెరపైకి మరో యువతి



**హైదరాబాద్-నవభూమి:** గత కొన్ని రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో లేడీ అఘోరీ పేరు మార్మోగిపోతుంది. ఇప్పటికే తాంత్రిక పూజల పేరుతో ఓ మహిళ వద్ద నుంచి భారీగా డబ్బులు వసూలు చేసిన కేసులో జైలులో రిమాండ్‌లో ఉంది. అంతేకాక అఘోరీ శ్రీవర్షిణి కన్నా ముందే తనను పెళ్లి చేసుకుందంటూ మొదటి భార్య రాధిక పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. పైగా ఇప్పటికి కూడా అఘోరీ ఆడా.. మగా అనే అంశంపై క్లారిటీ రాలేదు. ఇదిలా ఉంటే ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న అఘోరీపై మరో కేసు నమోదయ్యింది. ఈసారి అత్యాచారం కేసు ఫైల్ కావడం గమనార్హం. ఈ కేసు కరీంగనర్ జిల్లా, కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేశారు. ఆ వివరాలు..
లేడీ అఘోరీ తనకు బలవంతంగా తాళి కట్టిందని.. అంతేకాక తనపై అత్యాచారం ప్రయత్నం కూడా చేసిందంటూ ఓ యువతి కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సనాతన ధర్మం పేరుతో అఘోరి బాధితురాలితో పరిచయం పెంచుకుంది. ఆ తర్వాత తనను ట్రాప్ చేసి.. ప్రేమించానని మాయ మాటలు చెప్పిందని బాధితురాలు ఆరోపించింది. అంతటితో ఆగక.. తనను బలవంతంగా కొండగట్టు తీసుకెళ్లి మెడలో తాళి కూడా కట్టిందని పోలీసులకు తెలిపింది. ఆపై తనపై అత్యాచారయత్నం చేసేందుకు ప్రయత్నం చేసిందని.. తన ప్రైవేట్ పార్ట్స్‌పై చేతులు వేసిందని బాధితురాలు ఆరోపించింది. అంతటితో ఆగకుండా తనను బెదిరించి రూ. 3 లక్షల రూపాయలు తీసుకుందని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదులో వెల్లడించింది. ఈ విషయాన్ని బయటపెడితే చంపేస్తానంటూ బెదిరించిందని పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు అఘోరీపై 64(1), 87 318(4) 351(2) సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఆర్థిక మోసం కేసులో ఇప్పటికే పోలీసుల రిమాండ్‌లో ఉన్న అఘోరీని ఈ కేసుకు సంబంధించి కూడా విచారించే అవకాశముంది అంటున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ ఇటీవల అఘోరీపై మోకిలా పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. తాంత్రిక పూజల పేరుతో తన వద్ద రూ. 9.5 లక్షలు తీసుకొని మోసం చేసినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొంది. దీంతో రంగంలోకి దిగిన మోకీలా పోలీసులు.. అఘోరీని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం దీనిపై విచారణ జరుగుతోంది. మరోవైపు అఘోరీకి మొదటి భార్య తానేనంటూ రాధిక అనే మహిళ ఇటీవల మీడియా ముందుకు వచ్చింది. ఇదిలా ఉంటూ.. అఘోరీ.. శ్రీవర్షిణి అనే యువతిని సైతం పెళ్లి చేసుకుంది. అఘోరీ లీలలు ఒక్కోటి వెలుగు చూస్తున్నాయి. ఇంకెంతమంది బాధితులు బయటకు వస్తారో చూడాలి మరి అంటున్నారు జనాలు.

## సీఎం రేవంత్ కీలక నిర్ణయం.. ఇకపై విద్యార్థుల ఖాతాల్లోకే డబ్బులు



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ సర్కార్ విద్యార్థులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. వారికి మెరుగైన సేవలు అందించడమే కాక.. కాస్మోటిక్ ఛార్జీలను కూడా నేరుగా విద్యార్థుల ఖాతాల్లోనే జమ చేయాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో మంగళవారం సచివాలయంలో.. సీఎస్ సీఎస్ కె.రామాకృష్ణారావు.. రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆ వివరాలు..రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ వసతి గృహాల్లో మెరుగైన సేవలు అందించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా సీఎస్ కె.రామాకృష్ణారావు అధికారులను ఆదేశించారు. అంతేకాక రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం, చక్కటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని.. అందుకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం సచివాలయంలో ఈ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు.
అంతేకాక రాబోయే విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడా నాణ్యమైన సరుకులు, విద్యార్థులకు టెక్స్ బుక్స్, నోట్ బుక్స్ యూనిఫామ్స్, బెడ్ షీట్లు, కార్పెట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు కావాల్సిన ప్రతిపాదనలను సిద్ధం చేయాల్సిందిగా సీఎస్.. అధికారులను ఆదేశించారు. అలానే విద్యార్థులకు అందించే సరుకుల క్వాలిటీ విషయంలో రాజీపడొద్దని సీఎం ఆదేశించారని.. తదనుగుణంగా అధికారులు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సీఎస్ సూచించారు. ఆ డబ్బులు నేరుగా విద్యార్థుల అకౌంట్లలోకే.. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించే.. కాస్మెటిక్ ఛార్జీలను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్లో జమ చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించిందని సీఎస్ తెలిపారు. దీన్ని అమలు చేసేందుకు తగు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇందుకోసం డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని చెప్పారు. విద్యార్థులు తమకు కావాల్సిన కాస్మెటిక్ వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి మహిళా సంఘాలు నిర్వహిస్తున్న మొబైల్ విక్రయకేంద్రాలతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. దీని వల్ల నిధులు దుర్వినియోగం అయ్యే అవకాశం ఉండదని.. నగదు నేరుగా విద్యార్థుల ఖాతాల్లోనే జమవుతుందని వెల్లడించారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఇది అమల్లోకి వచ్చే అవకాశం ఉందంటున్నారు.

## లిక్కర్ స్కాంలో జగన్ సన్నిహితుడి అరెస్ట్

**(1వపేజీ తరువాయి)** మాజీ కార్యదర్శి ధనుంజయ రెడ్డికి , వైసిపి అధినేత వైయస్ జగన్ ఓఎస్డి కృష్ణమోహన్ రెడ్డి కి సిట్ అధికారులు విచారణకు రావాలని నోటీసులు ఇచ్చారు. కార్యాలయంలో గత ఆదివారం ఉదయం పదిగంటలకు విచారణకు రావాలని నోటీసుల లో పేర్కొన్నారు. నోటీసులను బేఖాతరు చేసి విచారణకు గైర్హాజరు వీరు నోటీసులను బేఖాతరు చేశారు. విచారణకు హాజరు కాలేదు. ఇప్పటికే వీరి ముందస్తు బెయిల్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. సుప్రీంకోర్టు సైతం ముందస్తు బెయిల్ పిటిషన్ ఇవ్వలేమని తేల్చి చెప్పింది. మద్యం కుంభకోణం కేసులో ఈ ముగ్గురి పాత్ర కీలకమని, ఈ ముగ్గురు తరచూ హైదరాబాద్, తాడేపల్లిలో మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల యజమానులతో సమావేశాలను నిర్వహించారని సిట్ గుర్తించింది. %ూశ్రీంశీ =ుఃం% పాక్ సైన్యాన్ని ఎలుకలతో పోల్చి.. పవన్ కళ్యాణ్ సంచలన ట్వీట్! మద్యం ముడుపులు జగన్ కు చేరాయి ఇలా.. రిమాండ్ రిపోర్ట్ ముడుపులు ఎంత మొత్తం చెల్లించాలన్న దానిపైన చర్చించే వారని బాలాజీ గోవిందప్ప, ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి ముగ్గురు ముడుపులు వసూలు చేసి, వాటిని షెల్ కంపెనీలకు మళ్లించే వారని సిట్ ఇప్పటికే తేల్చింది.
మద్యం ముడుపుల సొమ్మును రాజ్ కెసిరెడ్డి వీరికి చేరవేస్తే వీరు దానిని జగన్ కు అందజేసే వారని, ఇప్పటివరకు ఈ కేసులో అరెస్టు అయిన వారి రిమాండ్ రిపోర్టులో సిట్ ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో మైసూర్లో తాజాగా బాలాజీ గోవిందప్ప ను అరెస్టు చేయడంతో పోలీసుల విచారణలో అతను ఏం చెప్తాడు అన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

# యూకేలో కష్టమే

**(1వపేజీ తరువాయి)** ప్రధానమంత్రి స్టార్మర్ స్పష్టం చేశారు. గణాంకాలు ఏం చెబుతున్నాయి? 2024లో యూకే ప్రభుత్వం విదేశీయులకు జారీ చేసిన వర్క్ వీసాల సంఖ్య 2,10,098గా ఉంది. ఇది 2023తో పోలిస్తే 37 శాతం తగ్గుదల. ఈ వర్క్ వీసాలలో అత్యధికంగా పొందినవారు భారతీయులే అయినప్పటికీ, వారి సంఖ్యలో కూడా తగ్గుదల నమోదైంది. 2024 జూన్‌తో ముగిసిన 12 నెలల కాలంలో సుమారు 1,16,000 మంది భారతీయులు పని నిమిత్తం యూకే వెళ్లారు, ఇది 2023లో 1,27,000గా ఉంది. ఈ తగ్గుదల పాక్షికంగా 2024 ప్రారంభంలో ప్రవేశపెట్టిన మునుపటి ప్రభుత్వ నిబంధనల వల్ల సంభవించింది, ఇందులో కేర్ వర్కర్లు తమ కుటుంబ సభ్యులను తీసుకెళ్లడంపై నిషేధం , స్కిల్డ్ వర్కర్లకు కనీస జీతం పరిమితిని పెంచడం వంటివి ఉన్నాయి. ఆందోళనలో భారతీయులు సాధారణంగా భారతీయులు వైద్యం, ఐటీ, ఇంజినీరింగ్, విద్య, ఆతిథ్యం, కేటరింగ్, ట్రేడ్ సెక్టార్‌లలో పనిచేసేందుకు వీసాలు పొందుతున్నారు. అయితే, కొత్త నిబంధనలు ఈ రంగాలలోకి వలసదారుల ప్రవేశాన్ని మరింత కష్టతరం చేయనున్నాయి. - ప్రతిపాదిత కీలక మార్పులు: శ్వేతపత్రంలో ప్రతిపాదించిన ముఖ్యాంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: లి స్కిల్డ్ వర్కర్ వీసా కోసం దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా కనీసం యూనివర్సిటీ డిగ్రీ కలిగి ఉండాలి. యూకేకు వచ్చే వ్యక్తులు సరైన అర్హత కలిగి ఉన్నారని నిర్ధారించుకోవడం ఈ నిబంధన ఉద్దేశ్యం. స్కిల్డ్ వర్కర్లకు అవసరమైన కనీస జీతం పరిమితి కూడా గణనీయంగా పెరిగింది. ఆంగ్ల భాషాపరమైన నియమాలను మరింత కఠినతరం చేయనున్నారు. ప్రధాన దరఖాస్తుదారులతో పాటు, వీసా హోల్డర్‌పై ఆధారపడిన వయోజనులు కూడా ప్రాథమిక స్థాయి ఆంగ్ల భాషా నైపుణ్యాలను (కనీసం 1 స్థాయి) కలిగి ఉండాలి. వీసా పొడిగింపు కోసం దరఖాస్తు చేసేటప్పుడు మరింత ఉన్నత స్థాయి (%2 స్థాయి) ప్రావీణ్యాన్ని నిరూపించుకోవాల్సి ఉంటుంది. లి విదేశాల నుండి కొత్త కేర్ వర్కర్ల నియామకాన్ని నిలిపివేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇప్పటికే యూకేలో ఉన్న కేర్ వర్కర్లు 2028 వరకు తమ వీసాలను పొడిగించుకోవడానికి లేదా దేశంలోనే వేరే వీసా మార్గాలకు మారడానికి అనుమతించబడతారు, అయితే ఈ విధానం సమీక్షలో ఉంటుంది. లి శాశ్వత నివాసం : యూకేలో శాశ్వత నివాస హోదా పొందడానికి అవసరమైన నివాస కాల వ్యవధిని పెంచనున్నారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఐదు సంవత్సరాలు నివసించిన తర్వాత దరఖాస్తు చేసుకోవచ్చు, అయితే కొత్త ప్రతిపాదనల ప్రకారం ఇది 10 సంవత్సరాలకు పెరగనుంది. స్థిరనివాసం అనేది ఒక హక్కు కాదని, అది దేశానికి అందించే సహకారం ద్వారా "సంపాదించుకోవాల్సిన" ఒక హక్కు అని ప్రభుత్వం పేర్కొంది. లి కుటుంబ వీసాలు: కుటుంబ సభ్యుల కోసం వీసా దరఖాస్తులకు సంబంధించిన ఆర్థిక అవసరాలు కూడా పెరిగాయి. ఒక కుటుంబ సభ్యుడిని స్పాన్సర్ చేయడానికి అవసరమైన కనీస ఆదాయ పరిమితి గణనీయంగా పెరిగింది. విద్యార్థుల వీసాలు: విద్యార్థుల వీసాలకు సంబంధించిన నియమాలను కూడా కఠినతరం చేయనున్నారు. అంతర్జాతీయ విద్యార్థులను స్పాన్సర్ చేసే విద్యా సంస్థలపై నిబంధనలు పటిష్టం అవుతాయి. గ్రాడ్యుయేట్లు యూకేలో చదువు పూర్తి చేసిన తర్వాత ఉండే కాల వ్యవధి రెండు సంవత్సరాల నుండి 18 నెలలకు తగ్గింది. బ్రిటన్ ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ వీసా నిబంధనల కఠినతరం చర్యలు వలసలను తగ్గించడంలో సహాయపడతాయని భావిస్తున్నారు. అయితే, ఈ మార్పులు యూకేకు వెళ్లాలని ఆశించే భారతీయ విద్యార్థులు.. నిపుణులపై గణనీయమైన ప్రభావాన్ని చూపనున్నాయి. ఉన్నత విద్యార్హతలు, బలమైన ఆంగ్ల భాషా నైపుణ్యాలు, ఎక్కువ కాలం యూకేలో నివసించాలనే నిబద్ధత శాశ్వత నివాసం పొందడానికి కీలకం కానున్నాయి. ఈ మార్పులు భారతీయ వలసదారులకు యూకేలో కొత్త అవకాశాలను అన్వేషించడాన్ని మరింత సవాలుగా మార్చనున్నాయి.

## ఆపరేషన్ కెల్లర్

**(1వపేజీ తరువాయి)** పెరుగుతున్న కొద్దీ భారీ సంఖ్యలో భద్రత బలగాలు, పోలీసులను అక్కడికి తరలించారు. ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. తొలుత ఈ ఎన్‌కౌంటర్ కుల్గాంలో ఆరంభమైనట్లు జమ్మూ కాశ్మీర్ పోలీసు అధికారులు వెల్లడించారు. ఆ తరువాత క్రమంగా షోపియన్ జిల్లా కెల్లర్ అటవీ ప్రాంతానికి విస్తరించినట్లు చెప్పారు. ఆర్మీ, పారామిలిటరీ, పోలీసులు దాదాపు నాలుగు గంటలుగా ఉగ్రవాదులతో పోరాడినట్లు వివరించారు. ఈ ముగ్గురు ఉగ్రవాదుల్లో ఇద్దరికి భారత్‌లో తీవ్రవాద దాడులతో సంబంధం ఉన్నట్లు ఆర్మీ అధికారులు గుర్తించారు. లష్కరే తొయిబా చీఫ్ ఆపరేషనల్ కమాండర్ షాహిద్ కుట్టాయ్, అద్నాన్ షఫీ దార్ మృతి చెందినట్లు ఓ ఉన్నత పోలీసు అధికారి తెలిపారు. మరొకరిని గుర్తించాల్సి ఉంది. షోపియన్ జిల్లాలోని ఛోటిపొరా- హీర్‌పొరాకు చెందిన షాహిద్.. మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులలో ఒకడు. 2023 మార్చి 28వ తేదీన ఉగ్రవాద సంస్థలో చేరాడు. పలు ఉగ్రవాద సంబంధిత కేసుల్లో అతనికి ప్రమేయం ఉంది. 2024 ఏప్రిల్ 8వ తేదీన డానిష్ రిసార్ట్‌లో జరిగిన కాల్పుల ఘటనలో అతను ప్రత్యక్షంగా పాల్గొన్నాడు. ఈ కాల్పుల్లో ఇద్దరు జర్మన్ పర్యాటకులు, స్థానిక డ్రైవర్ గాయపడ్డారు. కుల్గామ్ బీర్‌బాగ్‌లో భారతీయ జనతా పార్టీ సర్పంచ్ హత్యోదంతంతోనూ అతనికి సంబంధాలు ఉన్నట్లు జిల్లా పోలీసులు వివరించారు. మరో ఉగ్రవాదిని మెల్హోరా వందూనా గ్రామానికి చెందిన అద్నాన్ షఫీ దార్‌గా గుర్తించారు. మూడో ఉగ్రవాదాని ఇంకా గుర్తించాల్సి ఉందని పేర్కొన్నారు.

## నైరుతి వచ్చేస్తోంది..

**(1వపేజీ తరువాయి)** పరిస్థితులు చూస్తుంటే రుతుపవనాలు బలపడే అవకాశాలు కనిపిస్తున్నాయన్నారు. భారత వాతావరణ నమూనా, అనేక ఇతర ప్రపంచ వాతావరణ నమూనాలు రెండూ ఈ విషయంలో ఏకాభిప్రాయంలో ఉన్నాయన్నారు. ఈ లెక్కన చూస్తే జూన్ 1 కి ముందే కేరళలో వర్షాల రాక ఖాయంగా తెలుస్తోంది.

## టాలీవుడ్ హీరో ఓవర్ యాక్షన్

**(1వపేజీ తరువాయి)** బెల్లంకొండ శ్రీనివాస్‌కు కానిస్టేబుల్ తెలియజేశాడు. ఆ క్రమంలో వారిద్దరి మధ్య కొద్ది పాటి వాగ్వివాదం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన ఘటన అంతా సమీపంలోని సీసీ కెమెరాలో రికార్డు అయినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ వ్యవహారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో.. జూబ్లీహిల్స్‌లోని జర్నలిస్ట్ కాలనీ వద్దనున్న సీసీ కెమెరాలను వారు నిశితంగా పరిశీలిస్తున్నారు.

## డీఎస్పీ ఇంట్లో అక్రమంగా 100 బుల్లెట్లు

**(1వపేజీ తరువాయి)** దీంతో హయత్ నగర్‌లోని ఆయన నివాసంతో పాటు మరికొన్నిచోట్ల ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.
డీఎస్పీ పార్థసారథి ఇంట్లో అక్రమంగా 100 బుల్లెట్లు ఉన్నట్లు గుర్తించారు. అంతేకాకుండా, ఆయన ఇంట్లో భారీగా ఆస్తులకు సంబంధించిన పలు డాక్యుమెంట్లను కూడా గుర్తించారు. ఇల్లీగల్గా బుల్లెట్స్ ఉండడంతో ఏసీబీ అధికారులు హయత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. %ఙూా% పార్థసారథిపై హయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వల్లభనేని వంశీకి బెయిల్

**(1వపేజీ తరువాయి)** అదుపులోకి తీసుకున్నారు. దాదాపు మూడు నెలల తర్వాత ఆయన బెయిల్‌పై బయటకు రానున్నారు.

## 5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

**(1వపేజీ తరువాయి)** 5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం కర్ణాటక, తమిళనాడులలో ఆర్టీసీ ఆదాయం పెరుగుతున్నా.. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఆశించిన స్థాయిలో ఎందుకు పెరగడం లేదని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లేని లోటు మన రాష్ట్రం పూడ్చుకోవాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు.
ఇక మరోవైపు.. ఐటీ ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖలపై మంత్రి నారా లోకేశ్ మంగళవారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా వున్నాయని ఆయన స్పష్టం చేశారు. ప్రతి పెద్ద కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని ఆయన పేర్కొన్నారు.
వేగవంతంగా యూనిట్ల స్థాపనకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఐటి,ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మే నెలాఖరుకు మన మిత్రా ద్వారా 400 సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల యాప్‌లు, జీవోలు సింగిల్ ఫ్లాట్ ఫాం మీదకు తీసుకురావాలని ఉన్నతాధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు.


## డీఆర్‌డీఓ కీలక ప్రాజెక్ట్.. రోబో సైనికుల అభివృద్ధి

**హైదరాబాద్-నవభూమి:** భారత రక్షణ రంగ పరిశోధన సంస్థ డీఆర్‌డీఓ.. హ్యూమనాయిడ్ రోబోల అభివృద్ధిపై దృష్టిసారించింది. సరిహద్దు వెంబడి సంక్లిష్ట ఆపరేషన్లలో పాల్గొనేందుకు ఈ రోబోలను అభివృద్ధి చేస్తోంది. హైరిస్క్ ప్రాంతాల్లో సైనికులకు ఎలాంటి అపాయం రాకుండా కార్యకలాపాలు నిర్వహించేందుకు ఈ రోబోలను సిద్ధం చేస్తున్నట్టు డీఆర్‌డీఓ ఓ ప్రకటనలో తెలిపింది. సైనికుల పర్యవేక్షణలో ఇవి పనిచేస్తాయని పేర్కొంది.
గత నాలుగేళ్లుగా డీఆర్‌డీఓ ఈ రోబోల అభివృద్ధికి నిరంతరంగా కృషి చేస్తోంది. ఈ క్రమంలో జరిపిన అంతర్గత పరీక్షల్లో రోబో మోడళ్లు చక్కని పనితీరు కనబరిచాయి. అడవుల్లో కూడా సవాళ్లకు ఎదురు నిలిచి ఈ రోబో పనిచేయగలదని డీఆర్‌డీఓ పేర్కొంది. ప్రస్తుతం రోబోల అభివృద్ధి కీలక దశకు చేరుకుందని డీఆర్‌డీఓ వెల్లడించింది. ఆపరేటర్ల సూచనలను మరింత మెరుగ్గా అర్థం చేసుకుని, పనులు చక్కబెట్టేలా రోబోను డిజైన్ చేయడంపై దృష్టి పెట్టినట్టు వెల్లడించింది. మనిషి కండరాలను పోలిన కదలికల కోసం రోబోలో ఆక్చువేటర్స్‌ను ఏర్పాటు చేశారు.
చుట్టుపక్కల పరిస్థితుల గురించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి రోబోలోని కంట్రోల్ వ్యవస్థకు అందించేందుకు పలు అత్యాధునిక సెన్సార్లు కూడా అమర్చారు. అప్పగించిన పనిని సులువుగా చేసే రోబోను డిజైన్ చేయడమే ఈ ప్రాజెక్టులో అతిపెద్ద సవాలని నిపుణులు చెబుతున్నారు. బ్యాలెన్స్ కోల్పోకుండా నేలపై నిలబడగలగడం, సమాచారాన్ని వేగంగా ప్రాసెస్ చేయడం, క్షేత్రస్థాయిలో పనిని చక్కబెట్టడం వంటి సామర్థ్యాలు హ్యూమనాయిడ్ రోబోలకు ఉండాలి అంటున్నారు. ఈ ప్రాజెక్టు 2027 కల్లా పూర్తయ్యే అవకాశం ఉందని డిజైన్ టీమ్‌కు నేతృత్వం వహిస్తున్న కిరణ్ ఆకేల తెలిపారు.

## భారత్-పాక్ ఉద్రిక్తత.. ఆ ప్రయాణికులకు కీలక

**న్యూఢిల్లీ-నవభూమి:**భారతదేశంలో రెండో అతిపెద్ద ఆన్‌లైన్ ట్రావెల్ పోర్టల్ అయిన EaseMyTrip ప్రయాణికులకు కీలక సూచనలు చేసింది. ట్రిప్ ప్లాన్ చేసుకునే ముందు అధికారిక ప్రయాణ సలహాలను పాటించాలని కోరింది. పహల్గామ్ ఉగ్రదాడికి భారతదేశం ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రతీకారం తీర్చుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అటు పాకిస్తాన్ కూడా భారత్‌పై దాడికి ప్రయత్నించి విఫలం అయింది. అయితే, ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో మే 8న 27 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేసినట్లు ఆన్‌లైన్ ట్రావెల్ పోర్టల్ కంపెనీ పేర్కొంది. తాజాగా ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని.. ప్రత్యామ్నాయ ప్రయాణ మార్గాలను చూసుకోవాలని సలహా ఇస్తూ EaseMyTrip కీలక సూచనలు ఇస్తూ ట్వీట్ చేసింది. మీరు ప్రయాణించే విమాన స్థితిని తెలుసుకోవాలని సూచించింది. అలాగే ఏదైన అవసరం ఉంటే EaseMyTrip సమాచారం ఇచ్చేందుకు అందుబాటులో ఉంటుందని తెలిపింది. పూర్తి సమాచారం తెలుసుకుని, సురక్షితంగా ప్రయాణించాలని విజ్ఞప్తి చేసింది. టర్కీ – అజర్‌బైజాన్ పాకిస్తాన్‌కు మద్దతు ఇచ్చినందున, ఆ ప్రాంతాలకు వెళ్లకుండా ఉండటమే మంచిదని, అత్యవసరం ఉంటే తప్ప అక్కడికి ప్రయాణించవద్దని పేర్కొంది.

# పాకిస్థాన్‌కు మద్దతిచ్చిన టర్కీకి భారత్ షాక్..



**జమ్ము కశ్మీర్:నవభూమి:** పహల్గాం ఉగ్రదాడితో భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. ముఖ్యంగా 26 మంది అమాయక ప్రజలను చంపింది పాక్ ఉగ్రవాదులేనని గుర్తించి ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఉగ్రస్థావరాలే లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. దీంతో దాయాది దేశం సైతం ప్రతిదాడులు చేసింది. ఇలాంటి సమయంలోనే టర్కీ పాకిస్థాన్‌కు మద్దతుగా నిలుస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయం గుర్తు పెట్టుకున్న భారతీయులు.. ఆ దేశానికి చుక్కలు చూపిస్తున్నారు. ముఖ్యంగా పుణేలోని వ్యాపారులు టర్కీ నుంచి వచ్చే పండ్లపై నిషేధం విధించారు. యాపిల్స్‌ను వారి వద్ద నుంచి అస్సలే దిగుమతి చేసుకోవడం లేదు. ఫలితంగా పుణేలోని మార్కెట్ యార్డుల్లో టర్కిష్ యాపిల్స్ కనుమరుగయ్యాయి.

పుణే మార్కెట్ కమిటీ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల నుంచి యాపిల్స్‌ను దిగుమతి చేసుకుంటుంది. అందులోనూ టర్కీ నుంచి ఎక్కువగా యాపిల్స్‌ను దిగుమతి చేసుకుంటుంది. అలాగే చెర్రీస్, ప్లమ్స్, పియర్ పండ్లను కూడా కొనగులో చేస్తూ ఉంటుంది. సీజన్‌కు తగ్గట్లుగా ఇలా ఆయా పండ్లను దిగుమతి చేసుకుంటూ.. పుణే వ్యాపారాలను సాగిస్తుంది. అయితే ఇటీవల పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా.. దాయాది దేశానికి తుర్కియే మద్దతు ఇస్తున్నట్లు తెలిపింది. ఇలా అధికారికంగా తాము పాకిస్థాన్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించగా.. ఈ విషయాన్ని భారతీయులంతా గుర్తించారు.

ముఖ్యంగా పుణే వ్యాపారులు దాన్ని గుర్తు పెట్టుకుని మరీ టర్కీపై పగ తీర్చుకుంటున్నారు. ఆ దేశం నుంచి వచ్చే పండ్లపై నిషేధం విధించారు. ప్రస్తుతం అక్కడి నుంచి పెద్ద ఎత్తున యాపిల్స్ వస్తుండగా.. వాటిని అస్సలే దిగుమతి చేసుకోవడం లేదు. ఫలితంగా పుణేలోని మార్కెట్ యార్డులన్నీ టర్కిష్ యాపిల్స్ లేక వెలవెలబోతున్నాయి. బ్యాన్ తుర్కియే అని చెబుతూ.. ఆ దేశం నుంచి అన్ని పండ్లను బహిష్కరిస్తున్నారు. నిషేధం లేకపోయి ఉంటే దాదాపుగా రూ.1200 నుంచి రూ.1500 కోట్ల టర్నోవర్ జరిగేదని.. కానీ పాక్‌కు మద్దతు ఇవ్వడంతో టర్నీ ఇంత పెద్ద నష్టాన్ని చవిచూడాల్సి వస్తోందని వ్యాపారులు చెబుతున్నారు. ముఖ్యంగా పూణేలోని %ఖ్రావీజ% మార్కెట్‌లో యాపిల్ వ్యాపారి సుయోగ్ జెండే మాట్లాడుతూ.. ఈ నిషేధం వల్ల తమకు కూడా కాస్త నష్టం వాటిల్లుతుందని వెల్లడించారు. కానీ తమకదేమీ పెద్ద ఇబ్బంది కాదని.. దేశానికి శత్రువుగా ఉన్న వాళ్లతో మనం వ్యాపారం చేయాల్సిన అవసరం ఏమీ లేదని చెప్పారు. అయినా పాకిస్థాన్‌కు మద్దతు ఇస్తున్న టర్కీ యాపిల్స్‌ను ప్రస్తుతం ప్రజలు కూడా కొనుగోలు చేయడం మానేశారని.. ఇది తమకు చాలా ధైర్యాన్ని ఇస్తుందన్నారు. వ్యాపారాలు మనతో చేస్తూ బాగా డబ్బులు సంపాదించుకుని, మనం దేశంపైకే కత్తి దువ్వే వాళ్లకు ఇలాగే సరైన గుణపాఠం చెప్పాలంటూ వివరించారు.

టర్కీ నుంచి యాపిల్స్ కొనుగోలు ఆపేసి.. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఇరాన్ ఇతర ప్రాంతాల నుంచి యాపిల్స నుకొనుగోలు చేసేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకున్నామని చెప్పారు. భారత దేశం ఉగ్రవాదంపై చర్యలు తీసుకుంటుంటే.. టర్నీ మాత్రం పాకిస్థాన్‌కు డ్రోన్లను సరఫరా చేసిందని సుయోగ్ జెండే గుర్తు చేశారు. అలాగే టర్కీలో భూకంపం వచ్చినప్పుడు వారికి సహాయం చేసిన మొదటి దేశం భారత దేశం అని.. కానీ వారు మాత్రం పాకిస్థాన్‌కు మద్దతు ఇచ్చారని పేర్కొన్నారు.

## భారత్ దాడుల్లో 11 మంది సైనికులు మృతి: పాకిస్థాన్



**ఇస్లామాబాద్-నవభూమి:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్‌ల మధ్య వరుసగా నాలుగు రోజుల పాటు దాడులు జరిగాయి. ఈ దాడుల్లో 11 మంది సైనికులు మరణించారని పాకిస్థాన్ సైన్యం వెల్లడించింది. మరో 78 మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. వీరిలో సైనికులతో పాటు ఎయిర్ ఫోర్స్ సిబ్బంది సైతం ఉన్నారని పాకిస్థాన్ ఆర్మీ వివరించింది. గాయపడిన వారు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని చెప్పింది. ఈ మేరకు పాకిస్థాన్ ఆర్మీ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది.పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా సైనిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో దాదపు 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు. అలాగే ఆ ప్రాంతంలో ఉగ్రవాదులకు సంబంధించిన మౌలిక సదుపాయాలను సైతం ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో భారత్‌లోని పాకిస్థాన్ సరిహద్దునున్న రాష్ట్రాలకు చెందిన జిల్లాలపై పాకిస్థాన్ డ్రోనులు, క్షిపణులతో దాడులకు దిగింది. ఈ దాడులను భారత్ తిప్పికొట్టింది.

దాదాపు నాలుగు రోజుల పాటు ఇరు దేశాల మధ్య ఉద్రిక్తల నడుమ శనివారం సాయంత్రం అంటే.. మే 10వ తేదీ ఇరు దేశాలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీకరించాయి. అయితే ఆ కొద్ది సేపటికి పాకిస్థాన్ మళ్లీ భారత్ భూభాగంలోని సైనిక స్థావరాలపై కాల్పులకు తెగబడింది. అనంతరం మళ్లీ అంటే సోమవారం రాత్రి సాంబా సెక్టార్‌లో కాల్పులకు తెగబడింది.ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. దీని వెనుక పాకిస్థాన్ ఉందనే బలమైన సాక్ష్యాలను భారత్ సంపాదించి.. ప్రపంచ దేశాల ముందు ఉంచింది. మరోవైపు.. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది.అలాగే పాకిస్థాన్ సైతం అదే రీతిలో భారత్‌కు వ్యతిరేకంగా పలు నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తత వాతావరణం నెలకున్నాయి. ఆ క్రమంలో భారత్ ఆపరేషన్ సింధూర్ నిర్వహిస్తే.. పాకిస్థాన్ మాత్రం భారత్ భూభాగంపైకి డ్రోణులు, క్షిపణులు ప్రయోగించింది. వీటిని భారత్ తన ఆయుధ సంపత్తిలో అడ్డుకొంది. ఆ తర్వాత ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది.

## సీజన్ కాకున్నా.. వ్యాపిస్తున్న వైరల్ జ్వరాలు



**చెన్నై- నవభూమి:** నగరంలో వారం రోజులుగా కొత్తగా వైరల్ జ్వరాలతో బాధపడుతున్నవారి సంఖ్య రోజురోజుకూ అధికమవుతోంది. సాధారణంగా వర్షాకాలంలో జ్వరాలు వస్తాయి. అవి సులువుగా అన్ని ప్రాంతాలకూ వ్యాపిస్తాయి. ప్రస్తుతం అగ్నినక్షత్రంలో ఈ జ్వరాలను సీజన్ జ్వరాలు అని చెప్పలేమని వైద్యనిపుణులు చెబుతున్నారు. అయినా జ్వరపీడితుల సంఖ్య క్రమంగా పెరుగుతోందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో జ్వరాలతో చేరేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోందన్నారు.కొత్తగా వైరల్ జ్వరాలు కావొచ్చని చెబుతున్నారు. ఈ విషయమై వైరాలజీ నిపుణులు మాట్లాడుతూ... ఇది సాధారణమైన 'ఫ్లూ' జ్వరాలేనని, తెలిపారు. వీటిలో ఇన్‌ఫ్లూయెంజా బి.వైరస్ కాస్త వైవిధ్యంగా ఉంటుం దని చెప్పారు. జ్వరం తగ్గినప్పటికి రెండు వారాల పాటు గొంతు నొప్పిగా ఉంటుందన్నారు. ఈ గొంతునొప్పి వల్ల మాటలు సరిగా రావని,దీని కారణంగానే నగరవాసులు ఈ రకం జ్వరాలంటే భయపడు తున్నారని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదన్నారు. ప్రస్తుతం నగరమంతా జ్వరాలు వ్యాప్తి చెందుతుండటాన్ని రాష్ట్ర రోగనిరోధక శాఖ అధికారులు పరిశీలిస్తున్నారని, ఎలాంటి వైరస లేదని నిర్ధారణ అవుతోందని తెలిపారు. అయినప్పటికీ రక్త నమూనాలు సేకరించి పరీక్షిస్తున్నారని చెప్పారు.

## ఊటీలో సీఎం స్టాలిన్.. నాలుగు రోజులు అక్కడే మకాం



**చెన్నై- నవభూమి:** ఐదురోజుల పర్యటన నిమిత్తం నీలగిరి జిల్లా ఊటీకి వెళ్ళిన ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌(కు దారి పొడవునా పార్టీ శ్రేణులు, స్థానికులు ఘనస్వాగతం పలికారు. ఊటీ వేసవి ఉత్సవాల్లో అత్యంత ప్రాధాన్యమైన ఫ్లవర్ షోను ఈ నెల 15న సీఎం ప్రారంభించనున్నారు. దీంతోపాటు మరిన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సీఎం సోమవారం చెన్నై నుంచి విమానంలో బయలుదేరి కోవై విమానాశ్రయానికి చేరుకున్నారు.విమానాశ్రయం వద్ద డీఎంకే జిల్లా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. తర్వాత స్టాలిన్ కారులో ఊటీ బయలుదేరారు. ఊటీ చేరుకున్న ఆయనకు నీలగిరి జిల్లా నాయకులు, కార్యకర్తలు కొత్తగిరి, కట్టపెట్టు ఊటీ చేరింగ్‌క్రాస్ తదితర ప్రాంతాల వద్ద ఘనస్వాగతం పలికారు. ఊటీ ప్రభుత్వ అతిథి గృహానికి చేరుకున్న స్టాలిన్ అక్కడే రాత్రి బసచేశారు. మంగళ, బుధవారాల్లో ఊటీ తదితర ప్రాంతాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని వివిధ సంక్షేమ పథకాలను లబ్దిదారులకు పంపిణీ చేస్తారు.15న బొటానికల్ గ్రౌండ్‌లో 127 ఫ్లవర్‌షో ప్రారంభిస్తారు. ఈ నెల 16న ఊటీ నుంచి కారులో కోయంబత్తూరు విమానాశ్రయానికి చేరుకుని, విమానంలో నగరానికి విచ్చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని నీలగిర జిల్లా అంతటా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నారు.

## ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో సీఎం చంద్రబాబు భేటీ..

**అమరావతి-నవభూమిబ్యూరో:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో సీఎం చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. మంగళవారం విజయవాడలోని చీఫ్ జస్టిస్ నివాసంలో ఆయనతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ భేటీ సాగింది. ఈ సందర్భంగా వీరిద్దరి మధ్య పలు అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతోపాటు ఇటీవల రాజధాని అమరావతిలో నిర్మాణాలకు సంబంధించి.. అందులో హైకోర్టు నిర్మాణ సముదాయం, జడ్జిల క్వార్టర్స్ నిర్మాణంతోపాటు చీఫ్ జస్టిస్ నివాసానికి సంబంధించిన డిజైన్లను హైకోర్టు చీఫ్ జస్టిస్ ఠాకూర్‌కు సీఎం చంద్రబాబు వివరించారని సమాచారం.

## పాక్ దాడులను తిప్పికొట్టిన ఆకాశ్ క్షిపణి వ్యవస్థ వెనుక కలాం శిష్యుడు.. ఎవరీ డాక్టర్ రామారావు?



**జమ్ము కశ్మీర్:నవభూమి:**పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత సైన్యం.. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలు, శిబిరాలపై మే 7 తెల్లవారుజామున మెరుపు దాడి చేసింది. దీనిని జీర్ణించుకోలేక పోయిన పాకిస్థాన్.. మే 8, 9 తేదీల్లో భారత గగనత లాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులకు ప్రయత్నిం చింది. అయితే, పాక్ ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణులు, యుద్ధ విమానాలను దేశీయంగా అభివృద్ధి చేసిన 'ఉపరితలం నుంచి గగనతలం లోని లక్ష్యాలను కూల్చేసే ఆకాశ్ మిసైల్ వ్యవస్థతో భారత్ అడ్డుకుంది. పాక్ దాడులకు ఇంది రక్షణ రేఖగా నిలిచింది.ఆకాశ్ విజయ వంతంగా పాకిస్థాన్ క్షిపణులను తిప్పికొట్టడంపై ఆ వ్యవస్థ రూపకర్త డాక్టర్ ప్రహ్లాద రామారావు స్పందిస్తూ.. 'ఇది నా జీవితంలో అత్యంత సంతృప్తికరమైన రోజు' అని వ్యాఖ్యానించారు. ఆకాశ్ వ్యవస్థ శత్రు విమానాలు, క్షిపణులను గుర్తించి ఖచ్చితంగా ధ్వంసం చేయడం ద్వారా అత్యంత ప్రశంసలు అందుకుంది. ఈ వ్యవస్థ విజయానికి కేంద్రబిందువుగా నిలిచిన డాక్టర్ రామారావు, కర్ణాటకకు చెందిన శాస్త్రవేత్త. ఆయన భారత రక్షణ రంగ పరిశోధన సంస్థ )లో చేసిన విశేష సేవలు భారత క్షిపణి సామర్థ్యాలను కొత్త స్థాయికి తీసుకెళ్లింది.ఓ టీవీ ఇంటర్వ్యూలో డాక్టర్ రామారావు మాట్లాడుతూ.. 'నేను అభివృద్ధి చేసిన ఆకాశ్ మిసైల్, శత్రుదేశ బెదిరింపులను అద్భుతంగా ఎదుర్కొన్న దృశ్యం నా జీవిత సాక్షాత్కారంలా అనిపించింది' అని అన్నారు. ఈ వ్యవస్థ మా డిజైన్ అంచనాలను మించిపోయిందని కూడా పేర్కొన్నారు.భారత క్షిపణి అభివృద్ధికి పునాది పడిన దశల నుంచే ఆకాశ్ ప్రాజెక్టుతో డాక్టర్ రామారావు పని చేస్తున్నారు. భారత మాజీ రాష్ట్రపతి, 'మిసైల్ మాన్' డాక్టర్ ఏపీ జె అబ్దుల్ కలాం స్వయంగా రామారావును ఎంపిక చేశారు. ఆకాశ్ ప్రాజెక్టుకు అతి చిన్న వయస్సులో ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా నియమించారు. ఆ సమయంలో భారత సైన్యం ఈ వ్యవస్థపై నమ్మకంగా లేనప్పటికీ, రామారావు కృషితో ఆకాశ్ విజయవంతంగా అభివృద్ధి చెందింది. మరోవైపు, ఇస్రో, విదేశాలకు చెందిన ఉపగ్రహాల సమాచారంతో పాక్‌ను భారత్ చావుదెబ్బ కొట్టింది.

**అత్యాధునిక మిసైల్ వ్యవస్థగా ఆకాశ్**

ప్రస్తుతం. భారత వైమానిక రక్షణ వ్యవస్థలో ఆకాశ్ ముఖ్యమైన భాగంగా ఉంది. బారత్ డైనమిక్స్ లిమిటెడ్, సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ మిసైల్ వ్యవస్థలో అనేక మార్పులు, సంస్కరణ జరిగాయి. ఆకాశ్-NG (నెక్స్ట్ జనరేషన్) వర్షన్ 80 కిలోమీటర్ల పరిధి.. గంటకు 2,500 కిలోమీటర్ల వేగం. ఒకేసారి 64 లక్ష్యాలను ట్రాక్ చేసి, 12 మిసైళ్లను ప్రయోగించగల సామర్థ్యం దీని సొంతం.

**క్షిపణుల శాస్త్రవేత్తగా అరుదైన రికార్డు**

ఆకాశ్ మాత్రమే కాదు డాక్టర్ రామారావు దాదాపు 10కిపైగా మిసైల్ వ్యవస్థల అభివృద్ధిలో కీలక పాత్ర వహించారు. వీటిలో గగనతలలో విమానాలపై దాడి చేయగల అస్త్ర రష్యాతో కలసి అభివృద్ధి చేసిన, అత్యంత శక్తివంతమైన ప్రిసిషన్ స్ట్రైక్ మిసైల్ బ్రహ్మోస్ వంటివి ఉన్నాయి. ఈయన సుదీర్ఘ కృషి రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్‌కు అత్యంత విలువైన బలాన్ని ఇచ్చింది. ఇక, పాక్ వైమానిక స్థావరాలు, రాడార్ కేంద్రాలపై భారత్ బ్రహ్మోస్ క్షిపణిని ప్రయోగించిన విషయం తెలిసిందే.ఈరోజు త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్)ఈ వ్యవస్థలను విరివిగా వినియోగిస్తున్నాయి. ఈ వ్యవస్థల పనితీరు అంతర్జాతీయంగా ఆసక్తిని పెంచింది. అర్మేనియా వంటి దేశాలు ఇప్పటికే ఆకాశ్ వ్యవస్థ, పినాకా రాకెట్ లాంచర్‌లను కొనుగోలు చేయగా.. భారత్ విశ్వసనీయ రక్షణ ఎగుమతిదారుగా ఎదుగుతున్న దానికి ఇది నిదర్శనం. భారత క్షిపణి వ్యవస్థలు అంతర్జాతీయ కొనుగోలుదారులకు ఆకర్షణీయంగా మారుతున్నాయని డాక్టర్ రామారావు అభిప్రాయపడ్డారు. 'మన వ్యవస్థలు తక్కువ ఖర్చుతో.. ఆపరేట్ చేయడానికి సులభంగా, ఉత్తమ పనితీరును అందిస్తాయి. ఇదే వాటిని అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రత్యేకంగా నిలిపే అంశం' అని చెప్పారు.

## అణువణువూ జల్లెడ పడుతున్న భారత్.. ఆచూకీ చెబితే 20 లక్షలు



**జమ్ము కశ్మీర్:నవభూమి:**పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులతో పాటు వాళ్లకు అండగా ఉంటున్న పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చుకుంది భారత్. ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్ర స్థావరాలు, సైనిక పోస్టులు, ఎయిర్‌బేస్‌లపై అటాక్ చేసి ధ్వంసం చేసింది ఇండియా. యుద్ధం కోరుకున్న పాక్‌కు ముచ్చెమటలు పట్టించింది. భారత్ పేరు చెబితే భయపడేలా చేశాయి మన త్రివిధ దళాలు. ఎట్టకేలకు ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం జరగడంతో పరిస్థితులు తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. కానీ భారత ఆర్మీ మాత్రం ఇంకా ఆపరేషన్ సిందూర్ కొనసాగిస్తోంది. ఆ రాక్షసుల కోసం అణువణువూ జల్లెడ పడుతోంది. ఆచూకీ చెబితే రూ.20 లక్షల రివార్డు ఇస్తామని చెబుతోంది. అసలు జమ్మూ కశ్మీర్‌లో ఏం జరుగుతోందో ఇప్పుడు చూద్దాం..పహల్గాం దాడుల నిందితుల గాలింపును మరింత ముమ్మరం చేసింది భారత ఆర్మీ. ఆ దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రదాదులను పట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే జమ్మూ కశ్మీర్ పోలీసులు రూ.20 లక్షల రివార్డు ప్రకటించారు. ఆ టెర్రరిస్టుల జాడ తెలిపిన వారికి ఇరవై లక్షల బహుమతి ఇస్తామని వెల్లడించారు. ఈ మేరకు ఉగ్రవాదుల ఫొటోలు ఉన్న పోస్టర్లను జమ్మూతో పాటు కశ్మీర్ లోయలో అతికించారు. టెర్రరిస్టులను పట్టిస్తే రివార్డు ఖాయమని అంటున్నారు. కాగా, ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం దాడిలో 26 మంది అమాయక పర్యాటకులను చంపేశారు టెర్రరిస్టులు. దీనికి ప్రతీకారంగానే ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులపై దాడులకు తెగబడింది భారత్.

## నా గొంతుకోసినా.. పార్టీ మాత్రం మారను



**బెంగళూరు-నవభూమి:** గొంతు కోసినా పార్టీ మారేది లేదని... కొత్త పార్టీ ఏర్పాటు చేయాలన్న ఆలోచన లేదని మాజీ డీసీఎం, ఒకప్పటి బీజేపీ ముఖ్యనాయకుడు ఈశ్వరప్ప తేల్చి చెప్పారు. విజయపురలో మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన వేటుకు గురైన ఎమ్మెల్యే యత్నాళ్‌తో కలసి కొత్త పార్టీ ఏర్పాటు చేస్తారా..? అనే ప్రశ్నకు సమాధానంగా ఎప్పటికీ వేరే పార్టీకి వెళ్లనని, కొత్త పార్టీ తానెందుకు పెడతానన్నారు.యత్నాళ్ రాజకీయ పార్టీ ఏర్పాటు విషయం తెలియదన్నారు. సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం వచ్చేందుకు పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులే కారణమన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించినా కదన విరామాన్ని కేవలం మూడు గంటల్లోనే పాకిస్థాన్ ఉల్లంఘించిందన్నారు. పాకిస్థాన్‌లో నీరు, ఆహారం లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇదే తరహాలో కొనసాగితే భవిష్యత్తులో ప్రపంచపటంలో పాకిస్థాన్ ఉండదన్నారు.

## పాకిస్తాన్‌పై ద్వైపాక్షిక ఒత్తిడికి సిద్ధమైన కేంద్రం



**న్యూఢిల్లీ-నవభూమి:** పాకిస్తాన్ పై ద్వైపాక్షిక ఒత్తిడికి కేంద్రం సిద్ధమైంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్‌ను భారత్ అన్నివిధాలా దెబ్బతీసింది. ఇప్పుడు మరో కోణంలో కూడా ఒత్తిడికి కేంద్రం సిద్ధమైంది. దేశంలో అందుబాటులో ఉన్న అన్ని దేశాల అంబాసిడర్లు ముఖ్యమైన అధికారులకు ఆపరేషన్ సిందూర్ వివరాలు పంచుకోనున్నట్లు సమాచారం. ఉగ్రవాద నిర్మూలనలో వేసిన ముందడుగు, చోటుచేసుకున్న పరిణామాలు వివరాలు అందించనున్నట్లు తెలియవచ్చింది. మిలిటరీ చర్యకు కారణాలు చెప్పి.. మద్దతు కొనసాగిం చాలని కొరనున్నట్లు సమాచారం.19న సమావేశం.. విదేశాంగ మంత్రి, విదేశాంగ శాఖ కార్యదర్శి, పలువురు ఉన్నతాధికారులు పలు దేశాల ప్రతినిధులతో భేటీ కానున్నట్లు తెలియవచ్చింది. మరోవైపు విదేశాంగ పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యులకు కూడా కేంద్రం వివరాలు ఇవ్వనుంది. ఈనెల 19న కమిటీ ఛైర్మన్ శశిథరూర్ నేతృత్వంలో జరగనున్న సమావేశంలో విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ ఆపరేషన్ సిందూర్ విషయాలు చెప్పనున్నారు.కశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులను భగ్నం చేసి..కాగా భారత్%-పాకిస్థాన్ తాజా యుద్ధస్థితి ఉభయ దేశాల భావి సంబంధాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తుందనడంలో సందేహం లేదు. ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద దాడి యావద్భారతీయులను అమితంగా కలచివేసింది. ఆ హతులు అందరూ ఆసేతు హిమాచలంలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు. కశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులను భగ్నం చేసి, ఆ కేంద్ర పాలిత ప్రాంత పర్యాటక రంగ ఆధారిత ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసే కుతంత్రంతో జరిగిన ఉగ్రవాద దాడిపై సమస్త భారతీయుల ఆగ్రహావేశాలు, భావోద్వేగాలలో కేంద్ర ప్రభుత్వమూ పాలుపంచుకుంది.

## అమృత్‌సర్‌లో కల్తీ మద్యం తాగి 21 మంది మృతి





**అమృత్‌సర్-నవభూమి:** కల్తీ మద్యం తాగి ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య పెరుగుతున్నా.. వాటికి దూరంగా మాత్రం ఉండలేకపోతున్నారు. కల్తీ మద్యంతో ఎంతోమంది ప్రాణాలు పోయినా.. దాన్ని మాత్రం వదలడం లేదు. తక్కువ ధరకు రావడం, మద్యం దొరకని ప్రాంతాల్లో దొరకడంతో.. మద్యం ప్రియులు ఈ కల్తీ మద్యాన్ని తాగి ప్రాణాలు తీసుకుంటున్నారు. మరికొందరు కల్తీ మద్యం అమ్మకం దారులు.. అధిక సంపాదన కోసం మద్యాన్ని కల్తీ చేసి విక్రయించి.. అనేక మంది చనిపోవడానికి కారణం అవుతున్నారు. పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో కల్తీ మద్యం తాగి 21 మంది మృతి చెందిన విషాధ సంఘటనలో తాజాగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.అమృత్‌సర్‌లోని మజితాకు చెందిన ప్రధాన నిందితుడు ప్రభ్‌జిత్ సింగ్.. ఆన్‌లైన్‌లో ఇథనాల్ కొనుగోలు చేసినట్లు మజితా ఎస్ఎస్పీ మణిందర్ సింగ్ తాజాగా ఈ కేసు వివరాలను మీడియాకు వివరించారు. ఈ కల్తీ మద్యం తాగిన కేసులో ఇప్పటివరకు 21 మంది మృతిచెందినట్లు ప్రకటించారు. కల్తీ మద్యం వ్యాపారం చేస్తున్న ప్రభ్‌జిత్ సింగ్‌ను పోలీసులు పట్టుకున్నారు. అతడిని విచారించగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది. నిందితుడు ప్రభ్‌జిత్ సింగ్.. ఆన్‌లైన్‌లో సుమారు 50 లీటర్ల ఇథనాల్ కొన్నాడని.. ఆ తర్వాత దానికి మరో 70 లీటర్ల నీళ్లను కలిపినట్లు తెలిపారు. మొత్తంగా 120 లీటర్ల కల్తీ మద్యంగా తయారు చేసినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు చెప్పారు.ఈ కేసులో ప్రభ్‌జిత్ సింగ్‌తోపాటు కుల్బీర్ సింగ్, సాహబ్ సింగ్, గుర్జాంత్ సింగ్, నిందర్ కౌర్‌లను కూడా అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సాహెబ్ సింగ్ అనే వ్యక్తి ఇథనాల్‌ను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసినట్లు ఎస్ఎస్పీ మణిందర్ సింగ్ వెల్లడించారు. ఆ తర్వాత ఆ ఇథనాల్‌ను బస్సులు, కొరియర్ సర్వీసుల ద్వారా వివిధ ప్రాంతాలకు సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. అయితే ఆన్‌లైన్‌లో ఇథనాల్ విక్రయిస్తున్న కంపెనీలను తాము గుర్తించినట్లు పోలీసులు వివరించారు. అలాంటి కంపెనీలపై చర్యలు తీసుకునేందుకు చర్యలు ప్రారంభించినట్లు పోలీసులు స్పష్టం చేశారు.

ఇక అమృత్‌సర్ చుట్టు పక్కల గ్రామాల్లో ఈ కల్తీ మద్యం సేవించిన బాధితులకు పంజాబ్ ప్రభుత్వం ప్రస్తుతం చికిత్స అందిస్తోంది. కల్తీ సారా తాగి విష లక్షణాలతో బాధపడుతున్న వారిని స్థానిక ఆరోగ్య అధికారులు గుర్తించే పనిలో పడ్డారు. మరోవైపు.. కల్తీ మద్యం తాగి చనిపోయిన బాధితుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని శిరోమణి అకాలీ దళ్ నేత బిక్రమ్ సింగ్ మజీత.. పంజాబ్ సర్కార్‌ను డిమాండ్ చేశారు.

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు..




**కోల్‌కతా-నవభూమి:**కోల్‌కతాలోని 'ది నేతాజీ సుభాశ్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం లో హైఅలర్ట్ ప్రకటించారు. కోల్‌కతా నుంచి ముంబైకి వెళ్తున్న ఇండిగో విమానం లో పెట్టినట్టు ఆ విమానం టేకాఫ్ కావడానికి కొన్ని నిమిషాల ముందు ఓ గుర్తు తెలియని వ్యక్తి విమానాశ్రయ అధికారులకు ఫోన్ చేసి చెప్పాడు. దాంతో అధికారులు వెంటనే అప్రమత్తమై హైఅలర్ట్ ప్రకటించారు. ఇండిగో విమానంలోని ప్రయాణికులు, లగేజీని కిందికు దింపేశారు. విమానాన్ని 'ఐసోలేషన్ బే' లోకి తీసుకెళ్లి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే ఆ విమానంలో అనుమానాస్పద వస్తువులేవీ కనిపించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా కోల్‌కతా విమానాశ్రయం నుంచి ఇండిగో విమానం మధ్యాహ్నం 1.30 గంటలకు బయల్దేరి సాయంత్రం 4.20 గంటలకు ముంబైకి చేరుకోవాల్సి ఉంది. మొత్తం 195 మంది చెక్‌ఇన్ అయిన తర్వాత బాంబు బెదిరింపు ఫోన్ కాల్ రావడంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు చేపట్టారు.ఎమర్జెన్సీ ప్రకటన చేసి ఎయిర్‌పోర్టు పరిసరాల్లో హై అలర్ట్ ప్రకటించారు. బాంబు నిర్వీర్య బృందాలు, ఇతర రక్షణ బృందాలు ఎయిర్‌పోర్టులో అణువణువూ గాలించాయి. విమానాశ్రయం వద్ద సీఐఎస్ఎఫ్ బలగాలు భద్రతను కట్టుదిట్టం చేశాయి. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిచర్యగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన తర్వాత ఇలా బాంబు బెదిరింపులు రావడం ఇది రెండోసారి. మే 6న కూడా చండీగఢ్ నుంచి ముంబైకి వెళ్తున్న ఇండిగో విమానంలో బాంబు అమర్చినట్లు ఓ దుండగుడు ఫోన్ చేశాడు.



## బ్లూ డ్రమ్ మర్డర్ కేసులో వెలుగులోకి సంచలన విషయాలు..

**న్యూఢిల్లీ-నవభూమి:**మీరట్‌కు చెందిన మర్చంట్ నేవీ ఆఫీసర్ సౌరభ్ రాజ్‌పుత్ మర్డర్ కేసు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. భార్య, ఆమె ప్రియుడు కలిసి సౌరభ్‌ను చంపేశారు. ముక్కలుగా కోసి, డ్రమ్‌లో వేసి సిమెంట్‌తో కప్పేశారు. ఈ మర్డర్ కేసు బ్లూ డ్రమ్ మర్డర్ కేసుగా చాలా పాపులర్ అయింది. ఈ కేసుకు సంబంధించి తాజా అప్‌డేట్ వచ్చింది. పోలీసులు సౌరభ్ మర్డర్ కేసుకు సంబంధించి 1000 పేజీల ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. పోలీసుల ఛార్జ్‌షీటులో పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితులు 2023 నవంబర్ నుంచే మర్డర్ ప్లాన్‌లో ఉన్నట్లు తేలింది.తమ ప్రేమకు సౌరభ్ అడ్డుగా ఉన్నాడని భావించిన ముస్కాన్, సాహిల్‌లు అతడ్ని చంపడానికి సంవత్సరం నుంచి ప్లాన్ వేస్తూ వచ్చారు. అయితే, ఉద్యోగం నిమిత్తం అతడు విదేశాలకు వెళ్లి పోవటంతో ప్లాన్ వర్కవుట్ అవ్వలేదు. 2025 ఫిబ్రవరి నెలలో అతడు కూతురి పుట్టిన రోజు కోసం ఇండియా వచ్చాడు. ఈ నేపథ్యంలోనే ముస్కాన్, సాహిల్‌లు సౌరభ్‌ను హత్య చేశారు. డెడ్ బాడీని ముక్కలు చేసి డ్రమ్ములో సిమెంట్‌తో కప్పేశారు. బాడీని డ్రమ్ములో కప్పెట్టడానికి ముందు వేరే ప్లాన్ వేశారు. సూట్ కేసులో శవాన్ని కుక్కి.. దూరంగా ఎక్కడైనా పడేద్దామని అనుకున్నారు.అది వర్కవుట్ అవ్వకపోవటంతో డ్రమ్ములో కప్పేశారు. సౌరభ్, ముస్కాన్‌ల ఆరేళ్ల కూతురు ' మా నాన్న డ్రమ్ములో ఉన్నాడు' అంటూ పొరిగింటి వాళ్లకు చెబుతూ ఉండేది. వాళ్లు పాప మాటలు పట్టించుకోలేదు. భర్తను చంపిన తర్వాత ముస్కాన్ తన ప్రియుడితో కలిసి హిమాచల్ ప్రదేశ్ ట్రిప్‌కు వెళ్లింది. అక్కడినుంచి ఇంటికి తిరిగి వచ్చే సరికి అసలు విషయం బయటపడింది. భర్తను హత్య చేసినట్లు ఆమె ఒప్పుకుంది.

## పది పరీక్షలపై పునరాలోచించాలి

'ఇంట్లో ఎలుకలు ఉన్నాయని ఇంటిని తగలబెట్టుకోలేం కదా!?' అచ్చం అలాగే ఉంది! పదోతరగతి పరీక్షా విధానం మార్పు పట్ల తెలంగాణ విద్యాశాఖ అధికారుల వైఖరి. ప్రైవేటు విద్యాసంస్థలు 20శాతం మార్కులు సంపూర్ణంగా వేసుకుంటున్నారనే ఆరోపణతో మొత్తం పరీక్షా విధానం ర్యాంకుల నుంచి మార్కుల వైపు మళ్ళించడం పూర్తిగా చట్టవిరుద్ధం. ప్రైవేటు విద్యా వ్యవస్థపై అదుపు పేరుతో వారి దోపిడిని మరింత పెంచే మార్పు ఇది. ప్రైవేటు పాఠశాలల్లో యాజమాన్యాలు మార్కుల పేరుతో పిల్లలను భౌతికంగా, మానసికంగా హింసిస్తున్నారు. చదువులను 'భట్టీయం'గా మారుస్తున్నారు కాబట్టి, ఇది మారాలని కోరిన మీదట, విద్యాహక్కు చట్టం%-%2009 అమలులోకి వచ్చింది. అందుకనుగుణంగా 6-9 తరగతుల పరీక్షా విధానం విద్యా హక్కు చట్టం సెక్షన్ 19(1)హెచ్ నిబంధనలు సూచించిన విధంగా 'నిరంతర సమగ్ర మూల్యాంకనం'(సీసీఈ) పద్ధతిలో మార్పు జరిగింది. దీనిప్రకారం ఒక సబ్జెక్టులో ఏడాది కాలాన్ని నాలుగు భాగాలుగా విభజించి నిర్మాణాత్మక మూల్యాంకనం (యఫ్ఏ-1, యఫ్ఏ-2, యఫ్ఏ-3, యఫ్ఏ-4) జరుపుతారు. ఇది రొటిన్ పరీక్షా విధానానికి భిన్నం. ఫార్మెటివ్ అసెస్‌మెంట్‌లో విద్యార్థుల 1) రాతాంశం 2) పఠనాంశం 3) ప్రాజెక్టు వర్క్ (పాఠశాల బయట విద్యార్థి పాఠ్యాంశానికి అనుగుణంగా చేసే యాక్టివిటీ) 4) స్లిప్ టెస్టు (పాఠ్యాంశం తర్వాత ఫీడ్ బ్యాక్ టెస్టు) ఈ నాలుగు అంశాల పరిశీలన మీదట ఉపాధ్యాయులు ఒక్కో అంశానికి ఐదు మార్కుల చొప్పున మొత్తం 20 మార్కులు ఇస్తారు. నాలుగు ఫార్మెటివ్ అసెస్‌మెంట్ సగటు తీసి ఇరవై మార్కులు గరిష్ఠంగా ఏడాది పరీక్షలో కలుపుతారు.

ఇక రెండో అంశం ఏమంటే సంగ్రహనాత్మక మూల్యాంకనం (యస్ఏ-1, యస్ఏ-2) ఇది సబ్జెక్టును రెండు భాగాలుగా విభజించి 40ం40 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ఇది ఆయా సబ్జెక్టుల్లో పాఠ్యాంశం సామర్థ్యాలు విద్యార్థులకు ఎంతవరకు అందాయో పరిశీలన చేసే కీలక పరీక్ష. ఇది విద్యార్థి నేర్చుకున్న అభ్యసనానుభవాలను, సామర్థ్యాలను పరీక్షిస్తుంది. దీనిని 2010 నుంచి 6%-%9 తరగతులకు అమలుపరుస్తూ, 2014లో పదోతరగతిలో కూడా అమలుపరిచారు. వాస్తవంగా పాఠశాలలో 'నిరంతర సమగ్ర మూల్యాంకనం' జరిపి ర్యాంకులతో కూడిన తుది సర్టిఫికెట్‌ను ఎస్సెస్సీ బోర్డు జారీ చేస్తే సరిపోతుంది. కానీ, తమ సంప్రదాయిక పరీక్షా విధానం వదులుకోవడానికి ఇష్టపడని బోర్డు విద్యా హక్కు చట్టం సూచించిన 'నిరంతర సమగ్ర మూల్యాంకనం' ప్రక్రియలోనే యస్ఏ%-%1, యస్ఏ%-%2 కలిపి 80మార్కులు వార్షిక పరీక్షగా నిర్వహించి, సబ్జెక్టు ఉపాధ్యాయులు ఇచ్చే 20మార్కుల గరిష్ఠ సగటును కలుపుతోంది. మార్కులకు బదులు ఎస్సెస్సీ బోర్డు ర్యాంకులతో సర్టిఫికెట్లు జారీచేసింది. అయితే 20శాతం ఫార్మెటివ్ అసెస్‌మెంట్ మార్కుల రికార్డులు విద్యాశాఖ పర్యవేక్షించాలి. కానీ, సిబ్బంది లేక తూతూ మంత్రంగా నిర్వహిస్తుండడంతో ప్రైవేటు విద్యా సంస్థల మధ్య ఉన్న పోటీ మూలంగా పదికి పది ర్యాంకులు పేరుతో 20కి 20మార్కులు వేసి బోర్డుకు పంపుతున్నారు. ఇక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నిజాయితీగా యథాతథంగా విద్యార్థుల మార్కులు పంపుతున్నారు.

ఈ అంతరం పూడ్చడం కోసమని, పర్యవేక్షణ చేయలేని విద్యాశాఖ తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు పదో తరగతిలో ర్యాంకులు రద్దుచేసి మళ్ళీ పాత పద్ధతిలో 100 మార్కులకు పరీక్ష నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపి ఒప్పించింది. దీని వల్ల అనేక రకాల వివాదాలు రానున్నాయి. ప్రాథమికంగా ఇది విద్యాహక్కు చట్టం సూచించిన 'నిరంతర సమగ్ర మూల్యాంకనం' కాన్సెప్ట్‌కు సెక్షన్ 19(1)హెచ్ నిబంధనకు పూర్తి విరుద్ధ నిర్ణయం? అనేక ఏళ్ళుగా రొటీన్ పరీక్షా విధానంలో మార్పు కోరుతూ వచ్చిన మనం, నూతన మార్పులు జీర్ణించుకోలేక, తిరిగి అశాస్త్రీయ పరీక్షా విధానం వైపు మొగ్గినట్లు అవుతుంది. తొమ్మిదవ తరగతి వరకు అనుసరించిన బోధనా విధానం, పరీక్షా విధానానికి భిన్నంగా పదవ తరగతి పరీక్ష నిర్వహించడం అవుతుంది. ఫార్మెటివ్ అసెస్మెంట్‌కు కనీస భాగస్వామ్యం లేకుండా పోతుంది? అంతేకాదు! ర్యాంకులకు బదులు మార్కులు ప్రకటించడం వల్ల తిరిగి ప్రైవేటు విద్యావ్యవస్థలో నూటికి నూరు మార్కులతో పరీక్ష వ్యాపారమయం అవుతుంది. ప్రైవేటు విద్యాసంస్థలు మధ్య అనారోగ్యకర పోటీకి దారితీస్తుంది. వీటన్నింటికంటే ఎక్కువగా ఒత్తిడి లేని సమగ్ర నిరంతర మూల్యాంకనాన్ని తిరస్కరించినట్లు అవుతుంది. ఇన్ని రకాల అడ్డంకులు అధిగమించి ఈ పది పరీక్ష జరపడం ద్వారా అదనంగా విద్యార్థులకు లభించే ప్రయోజనం ఏమీలేదు? రాష్ట్ర ప్రభుత్వం పది పరీక్షలపై పునరాలోచన జరపాలి. ఆర్భాటంగా ఒక తప్పుడు విధానం అమలుకు అవకాశం ఇవ్వడానికి బదులు తెలంగాణలోని విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాల అభిప్రాయాలు తీసుకొని పరీక్షా విధానాన్ని సంస్కరించాలి. విద్యాశాఖా మంత్రి కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే కనుక, ప్రజాస్వామ్య పద్ధతిలో పది పరీక్షా విధానంపై చర్చించి నిర్ణయం తీసుకోవాలి.

# దేశంలో రోజురోజుకు పెరుగుతున్న అవినీతి



**చిన్న చిన్న పనులకు కూడా లంచాలు ఇవ్వనిదే ముందుకు సాగని పనులు**

**ఉద్యోగాలు ఉన్నవారు లంచాలు తీసుకుంటే నిరుద్యోగులు రోడ్లపై తిరుగుతున్నారు**

**కఠినమైన శిక్షలు లేకపోవడంతో అవినీతికి పాల్పడుతున్న అధికారులు...**

దేశం రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ తమ తమ వంతుగా విధులను నిర్వహించినప్పుడే లక్ష్యాలు సాధిస్తాం. లక్ష్యాలు సాధించినప్పుడే సమ సమాజం నిర్మాణం జరుగుతుంది. అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వ ప్రైవేటు సంస్థలన్నీ కూడా కలిసికట్టుగా పని చేయాల్సినటువంటి అవసరం ఉంది . అయితే ఎన్ని రకాల గొప్ప ప్రైవేటు ఉద్యోగాలు చేసిన ప్రభుత్వ శాఖలతో ప్రతి పౌరునికి ఏదో రకమైన అవసరాలు సంబంధాలు కలిగి ఉంటాయి. ఇదే అదునుగా చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఉద్యోగాలు నిర్వహిస్తున్న వారు వారి విధులను సక్రమంగా నిర్వహించకుండా అన్ని స్థాయి ఉద్యోగులు హోదాల్లో అవినీతికి పాల్పడుతున్నారు. దీంతో ప్రభుత్వంలో పనిచేస్తున్న అధికారులు అనేక రకాల విమర్శలకు గురి అవుతున్నారు . వీరు చేస్తున్న అవినీతి వల్ల ప్రభుత్వాలకు నాయకులకు సమాజంలో పూర్తిగా చెడ్డ పేరు వస్తుంది . అధికారులు తమ విధులను సరిగ్గా నిర్వహిస్తే అవినీతికి ఏ రకమైన అవకాశం ఉండదని పరిశీల కులు చెప్తున్నారు . అత్యంత బాధాకరమైన విషయం ఏంటంటే ఎంత అవినీతి జరిగినా బయటికి వచ్చేది అతి తక్కువ శాతం మాత్రమే . ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే అటెండర్ గుమస్తా స్థాయి నుండి ఐఏఎస్ ఐపీఎస్ అధికారుల వరకు అనేక రకాల కుంభకోణాలు అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్నారు . ఇటీవల కాలంలో మరింత ఎక్కువైనాయి. ప్రతి కార్యాలయంలో అవినీతిమయం కావడంతో రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో అవినీతి నిరోధక శాఖ ఎన్నో కేసులను గుర్తించి అరెస్టు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో అయితే సిబిఐ, ఈడీ, సంస్థలు కూడా దర్యాప్తు చేస్తున్నాయి . ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్టులో



పని చేసిన ఇంజనీర్ హరి రామ్ నాయక్ ఆస్తుల కుంభకోణం బయటకు రావడంతో ప్రజలందరూ నివారిపోతున్నారు , మరోవైపు రంగారెడ్డి జిల్లాలో భూదాన్ భూములను ఒక కలెక్టరే మారుపేర్లతో కబ్జా చేశారంటే అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో అర్థమవుతుంది . క్రింది స్థాయిలో తప్పులు జరిగిన ఉన్నత స్థాయి అధికారులు వాటిని సరిదిద్ది ప్రజల పక్షాన నిలవాల్సిన బాధ్యత అవసరం ఉంది . కానీ ప్రస్తుతం మొత్తంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో అవినీతి కొనసాగుతుంది. అత్యంత బాధాకరం ఒక గురుకుల పాఠశాలలో ఔట్సోర్సింగ్ లో సతీష్ కుమార్ పనిచేస్తున్న అటెండర్ నుండి నెలవారి జీతం బిల్లు చేయటానికి ఆ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కేవలం రెండు వేల రూపాయల లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కటం అత్యంత బాధాకరం. ప్రిన్సిపల్ చేతి కింద చిరు ఉద్యోగిగా చిన్న జీతానికి పనిచేసిన వ్యక్తి నుండి కూడా లంచం తీసుకునే స్థాయికి ప్రిన్సిపల్ స్థాయి అధికారి దిగజారడం అంటే అవినీతి ఏ రూపంలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మరో కేసులో సెలవులో ఉన్న ఒక మహిళ ఉద్యోగికి జీతం బిల్లు మంజూరు కోసం లంచం తీసుకోవడానికి సిద్ధపడ్డారంటే ప్రతి పనికి లంచం లాగా ప్రభుత్వ వ్యవస్థ తయారయింది . దిండి మండలంలో నానావత్ శ్యాం నాయక్ అనే రెవిన్యూ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ లక్ష్మి చెక్కు మంజూరు చేయడానికి ఐదువేల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు, ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో వినోద్ కుమార్ అనే నాయకుడు స్థానికంగా రేషన్ కార్డు లు, ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని ప్రజలనుంచి డబ్బులు వసూలు చేస్తుంటే అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కళ్ళకల్

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఏ ఈ సిహెచ్ కృష్ణ ఒక ప్రైవేటు వ్యక్తికి పవర్ సప్లై కి సంబంధించిన మంజూరు కోసం 20వేల లంచం తీసుకుని ఏసీబీ అధికారులు పట్టుబడ్డారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదానికి సంబంధించి ఇరువార్గాల మధ్యల రాజీ కుదురుస్తామని బాధితుల నుండి డబ్బులు సబ్ ఇన్స్పెక్టర్ పరుశురాం ఆదేశాలతో తీసుకోవడంతో హెూంగార్డ్ సంతోష్ కుమార్ ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

ప్రతిరోజు ఏదో ఒకచోట ఏదో ఒక ప్రభుత్వ శాఖలో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేసి లంచాలు తీసుకుంటున్న వారిని పట్టుకుంటున్నారు . ఒకవైపు అవినీతి నిరోధక శాఖ లంచాలు ఇచ్చినా తీసుకున్న మేరమేనని లంచాలు అడిగే విషయాన్ని తమకు తెలియజేస్తే వారికి సంబంధించిన వ్యక్తిగత సమాచారమే గోప్యంగా ఉంచుతామని ప్రకటిస్తున్నారు. అయితే అవినీతి నిరోధక శాఖ అధికారులకు దొరుకుతున్నది అతి తక్కువ శాతమేనని కాని ఫిర్యాదులు రాణి కేసులు అధిక శాతం ఉన్నాయని వారి మధ్య సమన్వయం లోపించినప్పుడే అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదులు వస్తున్నాయని చెప్తున్నారు. ప్రధానంగా పోలీసు శాఖ. రెవెన్యూ శాఖ, ఎలక్ట్రికల్ విద్యుత్ సంస్థ, ఆర్ అండ్ బి శాఖ, సబ్ ట్రెజరీ శాఖల పైన అవినీతి నిరోధక ఆరోపణలు వస్తున్నాయి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1961లో ప్రభుత్వ శాఖల్లో అవినీతి జరుగుతుందని ఆనాటి ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య దృష్టికి రావడంతో జీవో ఎంఎస్ నెంబర్ 1880 ద్వారా 2 జనవరి 1961 న ఏర్పాటు చేశారు. అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ గా ఐపీఎస్ అధికారి విజయరంగం నియమించారు . ఆయన సుమారు ఆరు సంవత్సరాలు పాటు విధులు నిర్వహించారు .

1960 - 1970 దశకంలో అంతగా కేసులు లేకపోయినా ఆ తర్వాత కాలంలో అవినీతిపరుల పైన కేసులు భారీ స్థాయిలో నమోదు కావడం ప్రారంభమైంది . ఇందుకు సంబంధించి అవినీతి నిరోధక శాఖ అధికారులు ప్రతి సంవత్సరం ఎన్ని కేసులు నమోదు అయినాయి ఏ ఏ స్థాయిలో నమోదయిని ప్రకటిస్తారు . అవినీతిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి . ఎందుకు ప్రధాన కారణం బలమైన శిక్షలు లేకపోవడం రకరకాల కారణాలతో కేసుల నుండి బయటకు రావడం . వారు సస్పెన్షన్ లో ఉన్నంతకాలం వారికి సగం జీతం రావడం వీరికి పెద్దగా శిక్ష పడినట్లు వారు భావించడం లేదు .ఒకవైపు దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగుల స్థాయి రోజురోజుకు పెరిగిపోతుంది . ఉద్యోగాలు లేక నిరుద్యోగులు రోడ్లపై తిరుగుతుంటే ఉద్యోగస్తులు మాత్రం జీతం తీసుకోవడంతో పాటు అదనంగా లంచాలు తీసుకొని ప్రజలను వేధిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి . అవినీతి నిరోధక శాఖ అధికారులు వారు కొన్ని స్థాయి అధికారులు మాత్రమే పట్టుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి. క్రింది స్థాయి నుండి పోలీస్ శాఖలో సి ఐ వరకు రెవెన్యూ శాఖలో ఎమ్మార్వో వరకు మాత్రమే ప్రభుత్వ కార్యాలయాలలో కార్యాలయ సూపర్ ఇండెంట్ వరకే పట్టుకుంటున్నా రు . కానీ ఉన్నత స్థాయిలో అధికారులను మాత్రం వాళ్ల పట్టుకోవట్లేదు కనుకనే గ్రూప్ వన్, గ్రూప్ 2 ఐఏఎస్ ఐపీఎస్ పై స్థాయి అధికారులు మాత్రం పట్టుకోవడం లేదని విమర్శలున్నాయి . రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమ్మోస్ పై ఇప్పటికి ఇంకా దర్యాప్తు జరుగుతున్నది .

కఠినమైన శిక్షలు ఉంటేనే అధికారులు భయపడతారు అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్న కేసుల్లో బలమైన శిక్షలు ఉంటే వారు లంచాలకు పాల్పడరని పరిశీలకులు భావిస్తున్నారు . దీనికి కూడా చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి ఏ స్థాయిలో అవినీతి జరిగిన శిక్షలు కఠినంగా ఉండేవిధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటే లంచాలు అవినీతి తగ్గే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు.

**-అస శ్రీరాములు**
**సీనియర్ జర్నలిస్ట్**
**9440037196**

# పటిష్టమైన కుటుంబంతో పటిష్టమైన సమాజం



మానవ సమాజ సౌధానికి కుటుంబమే మూల స్థంభం. ఆలుమగల అనుబంధంతో కుటుంబం ఏర్పడుతుంది. ఈ అనుబంధమే కౌటుంబిక వ్యవస్థ పునాదులను పటిష్టం చేస్తుంది. కాని ఈనాడు ఆలుమగల మధ్య ప్రారంభమయ్యే అనుబంధ లేమి కుటుంబ వ్యవస్థ పునాదులను బలహీన పరుస్తోంది. తద్వారా సమాజం ప్రభావితమై, సామాజిక అసమానతలకు, విచ్ఛిన్నతకు దారితీస్తోంది. బంధాలు అనుబంధాలు అపహాస్యం పాలవుతున్నాయి. కుటుంబంలో, సమాజంలో ఆత్మీయత, మానవీయ విలువలు మృగ్యమై పోతున్నాయి.

సామాజిక జీవనానికి పునాదిగాఉన్న కుటుంబ వ్యవస్థ బీటలు వారుతోంది. వ్యవస్థలోని సమస్త విభాగాల్లో అత్యంత ముఖ్యమైన ప్రాథమిక విభాగం కుటుంబం. సమాజంలో ఐక్యతకు, సమైక్యతకు కుటుంబం ఒకచిహ్నం. సౌధానికి పునాది ఎంతముఖ్యమో సమాజానికి కుటుంబం అంతకన్నా ముఖ్యం. వ్యక్తి వికాసంలో, ఎదుగుదలలో కుటుంబం పాత్రఎంత ప్రముఖమైనదో మనందరికీ తెలుసు. వ్యక్తి, కుటుంబం, తద్వారా ఉనికిలోకొచ్చే విస్తృత రూపమే సమాజం. మానవ సంస్కృతీ సంప్రదాయలకు, నాగరికత పురోభివృద్ధికి కుటుంబ వ్యవస్థ మూలకందం. అనాదిగా మానవ సమాజంలో కుటుంబ వ్యవస్థ ఉంటూ వచ్చింది. ఆమాటకొస్తే, సృష్టిలోని జీవ జాలాలన్నింటిలోనూ కుటుంబ వ్యవస్థ ఉంది. కాని మానవ కుటుంబాల ప్రత్యేకత ఒకింతవేరు. వ్యక్తిని తీర్చిదిద్దడంలో కుటుంబం పాత్ర విస్మరించరానిది. కుటుంబంలోని తల్లిదండ్రులు, ఇతర పెద్దలు పిల్లల్ని సక్రమ మార్గంలో నడిపించి చక్కదిద్దడానికి, సంస్కరించడానికి అవకాశం ఉంటుంది. తల్లి, తండ్రి, వారి పిల్లలు - ఇంకా వారి పోషణలో ఉండే అమ్మమ్మ, తాతయ్య, బామ్మ తదితరులందరినీ కలిపి కుటుంబంగా చెప్పుకోవచ్చు. కుటుంబంలోని పెద్దలు ఒకరి అవసరాలను ఒకరు చూడటం, ఒకరిపట్ల ఒకరు శ్రద్ధ వహించడం జరుగుతుంది. ఇది కుటుంబ వ్యవస్థలోని గొప్పదనం. కుటుంబాలు పటిష్టంగా లేకపోతే ఇది సాధ్యంకాదు. ఈనాడు కుటుంబాల మధ్య, బంధువుల మధ్య




అనుబంధాలు తగ్గిపోతున్నాయి. జీవనశైలిలో వచ్చిన మార్పులు కుటుంబ వ్యవస్థను ప్రభావితం చేస్తున్నాయి. ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. గతంలో మాదిరిగా ప్రస్తుతం ఉమ్మడి కుటుంబాలు లేవు. దీనివల్ల ఒంటరితనం పెరిగిపోయి వ్యసనాలకు బానిసలు కావడం, పట్టించుకునేవారు లేకపోవడంతో మహిళలపై పని భారం పెరిగి వారి ఆరోగ్యం దెబ్బ తినడం లాంటి సమస్యలు తలెత్తుతున్నాయి. కుటుంబ వ్యవస్థవల్ల కలిగే ముఖ్య ప్రయోజనాల్లో ఒకటేమిటంటే, అన్నదమ్ములు, అక్కా చెల్లెళ్ళు, ఇతర కుటుంబ సభ్యుల మధ్య ఒక బలమైన బంధం ఏర్పడుతుంది. అది వారికి పరస్పరం ఒక భద్రతను, భరోసాను కలగజేస్తుంది. కుటుంబ వ్యవస్థ పటిష్టంగా లేని కుటుంబాల్లో పెరిగే పిల్లల్లో ఇలాంటి అవకాశాలు తక్కువ. కుటుంబ వ్యవస్థ అనేది చిన్నతనంలోనే సమైక్యతా భావనను మనసులో బలంగా నాటుతుంది. సమాజంలో సాంస్కృతిక, సామాజిక విలువలను కాపాడి, పెంపొందించడంలో కుటుంబం ముఖ్య భూమిక పోషిస్తుంది. వసుధైక కుటుంబం అన్న విశాల భావనలో మానవత్వం, ఆర్ద్రత, దయాగుణం, విశాల హృదయం, క్షమ, సహనం మొదలైన భావనల స్ఫూర్తి ఉన్నది. కులాలు, మతాలు, భాషలు, వర్ణాలు, వర్గాలు ఎన్ని ఉన్నప్పటికీ కౌటుంబిక వ్యవస్థ పటిష్టంగా ఉంటే ప్రజలంతా ఒకే కుటుంబంలాగా ఐక్యంగా, సంతోషంగా జీవించగలుగుతారు. అమ్మనాన్న, అన్నాచెల్లెలు, తమ్ముడు కలిస్తే చిన్న కుటుంబం. వీరికితోడు తాతయ్య, అమ్మమ్మ ఎలాగూఉంటారు. చిన్న కుటుంబమైనా, పెద్ద కుటుంబమైనా కుటుంబ సభ్యులతో కలిసి కలివిడిగా, సంతోషంగా గడపడం అంటే అందరూ సంబరపడతారు.

కానీ నేడు సమాజంలో చోటుచేసుకుంటున్న అనేక మార్పుల కారణంగా కలహాలు, కీచులాటలు, గృహహింస, చివరికి విడాకుల వరకు వెళుతోంది వ్యవహారం. తద్వారా ' సింగిల్ పేరెంట్ ' కుటుంబాలు ఎక్కువవుతున్నాయి. మనదేశంలో కుటుంబం అంటే తల్లి తండ్రి, పిల్లలు మాత్రమే కాదు, అత్తయ్యలు, మామయ్యలు, బాబాయిలు, చిన్నమ్మలు, పెద్దనాన్నలు, పెద్దమ్మలు, తాతయ్యలు, బామ్మలు, అమ్మమ్మలు - ఇలా పెనవేసుకునే అనుబంధాల లత. ఇంతటి పటిష్ట కుదుళ్ళు కలిగిన కుటుంబాలు బీటలువారి, చీలి, కూలి పోవడానికి ముఖ్యకారణం మానవ సంబంధాలన్నీ వ్యాపార సంబంధాలుగా, ఆర్థిక సంబంధాలుగా మారిపోవడమే. వివాహం ద్వారా స్త్రీపురుషులిద్దరూ కుటుంబాన్ని ఏర్పరచుకుని సామాజిక ఆమోదయోగ్యమైన వైవాహిక బంధం ద్వారా సంతానోత్పత్తి చేసి సమాజం నిరంతరం కొనసాగేలా చేయడం వ్యవస్థ ప్రత్యేకత. పాశ్చాత్య కుటుంబాల్లో వైయక్తిక వాదం ఎక్కువ. ఒక వ్యక్తి తన గురించి మాత్రమే ఆలోచించే వ్యవస్థ పాశ్చాత్య కుటుంబ వ్యవస్థలో కనిపిస్తుంది. అందుకే పాశ్చాత్య కుటుంబాలు, లేక పాశ్చాత్య ప్రభావిత కుటుంబాలు విచ్ఛిన్నమైనంత వేగంగా మార్గదర్శనం కలిగిన, విజ్ఞానవంతమైన ధార్మిక కుటుంబ వ్యవస్థలు విచ్ఛిన్నం కావు. కొంతమేర బలహీనత, సంఘర్షణ ఉన్నప్పటికీ ఆ కుటుంబాలు తట్టుకోగలుగుతాయి.

ఒకప్పుడు పటిష్ట కుటుంబాలకు మన దేశం పుట్టినిల్లు. ఇపుడు ఆ పరిస్థితులు, ఆ సంస్కృతి లేకుండా పోయింది. నాటి పరిస్థితులతో నేటి పరిస్థితులను పోల్చుకుంటే కుటుంబ సభ్యుల మధ్య ఉన్న అనుబంధాలు, ప్రేమానురాగాలు, ఆత్మీయత, ఆప్యాయత - ఇవేవీ ఇప్పటి కుటుంబాల్లో కనిపించడంలేదు. ఇరుకు గదుల మధ్య, మనసులను కూడా ఇరుకు చేసుకుని జీవించడం తప్ప, ఆత్మీయత, అనురాగాలకు చోటు లేకుండా పోయింది. అందుకని, కుటుంబం ప్రాముఖ్యత, కుటుంబ సభ్యుల మధ్య ఉండవలసిన, వారు పాటించవలసిన నైతిక, సామాజిక సూత్రాలు, వారి విధులూ, బాధ్యతలు తెలియజేస్తూ వ్యక్తి సంస్కరణతో ప్రారంభించి, కుటుంబం, సమాజం తద్వారా యావత్ ప్రపంచ సమైక్యత, శాంతి, సంతోషాల గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించడం, పటిష్టమైన, సుస్థిర కుటుంబాలకు దోహదంచేయడం, కుటుంబాల్లో నెలకొన్న విభేదాలను తొలగించి ఆయా కుటుంబాలలో సుఖశాంతులు నెలకొల్పడం లాంటి ఉదాత్త లక్ష్యాలతో కార్యక్రమాలు చేపట్టాలి. ప్రస్తుతం కుటుంబాల్లో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఇది అవసరం. కుటుంబ వ్యవస్థ బలహీనమవ్వడం కారణంగా సమాజంలో జరిగే దుష్పరిణామాలను గ్రహించిన ఐక్యరాజ్య సమితి కుటుంబ వ్యవస్థ పటిష్టత కోసం 1993 మే 15 వ తేదీని అంతర్జాతీయ కుటుంబ దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించింది. కుటుంబ వ్యవస్థను కాపాడుకోవడంకోసం అప్పటినుండి ప్రతి సంవత్సరం ఒక నినాదంతో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈసంవత్సరం '%ఖీఎఅశ్రీఎ-ాతీఅవత్‌వస ాశీశ్రీఅఇఅవం టశీతీ ాబర్ఘుఅఋఎశ్రీవ ఱవజవశ్రీశీజూఎవత్: ుశీఋతీం "ష్ట్రవ ాావఘశీఅస ఔశీతీశ్రీస ాబఎఎఱ టశీతీ ాశీఎఋశ్రీ ఱవజవశ్రీశీజూఎవత్%'. అనే నినాదాన్ని ఎంపిక చేశారు. మనసుకు హత్తుకునేలా ఉన్న ఈ నినాదం, కుటుంబం అనేది కేవలం భద్రతకోసం ఉన్న నివాసిత గృహమేకాదు, అది భవిష్యత్ అభివృద్ధి పీఠిక అని చెబుతోంది. స్థిర అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక పురోగతికే కాదు, మానవ సంబంధాలు, మానవ విలువలు, మనిషి మనుగడను నిలబెట్టే విధానాలు కూడా!. అలాంటి విధానాల మూలంగా కుటుంబాలను బలోపేతంచేసి, సమాజాన్ని సుస్థిరంగా తీర్చిదిద్దాలన్నదే ఈ థీమ్ వెనకున్న అంతరార్థం. కనుక కొత్త టెక్నాలజీ మోజులో పడి కుటుంబాలను అశ్రద్ధ చెయ్యకూడదు. ఆధునిక సాంకేతిక ప్రవాహంలో కుటుంబాలు కొట్టుకుపోకుండా కాపాడుకుంటూ, సమాజంలో కౌటుంబిక వ్యవస్థ పునాదులు సుదృఢం అయ్యే విధంగా కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలి. నూతన సాంకేతిక విప్లవం కుటుంబాల పటిష్టతకు, సమాజ పటిష్టతకు దోహద పడాలి. అప్పుడు మాత్రమే కుటుంబ వ్యవస్థలో ప్రేమానురాగాలు, మానవ సంబంధాల పునాదులు సుదృఢమవుతాయి.

**మే15 అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం)**

**- యండి. ఉస్మాన్ ఖాన్**
**సీనియర్ జర్నలిస్టు.**

## అన్నమయ్య నోట శతకం

**భక్తి**



తాళ్లపాక అన్నమాచార్యులు అంటే వేలాది కీర్తనలతో వేంకటేశ్వర స్వామిని వినుతించిన సంగతే చాలామందికి తెలుసు. కానీ ఆయన కీర్తనలే కాకుండా శతకాలు, ద్విపదలు ఇలా చాలా రచనలే చేశారు. వాటిలో ఒకటి 'వేంకటేశ్వర శతకం'. అన్నమయ్య తొలిసారిగా తిరుమలను తన పదహారో ఏట దర్శించుకున్నట్టుగా చెబుతారు. తిరుమలకు మెట్లదారిలో సాగుతుండగా మోకాళ్ల ముడుపు దగ్గర ఆయన అలసటతో మైమరిచి నిద్రలోకి జారుకున్నాడు. అప్పుడు అన్నమయ్య పాదరక్షలు ధరించి ఉన్నాడు. ఆ సమయంలో ఆయనకు కలలో అలమేలు మంగమ్మ దర్శనమిచ్చింది. అలసి సొమ్మసిల్లిన అన్నమయ్యను అమ్మవారు కలలోనే ఊరడించింది.పాదరక్షలు విడిచి కొండను ఎక్కమని సూచించింది. స్వామివారి దివ్యప్రసాదాన్ని తినడానికి ఇచ్చి ఆచార్యుల ఆకలి తీర్చి అంతర్ధానమైంది. ఇంతలో మెలకువ వచ్చిన అన్నమయ్య కలలో జరిగిందానికి కలవరపడ్డాడు. తాను చూసింది నిజమో కాదో అని సంశయించాడు. చివరికి 'వేంకటేశ్వరా!' ముద్రతో ఆశువుగా ఏకంగా ఓ శతకాన్నే చెప్పాడు. ఈ శతకంలో ప్రతి పద్యం చివర వేంకటేశ్వర మకుటమే ఉన్నప్పటికీ దీన్ని అలమేలు మంగకు అంకితమివ్వడం విశేషం. దీనికి నిదర్శనం శతకం చివరి పద్యమైన 'అమ్మకు తాళ్ళపాక ఘనుడన్నడు పద్యశతంబు జెప్పెగో/ కొమ్మని' అంటూ సంబోధించడంలో వెల్లడవుతుంది.

**నందకమే అన్నమయ్య**

తిరుమల శ్రీనివాసునిపై దాదాపు 32 వేల సంకీర్తనలు రచించిన శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు సాక్షాత్తు శ్రీమహావిష్ణువు ఖడ్గమైన నందకం అంశతో జన్మించాడని శ్రీవైష్ణవ సంప్రదాయంలో నమ్మకం ఉంది.

**శ్రీనివాసునికి అంకితమైన జీవితం**

అలమేలుమంగ, శ్రీనివాసుల కీర్తనలకు తన జీవితాన్ని అంకితం చేసిన పరమ భక్తుడు అన్నమయ్య. అన్నమయ్య రచనలలో భక్తి, సంగీతము, సాహిత్యము, శృంగారం, వేదాంతం ఎంతో మనోహరంగా సామాన్యులు సైతం సులువుగా పాడుకునే రీతిలో ఉంటాయి. ఆ రోజుల్లోనే అంటరానితనం కూడదని తందనానా కీర్తనలో వివరించిన అన్నమయ్య మనవాడు మన తెలుగువాడు అని చెప్పుకోవడం మనకెంతో గర్వకారణం.





## మెడపై గీతలు వస్తున్నాయా

వాతావరణంలో మార్పులు, జీవన విధానాల వల్ల మెడ మీద సన్నని గీతలు ఏర్పడుతూ ఉంటాయి. వీటివల్ల మెడ అందం పాడవుతూ ఉంటుంది. చిన్న చిట్కాలతో ఈ గీతలను పోగొట్టి మెడను ఆకర్షణీయంగా మార్చుకోవచ్చు...ప్రతిరోజూ కనీసం అయిదు గ్లాసుల నీళ్లు తాగాలి. నీరు అధికంగా ఉండే పండ్లు, కూరగాయలు తీసుకోవాలి. అప్పుడే చర్మానికి తేమ అందడంతోపాటు చర్మం మృదువుగా మెరుస్తుంది. సాగే గుణం పెరుగుతుంది. దీనివల్ల చర్మం మీద గీతలు ఏర్పడకుండా ఉంటాయి.బయటికి వెళ్లడానికి అరగంట ముందు మెడకు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవాలి. దీనివల్ల సూర్యకిరణాల నుంచి రక్షణ ఏర్పడి మెడ మీద గీతలు రావు.మొబైల్, ల్యాప్‌టాప్ వినియోగించేటప్పుడు మెడను ముందుకు చాచడం వల్ల కూడా గీతలు ఏర్పడుతూ ఉంటాయి. కాబట్టి సరైన భంగిమలో కూర్చోవాలి. తరచూ భుజాలను, మెడను అటూ ఇటూ తిప్పడం వల్ల అక్కడి కండరాలు బలోపేతమవుతాయి. రక్తప్రసరణ సజావుగా జరిగి గీతలు, ముడతలు మాయమవుతాయి.ఆకు కూరలు, గింజలు, చేపలను తరచూ తింటూ ఉండాలి. విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉన్న ఆహారపదార్థాలు తీసుకోవాలి. వీటివల్ల చర్మానికి పోషణ లభిస్తుంది.మెడమీద మురికి చేరకుండా చూసుకోవాలి. వారానికి ఒకసారి సున్నిపిండితో రుద్ది శుభ్రం చేసుకోవాలి. తరచూ మాయిశ్చరైజర్ రాసుకుంటూ ఉండాలి. విటమిన్-ఇ ఆయిల్ రాసుకున్నా ప్రయోజనం ఉంటుంది.నిద్ర సరిపోకపోతే చర్మం మీద ముడతలు, గీతలు ఏర్పడతాయి. అందుకే ప్రతిరోజూ కనీసం ఎనిమిది గంటలు ప్రశాంతంగా నిద్రపోవాలి.


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9
హైదరాబాద్
బుధవారం
14 । మే । 2025


# మలి వయసులో గర్భం

**మలి వయసులో గర్భందివంగత పంజాబీ గాయకుడు సిద్ధు మూసేవాలా తల్లితండ్రులు, లేటు వయసులో బిడ్డను కనడంతో అందరి దృష్టి ఐవిఎఫ్ వైపు మళ్లింది. అయితే ఈ దంపతుల్లాగే పెద్ద వయసులో తల్లితండ్రులయ్యే ప్రయత్నం చేసే పెద్దలు కొన్ని అంశాలను దృష్టిలో పెట్టుకోవాలి.**



మలి వయసులో గర్భం

దివంగత పంజాబీ గాయకుడు సిద్ధు మూసేవాలా తల్లితండ్రులు, లేటు వయసులో బిడ్డను కనడంతో అందరి దృష్టి ఐవిఎఫ్ వైపు మళ్లింది. అయితే ఈ దంపతుల్లాగే పెద్ద వయసులో తల్లితండ్రులయ్యే ప్రయత్నం చేసే పెద్దలు కొన్ని అంశాలను దృష్టిలో పెట్టుకోవాలి.

2021 కృత్రిమ పునరుత్పత్తి ప్రక్రియ నియంత్రణ చట్టం (ఆర్టిఫిషియల్ రిప్రొడక్టివ్ టెక్నిక్ రెగ్యులేషన్ యాక్ట్) ఈ చికిత్సను ఆశ్రయించే దంపతుల్లో మహిళల వయో పరిమితిని 50 ఏళ్లకూ, పురుషుల వయో పరిమితిని 55 ఏళ్లకూ పరిమితం చేసింది. తల్లీబిడ్డల ఆరోగ్యభద్రత కోసం, బిడ్డ భవిష్యత్తు కోసం ప్రభుత్వం సూచించిన నియమాలను లెక్క చేయకుండా, మలి వయసులో ఐవిఎఫ్ ద్వారా బిడ్డలను కనే వాళ్లున్నారు. కెరీర్ పరంగా ఒంటరిగా మిగిలిపోయిన మహిళలు, అదే పనిగా పెళ్లి వాయిదా వేస్తూ వయసు మీరిపోయిన మహిళలు, సంతాన నిర్ణయాన్ని వాయిదా వేస్తూ, సహజసిద్ధంగా గర్భం దాల్చలేని లేటు వయసు మహిళలు పెద్ద వయసులో గర్భం దాల్చడంలో ఉండే ఆరోగ్యపరమైన ఇబ్బందులు, తల్లీబిడ్డలకు పొంచి ఉండే సవాళ్ల గురించి తెలుసుకోవడం అవసరం.

**దుష్ప్రభావాలు లేకపోలేదు**

ఐవిఎఫకు నిర్దిష్ట వయో పరిమితి లేకపోయినప్పటికీ, 40 ఏళ్లు దాటిని మహిళల్లో అండాల నాణ్యత, మోతాదులు తగ్గిపోతాయి. అలాగే ఐవిఎఫ్ విజయమయ్యే అవకాశాలు కూడా పెరిగే వయసుతో పాటు తగ్గిపోతూ ఉంటాయి. మన దేశంలో మహిళలు మెనోపాజ్‌కు చేరుకునే సగటు వయసు 46 ఏళ్లు. ఈ దశకు 13 ఏళ్ల వ ం ం ం ద ం నుంచే అండాల నాణ్యత దిగజారడం మొదలవుతుంది. అలాగే పెద్ద వయసు మహిళల్లోని అండాల్లో క్రోమోజోమ్‌ల లోపాలు, జన్యుపరమైన లోపాలు తలెత్తుతాయి. గర్భస్రావాలు కూడా ఎక్కువే! కాబట్టి పిల్లలు డౌన్స్ సిండ్రోమ్‌తో పుట్టే ప్రమాదం ఉంటుంది. కాబట్టి లేటు వయసులో ఐవిఎఫను ఆశ్రయించేవాళ్లు దానంగా పొందిన అండాలతో గర్భం దాల్చడం ఉత్తమం.

**బిడ్డను పెంచే శక్తి ఉంటుందా?**

దానంగా పొందిన అండాలతో గర్భం దాల్చినప్పటికీ, పెద్ద వయసు మహిళల్లో అధిక రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్ సమస్యలుంటాయి. వీటి మూలంగా గర్భం దాల్చిన తర్వాత, జెస్టేషనల్ డయాబెటిస్, హైపర్‌టెన్షన్, నెలలు నిండకుండా పిల్లలు పుట్టడం లాంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఎక్కువ. ఐవిఎఫ్ ద్వారా బిడ్డ పుట్టడంతోనే దంపతుల కథ ముగిసిపోదు. నిజానికి బిడ్డ శ్రేయస్సు కోసం దంపతుల జీవితకాలపు నిబద్ధత బిడ్డ పుట్టుకతోనే మొదలవుతుంది. పిల్లల శ్రేయస్సుకు ఆరోగ్యకరమైన, దీర్ఘాయుష్షు కలిగి ఉన్న తల్లితండ్రులు అవసరం. కాబట్టి పెద్ద వయసులో పిల్లలను కనాలనుకునే దంపతులు బిడ్డను పెంచే ఓపిక, వయసుతో పాటు క్షీణిస్తుందనే విషయాన్ని కూడా గుర్తు పెట్టుకోవాలి.

# ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోతోందా?



ఫ్రీజర్‌లో ఐస్ ఏర్పడటం కామన్. అయితే కొన్ని ఫ్రిజ్‌ల్లో ఇది అసాధారణంగా ఏర్పడుతుంటుంది. దీంతో తరచూ తొలగించినా ఫ్రీజర్ నిండా ఐస్ ఏర్పడి, అక్కడ ఉన్న స్థలాన్నంతా ఆక్రమిస్తుంది. దీంతో చాలా మంది తమ ఫ్రిజ్ పాడైపోయిందేమో అని ఆందోళన చెందుతారు. కానీ అసలు కారణం అది కాదని నిపుణులు అంటున్నారు. ఫ్రీజర్‌లో ఐస్ గడ్డల్లాగా పేరుకుపోవడానికి రిఫ్రిజిరేటర్‌ని ఉపయోగించే క్రమంలో చేసే చిన్న చిన్న తప్పులే అని చెబు తున్నారు. ఇంతకీ ఆ తప్పులు ఏంటి, ఈ సమస్యకు పరిష్కారం ఎలానో ఈ స్టోరీలో చూద్దాం.

**డోర్‌ను ఎక్కువ సేపు ఓపెన్ చేయడం :** ఫ్రీజర్‌లో ఎక్కువ మొత్తంలో ఐస్ పేరుకుపోవడాలని ఎన్నో కారణాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. అందులో ప్రధానమైనది ఫ్రిజ్ డోర్‌ను ఎక్కువసేపు తెరిచి ఉంచడమేనట. ఇలా డోర్స్‌ను ఎక్కువ సేపు తెరిచి ఉంచడం వల్ల వాతావరణంలోని తేమతో కూడిన గాలి ఫ్రీజర్‌లోకి వెళ్లి ఐస్‌గా మారుతుందని, దీంతో అది క్రమంగా ఐస్ గడ్డలు ఏర్పడడానికి కారణమవుతుందని అంటున్నారు.ఎందుకంటే బయటి వాతావరణానికి, ఫ్రీజర్ వాతావరణానికి చాలా తేడా ఉంటుంది. ఫ్రీజర్ తలుపు తెరిచినప్పుడు బయటి వేడి లోపలికి ప్రవేశిస్తుంది. తద్వారా ఫ్రీజర్ ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటు చేసుకుంటాయి. ఇందులో భాగంగా ఫ్రీజంలోని చల్లటి గాలితో వేడి గాలి చర్య జరపడం వల్ల అక్కడ ఐస్ పేరుకుపోతుందని చెబుతున్నారు.

డీఫ్రాస్ట్ : కొన్నిసార్లు ఫ్రిజ్ తలుపు పూర్తిగా క్లోజ్ చేయకపోవడం వల్ల ఫ్రీజర్‌లో ఐస్ కరిగే (డీఫ్రాస్ట్) ప్రక్రియ నెమ్మదిస్తుంది. దీంతో అక్కడ ఎక్కువ మొత్తంలో ఐస్ పేరుకుపోయేలా చేస్తుందంటున్నారు నిపుణులు. అంతే కాకుండా కొంతమంది ఫ్రీజర్‌లో ఎక్కువ మొత్తంలో ఆహార పదార్థాలు/ వస్తువులను పెడుతుంటారు. దీనివల్ల అక్కడ గాలి ప్రసరణ తగ్గిపోతుంది. ఇదే టైంలో ఫ్రీజర్ తలుపు తెరిస్తే వేడి గాలి లోపలికి వెళ్లి ఫ్రిజ్‌లో ఐస్ ఏర్పడడానికి కారణమవుతాయని వివరిస్తున్నారు.

రిఫ్రిజిరేటర్ పనితీరు : రిఫ్రిజిరేటర్ తలుపు చుట్టూ రబ్బర్ సీలింగ్‌తో కూడిన గ్యాస్కెట్స్ ఉంటాయి. ఇవి బయట గాలి లోపలికి ప్రవేశించకుండా రక్షణగా ఉంటాయి. అయితే కొంతకాలానికి ఇవి నాణ్యత కోల్పోవడం లేదా డ్యామేజ్ వల్ల కూడా ఫ్రీజర్‌ల్లో ఐస్?గడ్డలు ఏర్పడటానికి కారణమవుతాయని నిపుణులు అంటున్నారు. సాధారణంగా రిఫ్రిజిరేటర్ పనితీరు బాగుంటే ప్రతి ఆరు గంటలకు ఒకసారి 20 నిమిషాల పాటు ఫ్రిజ్ కూలింగ్ వ్యవస్థ ఆగిపోతుంది. ఆ టైంలో ఫ్రీజర్‌లో పేరుకున్న ఐస్ మొత్తం కరిగిపోతుంది. అదే ఫ్రిజ్ పనితీరు సక్రమంగా లేకున్నా లేదా కూలింగ్ వ్యవస్థ దెబ్బతిన్నా ఐస్ కరిగే ప్రక్రియ నెమ్మదిస్తుంది. దీంతో ఫ్రిజ్?ల్లో ఎక్కువ మొత్తంలో ఐస్ పేరుకుపోతుందని చెబుతున్నారు.

ఆప్షన్లు : సమ్మర్, వింటర్, మాన్‌సూన్ ఆయా కాలాలకు అనుగుణంగా ఫ్రిజ్ లోపల వాతావరణాన్ని సెట్ చేసుకునేలా ఆప్షన్లుంటాయి. అయితే చాలా మంది వీటిపైన అవగాహన లేకపోవడంతో ఏ కాలమైనా ఒకే ఆప్షన్ మెయింటెయిన్ చేస్తుంటారు. దీంతో రిఫ్రిజిరేటర్ తలుపులు తెరిచినప్పుడు వాతావరణంలోని వేడి/చల్ల గాలి ఫ్రీజర్‌లోకి చేరి అక్కడి ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు ఏర్పడి ఐస్ ఫామ్ అవుతుందని అంటున్నారు.

రిఫ్రిజిరేటర్లలో ఐస్‌గడ్డలు

**ఈ చిట్కాలతో మేలు :** కారణం ఏదైనా ఫ్రీజర్?లో ఎక్కువ మొత్తంలో ఐస్ పేరుకుపోవడం అనేది రిఫ్రిజిరేటర్ పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతుందంటున్నారు నిపుణులు. అందుకే కొన్ని చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే ఫ్రీజర్‌ను క్లీన్‌గా ఉంచుకోవచ్చనని సలహా ఇస్తున్నారు.

ఫ్రిజ్ తలుపులు అవసరం అయినప్పుడు తీయడం, వెంటనే మూయడం లాంటివి చేయడం మంచిది. అదే విధంగా రిఫ్రిజిరేటర్ తలుపులకు ఉన్న రబ్బర్ సీలింగ్ గ్యాస్కెట్స్ సరిగ్గా పనిచేస్తున్నాయా లేదా అనేది ఒకసారి పరిశీలించుకోవాలని సూచిస్తున్నారు. అవసరమైతే ఫ్రిజ్ బ్రాండ్‌ని బట్టి 2-5 ఏళ్ల మధ్య కాలంలో మార్చుకోవడం మేలంటున్నారు.

కొన్ని ఫ్రిజ్‌లకు ఆటో డీఫ్రాస్ట్ లాంటి ఆప్షన్ ఉంటుంది. మరి కొన్నింటిలో ఇలాంటిది ఉండదు. అలాంటప్పుడు కూలింగ్ వ్యవస్థతో సంబంధం లేకుండా నిర్ణీత వ్యవధుల్లో డీఫ్రాస్ట్ బటన్‌ను ఆన్ చేయాలి. ఇలా చేయడం వల్ల పేరుకున్న ఐస్ మొత్తం కరిగిపోతుంది. దీంతో పాటు ఫ్రీజర్‌ల్లో ఎక్కువ మొత్తంలో ఐస్ పేరుకోకుండా ఉంటుందని చెబుతున్నారు.

ఫ్రిజ్ మోడల్‌ని బట్టి మాన్యువల్‌లో పొందుపరిచినట్లుగా ఫ్రీజర్ థర్మోస్టాట్‌లో సంబంధిత సెట్టింగ్స్ చేసుకోవాలని, ఇలా చేయడం వల్ల ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోకుండా జాగ్రత్తపడచ్చనని సలహా ఇస్తున్నారు.

**రిఫ్రిజిరేటర్లలో ఐస్‌గడ్డలు**


కొన్నిసార్లు ఐస్‌క్రీమ్, కూల్‌డ్రింక్స్, ఆహార పదార్థాల అవశేషాలు వంటివి ఫ్రీజర్?లో పడిపోతాయి. వీటిని తొలగించకుండా అలాగే ఉంచడం వల్ల అవి గడ్డకట్టుకుపోయి ఐస్ లాగా మారిపోతాయి. ఇలా జరగకుండా ఉండాలంటే వాటిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలి. అలాగే నిర్ణీత వ్యవధుల్లో ఫ్రీజర్?ను నీళ్లు, బేకింగ్ సోడా మిశ్రమంతో శుభ్రం చేయడం వల్ల అందులో నుంచి దుర్వాసన రాకుండా ఉంటుందంటున్నారు

ఫ్రీజర్‌లో అవసరమైన వస్తువులను మాత్రమే ఉంచాలని తెలియజేస్తున్నారు. అంతే కానీ ఖాళీ లేకుండా ఫ్రిజ్‌లో అన్ని వస్తువులు పెట్టకూడదని, ఫ్రీజర్ ఎంత ఖాళీగా ఉంటే అంత మేలంటున్నారు.

ఫ్రీజర్‌ను కిటికీలు, వేడిని ఉత్పత్తి చేసే వస్తువులకు దూరంగా ఉంచడం మంచిదంటున్నారు. ఇలా చేయడం వల్ల ఫ్రిజ్‌లో ఎక్కువ మొత్తంలో ఐస్ పేరుకుపోదని చెబుతున్నారు.

చాలా మంది ఫ్రిజ్ రిపేర్‌కొచ్చే వరకు దాని గురించి అసలు పట్టించుకోరు. కానీ ఏడాదికి ఒకసారి అయినా ఫ్రిజ్ కాయిల్స్‌ని శుభ్రం చేయించడం, వాటర్ ఫిల్టర్స్‌ని మార్చుకోవడం చేయాలని చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోకుండా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

# ఆ మచ్చలు ప్రమాదకరమా



కొందరికి వయస్సుతో పాటుగా చర్మంపై నల్లటి మచ్చలు వస్తూ ఉంటాయి. అయితే అన్ని మచ్చలు క్యాన్సర్‌ను సూచించవు. మన చర్మంలో మెలనిన్ అనే పదార్థం ఎక్కువ ఉత్పత్తి అయితే ఈ మచ్చలు ఏర్పడతాయి. ఎక్కువగా ఎండలో తిరుగుతూ ఉన్నా.. హార్మోన్ సమస్యలు ఏర్పడినా ఈ మచ్చలు వచ్చే అవకాశం ఉంది. హార్మన్ సమస్యల వచ్చే మచ్చలు సాధారణంగా బుగ్గల మీద.. ముక్కు మీద.. నుదుటి మీద ఏర్పడతాయి. కొన్ని సార్లు ఎగ్జిమా వంటి చర్మ వ్యాధుల వల్ల కూడా మచ్చలు వచ్చే అవకాశముంది. ఈ మధ్య కాలంలో లేజర్ చికిత్సల ద్వారా ఈ మచ్చలను తొలగించటానికి వీలవుతోంది. ఇక్కడ ఇంకో విషయాన్ని కూడా స్పష్టంగా చెప్పాలి. ఈ మచ్చల పరిమాణం పెరగకపోతే పర్వాలేదు. కానీ అవి పెరుగుతూ ఉన్నా.. దురద పెడుతున్నా.. వాటి నుంచి రసి కారుతున్నా వెంటనే డాక్టర్‌కు చూపించుకోవాలి. లేకపోతే అవి ప్రమాదకరంగా మారే అవకాశముంది.శరీరంపై అలాంటి మచ్చలను నిర్లక్ష్యంతో విస్మరించకూడదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే చిన్న చిన్న లక్షణాలే కొన్నిసార్లు తీవ్రమైన వ్యాధులకు సంకేతం కూడా కావొచ్చు. అలాంటప్పుడు మనం వ్యాధి ప్రారంభ సంకేతాలను నివారించినట్లయితే, భవిష్యత్తులో ఈ వ్యాధి తీవ్రమైన పరిణామాలకు దారితీయవచ్చు. అందుకే ఈ మచ్చలు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలని నిపుణులు చెబుతున్నారు.

# బ్లాక్‌హెడ్స్‌తో బాధపడుతున్నారా?



అమ్మాయిలు అందంగా కనిపించాలని ఆరాటపడుతుంటారు. అందుకోసం మార్కెట్లో దొరికే అన్ని రకాల క్రీములూ వాడుతుంటారు. అయితే కొద్దిమందిని బ్లాక్?హెడ్స్, వైట్?హెడ్స్, కళ్ల కింద డార్క్ సర్కిల్స్ లాంటి చర్మ సమస్యలు చాలా ఇబ్బంది పెడుతుంటాయి. చర్మరంధ్రాల్లో నూనె, మృతకణాలు, ధూళి చేరడం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయంటున్నారు నిపుణులు. అయితే వీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోకపోతే ఫేస్ కాంతి రహితంగా, కళావిహీనంగా కనిపిస్తుంది. మరి, వీటిని తొలగించుకోవడమెలాగో, నిపుణులు చేస్తున్న సూచనలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

**స్టీమ్ ట్రీట్‌మెంట్ :** బ్లాక్‌హెడ్స్ తొలగించడానికి ఈజీ పద్ధతిల్లో ఆవిరి పట్టడం ఒకటి. కనీసం 5 నుంచి 10 నిమిషాల పాటు ఆవిరిపట్టడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఆ తర్వాత తడి వస్త్రంతో మృదువుగా తుడిస్తే చర్మరంధ్రాల్లో పేరుకుపోయిన బ్లాక్?హెడ్స్ బయటకు వస్తాయని వివరిస్తున్నారు. లేదంటే వీటిని తొలగించడానికి ప్రత్యేకమైన టూల్ ఉంటుందని, దాన్ని ఉపయోగించి కూడా బ్లాక్ హెడ్స్ తీయొచ్చని సూచిస్తున్నారు.

**తేనె:తేనె స్క్రబ్ :** ఇందులో సహజంగానే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు తెలియజేస్తున్నారు. దీన్ని ఒక టీస్పూన్ తీసుకుని అందులో కాస్త చక్కెర కలిపి ఫేస్?కు అప్లై చేసుకున్న తర్వాత వేళ్లను తడుపుతూ మృదువుగా స్క్రబ్ చేసి పది నిమిషాల తర్వాత కడిగేస్తే సరిపోతుందంటున్నారు నిపుణులు. తేనె చర్మాన్ని మృదువుగా మార్చడంతోపాటు బ్లాక్ హెడ్స్‌నీ తగ్గిస్తుందని వివరిస్తున్నారు.

బేకింగ్ సోడా : ఇది చర్మంలోని అదనపు నూనెను తొలగిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం ఒక టీస్పూన్ బేకింగ్ సోడాలో వాటర్?ను కలిపి పేస్ట్?లా తయారు చేసుకోవాలి. తర్వాత ఫేస్?ను సున్నితంగా వృత్తాకారంగా మసాజ్ చేసుకొని ఐదు నిమిషాల వరకు ఆరనివ్వాలి. అనంతరం ఫేస్?ను నీటితో బాగా కడిగిన తర్వాత మాయిశ్చరైజర్‌ను అప్లై చేసుకోవాలని పేర్కొంది. అయితే బేకింగ్ సోడాను వారానికి ఒకసారి మాత్రమే ఉపయోగించాలని నిపుణులు సూచించారు. ఇలా కొన్ని వారాల పాటు చేస్తే సహజంగా బ్లాక్?హెడ్స్ సమస్య దూరమవుతుందని పేర్కొన్నారు.

**గ్రీన్ టీ:గ్రీన్ టీ మాస్క్ :** గ్రీన్ టీలోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మాన్ని శుభ్రపరుస్తాయని నిపుణులు చెబుతున్నారు. వాడేసిన గ్రీన్ టీ పొడిని ఫేస్?కు అప్లై చేసి 15 నిమిషాల పాటు ఆరనిచ్చి తర్వాత చల్లని నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది. ఈ ఫేస్ మాస్క్ బ్లాక్?హెడ్స్ తగ్గించడంతో పాటు చర్మానికి తాజాదనం ఇస్తుందంటున్నారు నిపుణులు. తడి గ్రీన్ టీ ఆకులు అనేవి చర్మంలో నూనె ఉత్పత్తిని తగ్గించడానికి సహాయపడతాయని పేర్కొంది. దీంతో చర్మం కాంతివంతంగా ఉంటుందని సూచిస్తోంది.

**బేకింగ్ సోడా**

అయితే, ఇవేవీ పనిచేయనప్పుడు సాలిసిలిక్ యాసిడ్ ఫేస్ వాష్‌ని ఎంచుకోవచ్చంటున్నారు నిపుణులు. ఇది చర్మ రంధ్రాలను శుభ్రపరిచే బ్లాక్‌హెడ్స్‌ను తొలగిస్తుందని పేర్కొన్నారు. గ్లైకాలిక్ యాసిడ్ క్లెన్సర్ అనేవి చర్మ రంధ్రాల్లో నూనె, దుమ్ము పేరుకోకుండా అడ్డుకుంటుందని చెబుతున్నారు. అంతే కాకుండా నోస్ స్ట్రిప్స్ అనేది ముక్కుపై వేసి 10 నిమిషాల తర్వాత తీసేస్తే బ్లాక్?హెడ్స్ అనేవి సులువుగా వచ్చేస్తాయని తెలిపారు. అప్పటికీ సమస్య తీవ్రంగా ఉంటే సొంత వైద్యం వదిలి సంబంధిత డాక్టర్‌ను సంప్రదించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# వేసవి వేడికి విరుగుడు




నడి వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచే మార్గాల కోసం వెతుకుతూ ఉంటాం. దాహార్తిని తీర్చడంతో పాటు పొట్టను చల్లగా ఉంచే పానీయాలకే పెద్ద పీట వేస్తూ ఉంటాం. అయితే వేసవి సెగ, వేడి ప్రభావాల నుంచి రక్షణ కల్పించి శరీరాన్ని చల్లగా ఉంచే ఆహారపదార్థాలను ఎంచుకోవాలి. అవేంటంటే...

వేసవిలో డీహైడ్రేషన్‌తో ఎండదెబ్బకు గురి కాకుండా ఉండాలంటే నీరు ఎక్కువగా ఉండే కూరగాయలు, పండ్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రత్యేకించి పుచ్చకాయ, దోస, నారింజ, నిమ్మ, పైనాపిల్ లాంటి పుల్లని పండ్లు ఎక్కువగా తినాలి. పసుపు, నారింజ రంగు పండ్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. అలాగే ఆకుకూరలు ఎక్కువగా తీసుకుంటూ ఉండాలి. అలాగే ద్రవాహారం పరిమాణం పెంచాలి. అందుకోసం కొబ్బరినీళ్లు, మజ్జిగ, నిమ్మరసం లాంటివి తరచూ తీసుకుంటూ ఉండాలి. యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా దొరికే బెర్రీ పండ్లు తింటూ ఉండాలి. అలాగే తాజా సూప్స్ కూడా తీసుకోవచ్చు. పలురకాల కూరగాయలు, మొక్కజొన్నలతో తయారుచేసిన సూప్స్, పాలకూర సూప్ లాంటివి తీసుకోవచ్చు. ఒంట్లో నీటి శాతం తగ్గకుండా...వేసవిలో సాయంకాలానికి శరీరం నిస్సత్తువగా మారిపోతూ ఉంటుంది. తెలియని బడలిక ఆవరిస్తుంది. ఇలా జరగకుండా ఉండాలంటే శరీరాన్ని చల్లబరిచి, తేలికగా ఉంచే పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. అందుకోసం పాలకూర, లెట్యూస్ లాంటివి తరచూ తీసుకుంటూ ఉండాలి. వీటిలో క్యాలరీలు తక్కువ, నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి శరీరంలో ద్రవ నష్టం తొలగిపోయి, శక్తి సమకూరుతుంది. అలాగే టమేటాల్లో యాంటీఆక్సిడెంట్లు, నీటి శాతం ఎక్కువ కాబట్టి. వంటల్లో వీటిని ఎక్కువగా వాడుకోవాలి. అలాగే బత్తాయి, నిమ్మ, ఉసిరి, జామ ఎక్కువగా తినాలి. వీటిలోని విటమిన్ సి, నిస్సత్తువను దూరం చేస్తుంది. వీటిలో నీటితో పాటు యాంటీఆక్సిడెంట్లు కూడా ఎక్కువ కాబట్టి వేసవిలోని బడలిక కూడా దూరమవుతుంది. కీరదోసలో విటమిన్ కె, సిలు ఉంటాయి. పైగా ఇది శరీరాన్ని అద్భుతంగా చల్లబరుస్తుంది. కాబట్టి కీరదోసకాయలు కూడా తరచూ తీసుకుంటూ ఉండాలి. అలాగే పుచ్చలో నీటితో పాటు ఎలక్ట్రొలైట్స్ కూడా పుష్కలంగా ఉంటాయి. వేసవిలో పుచ్చకు ప్రాధాన్యం ఇవ్వాలి.తేలికగా జీర్ణమయ్యేలా...వేసవిలో తేలికగా అరిగే పదార్థాలనే ఎంచుకోవాలి. వాటిలో చెప్పుకోదగినవి... 'సలాడ్స్'! ఆకుకూరలు, కూరగాయలు, పండ్ల ముక్కలతో తయారుచేసిన సలాడ్‌ను భోజనానికి ముందూ, తర్వాత తీసుకుంటూ ఉండాలి. అలాగే కూరగాయలను ఉడకబెట్టి తయారుచేసిన సూప్స్ లేదా ఫ్రిజ్‌లో చల్లబరిచిన సూప్స్ తాగుతూ ఉండాలి. వీటితో శరీరంలో నీటి శాతం పెరగడంతో పాటు తేలికగా జీర్ణమై శక్తి సమకూరుతుంది. అలాగే పెరుగులో అరటి, స్ట్రాబెర్రీ పండ్ల ముక్కలు కలుపుకుని తింటూ ఉండాలి. కొబ్బరినీళ్లు, ఉప్పు/చక్కెర కలపని మజ్జిగ తీసుకోవాలి. వీటితో వేసవి వేడిమి నుంచి ఉపశమనం దక్కుతుంది. హెర్బల్ టీలు కూడా తాగుతూ ఉండాలి. తాపం తీరడం కోసం ఐస్‌డ్ హెర్బల్ టీలు ఎంచుకోవచ్చు. గ్రీన్ టీ, బ్లూ పీ టీ, క్యామొమైల్ టీలు వేసవి తాపాన్ని తీరుస్తాయి. అలాగే కొద్దిగా నూనె చిలుకరించిన లేదా నూనె ఉపయోగించని కూరగాయ ముక్కలను గ్రిల్ చేసి తినాలి. ఇవి కూడా తేలికగా అరిగి, శక్తిని అందిస్తాయి. బార్లీ నీళ్లు రుచికరమైనవే కాదు, పోషకభరితమైనవి కూడా! అలాగే రాగి జావ, మజ్జిగలు తాగొచ్చు. దీన్లోని క్యాల్షియం శరీరానికి శక్తినిస్తుంది. చియా నీళ్లు శరీరానికి చల్లదనం అందిస్తాయి.

# బిజినెస్




## అమెరికాతో నాలుగురోజులు వాణిజ్య చర్చలు..



న్యూఢిల్లీ-నవభూమి:అమెరికా తో వాణిజ్య చర్చల కు భారత్ సిద్ధమైంది. భారత్-అమెరికా దేశాల మధ్య నాలుగు రోజులపాటు ఈ వాణిజ్య చర్చలు జరగనున్నాయి. ఈ చర్చల కోసం భారత ఉన్నతాధికారుల బృందం ఈ నెల 16న వాషింగ్టన్ కు చేరుకోనుంది. ఈ బృందానికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయెల్ నాయకత్వం వహించనున్నారు.ఈ నెల 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నాలుగురోజులపాటు భారత్-అమెరికా దేశాల మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరగనున్నాయి. ఈ విషయాన్ని భారత వాణిజ్య శాఖ మంగళవారం అధికారికంగా ప్రకటించింది. అమెరికా పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్‌తో, వాణిజ్య శాఖ కార్యదర్శి హెవార్డ్ లూట్నిక్‌తో పీయూష్ గోయెల్ బృందం భేటీ కానుంది. రెండు దేశాలకు చెందిన ముఖ్య ప్రతినిధులు మే 19 నుంచి 22 వరకు సమావేశాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.కాగా స్టీల్, అల్యూమీనియం సహా భారత వస్తువులపై అమెరికా టారిఫ్‌లు విధించడంతో.. అమెరికాకు చెందిన వివిధ వస్తువులపై ప్రతీకార టారిఫ్‌లు విధించాలని భారత్ నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థకు కూడా తెలియజేసింది. ఈ నేపథ్యంలో భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు జరగనుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!



న్యూఢిల్లీ-నవభూమి: దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిశాయి. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ అవగాహన నేపథ్యంలో సోమవారం మార్కెట్లు భారీ లాభాల్లోకి దూసుకెళ్లిన విషయం తెలిసిందే. మంగళవారం మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో నిన్నటి లాభాలు ఆవిరయ్యాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, రిలయన్స్ తదితర షేర్లలో అమ్మకాలతో ఒక్కసారిగా మార్కెట్లు కుదేలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 82,249.60 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,572.81 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,043.69 పాయింట్లకు పడిపోయింది. చివరకు 1,281.68 పాయింట్లు పతనమై.. 81,148.22 వద్ద స్థిరపడింది.నిఫ్టీ 346.35 పాయింట్లు తగ్గి.. 24,578.35 వద్ద స్థిరపడింది. మంగళవారం ట్రేడింగ్‌లో దాదాపు 2,507 లాభపడగా.. 1,311 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిసింది. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఒక శాతం పెరిగింది. క్యాపిటల్ గూడ్స్, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, ఫార్మా సూచీలు ఒకటి నుంచి 1.6 శాతం పెరిగాయి. ఐటీ, మెటల్, ఎఫ్ఎంసీజీ, ఆయిల్ అండ్ గ్యాస్, రియాలిటీ సూచీలు 0.9-2.5 శాతం తగ్గాయి. నిఫ్టీలో పవర్ గ్రిడ్ కార్ప్, ఇన్ఫోసిస్, ఎటర్నల్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ అత్యధికంగా నష్టపోయిన నష్టపోయాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, జియో ఫైనాన్షియల్, హీరో మోటోకార్ప్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, సన్ ఫార్మా లాభపడ్డాయి.

## ఈ ఏడాది రూ.200 కోట్ల ప్రీమియం ఆదాయం లక్ష్యం




హైదరాబాద్ - నవభూమి:ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.200 కోట్ల ప్రీమియం ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ జీ శ్రీనివాసన్ వెల్లడించారు. సోమవారం నాడిక్కడ సంస్థ రీజినల్ కార్యాల యాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఏడాది అక్టోబరులో గెలాక్సీ హెల్త్ కార్యకలాపాలు ఆరంభం కాగా ప్రీమియం ఆదాయం రూ.17 కోట్లుగా ఉందన్నారు. కార్యకలాపాలు ప్రారంభించిన కొద్ది నెలల్లోనే 68 వేల మందికి పైగా పాలసీదారులను చేర్చుకున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం గెలాక్సీ హెల్త్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో సేవలందిస్తుండగా వచ్చే మార్చి నాటికి మరో ఐదు రాష్ట్రాలకు విస్తరించాలని చూస్తున్నట్లు శ్రీనివాసన్ తెలిపారు. ప్రస్తుతం ఏడు ఆరోగ్య బీమా ఉత్పత్తులను విక్రయిస్తుండగా ఈ ఏడాది మరో 10 కొత్త ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన చెప్పారు. కాగా ఏపీ, తెలంగాణల్లో కార్యకలాపాలను మరింత పటిష్ఠం చేసేందుకు మరో 14 కార్యాలయాలను ప్రారంభించాలని చూస్తున్నట్లు ఆయన చెప్పారు.అలాగే 10 వేల మంది ఏజెంట్లను చేర్చుకోనున్నట్లు ఆయన చెప్పారు. కాగా బీమా ఉత్పత్తుల విక్రయానికి బ్యాంకులతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు శ్రీనివాసన్ తెలిపారు.

## ఐటీ రిటర్నుల గడువు జూలై 31




న్యూఢిల్లీ-నవభూమి:మార్చితో ముగిసిన 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఐటీ రిటర్నుల ఫైలింగ్ గడువును ఆదాయ పన్ను (ఐటీ) శాఖ ఎప్పటిలా ఈ ఏడాది కూడా జూలై 31గా నిర్ణయించింది. అసెసమెంట్ ఇయర్ (ఏవై) 2025-26కు సంబంధించి ఏడు రకాల ఐటీ రిటర్న్ ఫారాలను విడుదల చేసింది.లిస్టెడ్ కంపెనీల షేర్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో వార్షిక దీర్ఘకాలిక మూలధన లాభాలు (ఎల్‌టీసీజీ) రూ.1.25 లక్షల వరకు ఉన్న చిన్న,మధ్య రకం పన్ను చెల్లింపుదారులు ఇకపై ఎలాంటి పన్ను పోటు లేకుండా ఐటీఆర్-2కు బదులుగా ఐటీఆర్-1, ఐటీఆర్-4 ఫారాల్లో తమ రిటర్నులు దాఖలు చేయాలి.ఎల్‌టీసీజీ రూ.1.25 లక్షలు మించితే మాత్రం 12.5 శాతం పన్ను చెల్లించాలి.ట్రస్టులు, ధార్మిక సంస్థలు ఐటీఆర్-7 ద్వారా తమ రిటర్న్‌లు ఫైల్ చేయాలి.ఐటీఆర్-2,3,5,6,7 ఫారాల్లో పేర్కొనే మూలధన లాభాలను హేతుబద్ధం చేశారు. ఇండెక్సేషన్ ప్రయోజనం కావాలనుకుంటే 20 శాతం, వద్దనుకుంటే 12.5 శాతం చెల్లిస్తే సరిపోతుంది.

## 2032 నాటికి భారత్ వీధుల్లో 123 మిలియన్లకు పైగా ఈవీలు

న్యూఢిల్లీ-నవభూమి:భారతదేశంలో ఈవీల వినియోగంపై ఇండియా ఎలక్ట్రిక్ వాహన చార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మార్కెట్ ఓవర్‌వ్యూ నివేదిక కీలక విషయాలను ప్రకటించింది. ఈ క్రమంలో 2032 నాటికి దేశంలోని రోడ్లపై 123 మిలియన్లకు పైగా విద్యుత్ వాహనాలు పరుగులు తీయనున్నట్లు తెలిపింది. ఇండియా ఎనర్జీ స్టోరేజ్ అలయన్స్ కస్టమైజ్డ్ ఎనర్జీ సొల్యూషన్స్ ఈ నివేదికను సంయుక్తంగా రూపొందించాయి. కార్బన్ ఉద్గారాలను తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం ఈవీలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపింది.

భారతదేశం ఈవీ లక్ష్యాలు..భారత ప్రభుత్వం %జుఎ%30ఏ30 కార్యక్రమం ద్వారా 2030 నాటికి కొత్త కార్ల విక్రయాలలో 30% విద్యుత్ వాహనాల వాటాను పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వం వివిధ రకాల చర్యలను చేపడుతోంది. ముఖ్యంగా చార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విస్తరణ, బ్యాటరీ టెక్నాలజీ అభివృద్ధి, రీ సైక్లింగ్ వంటి అంశాలపై దృష్టి సారిస్తోంది.ఈవీ ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్థితి..ఈ క్రమంలో 2024 నాటికి భారతదేశంలో 76,000 పబ్లిక్, క్యాప్టివ్ ఈవీ ఛార్జింగ్ పాయింట్లు ఉన్నాయి. వీటి మొత్తం ఇన్‌స్టాల్ సామర్థ్యం 1.3 అయితే, ఈ సంఖ్య 2032 నాటికి 0.9 నుంచి 2.1 మిలియన్ల వరకు పెరగాల్సి ఉంది. ఇన్‌స్టాల్ సామర్థ్యం 23 కి చేరుకోవాల్సి ఉంది.

రాష్ట్రాల వారీగా చూస్తే..2024లో ఉత్తర్ ప్రదేశ్ %జుఎ% విక్రయాలలో 19% వాటాతో ముందంజలో ఉంది. తరువాత మహారాష్ట్ర (12%), కర్ణాటక (9%) రాష్ట్రాలు ఉన్నాయి. చార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పరంగా, కర్ణాటక రాష్ట్రం 5,765 చార్జింగ్ స్టేషన్లతో మొదటి స్థానంలో ఉంది. తరువాత మహారాష్ట్ర (3,728), ఉత్తర్ ప్రదేశ్ (1,989) రాష్ట్రాలు ఉన్నాయి.

## సిపిఏ ఆస్ట్రేలియా : ఈ సర్వే మెరుగైన ఎదుగుదలని

## ఇండియాలో ఉన్న చిన్న వ్యాపారుల విభాగానికి మెరుగైన ఔట్లుక్‌ని అందిస్తుంది




న్యూఢిల్లీ-నవభూమి:ప్రపంచం లో పెద్ద అకౌంటింగ్ బాడీ అయిన సి పి ఏ ఆస్ట్రేలియా నిర్వహించిన 16 వ ఆసియా పసిఫిక్ చిన్న వ్యాపారుల సర్వే ప్రకారం ఇండియా యొక్క చిన్న బిజినెస్ విభాగం అనేది ఆసియా పసిఫిక్ ప్రాంతం లో సానుకూల డైనమిక్ ఎదుగుదల ని అందిస్తుంది. ఇండియా యొక్క సర్వే ఫలితాలు 78 శాతం భారత దేశం లో ఉన్న చిన్న వ్యాపారులను గత సంవత్సరం మెరుగుపరిచింది. అది దేశం యొక్క బలమైన ప్యాన్డమిక్ తరువాత రికవరీ ని చూపిస్తుంది. మిస్టర్ ప్రఫుల్లా చాజెద్ సి పి ఏ ఆస్ట్రేలియా లో ఒక సర్టిపై చేసిన అభ్యాసం లో ఉన్న అకౌంటెంట్. అతనికి ఇండియా లో 30 సంవత్సరాల ఎకౌంటింగ్ ఫినాన్స్ అనుభవం ఉంది. అతను ఈ ప్రేరణ ని ఉత్తేజితమైన వ్యాపార పర్యావరణం నాడుపుతుంది ఆధునీకరణ వేగవంతమైన డిజిటల్ మార్పు మీద ఉంది అని అన్నారు.

వ్యాపార సామర్థ్యం ఎక్కువ ఉంది. దానిలో 86 శాతం మంది ఈ సంవత్సరం వారి వ్యాపారం పెరుగుతుంది అని అనుకుంటున్నారు. ఇంకొక మంచి ఫోకస్ ఏంటి అంటే భారత దేశపు చిన్న వ్యాపారాల ఎదుగుదల. అది ఈ సంవత్సరం ఇతర దేశాలలో కన్నా 64 శాతం ఎక్కువ ఎదుగుదల ని అందిస్తుంది ఎక్కువ సర్వే చేసిన మార్కెట్ లలో కన్నా మెరుగైన అమ్మకాలను కూడా పెంచుతుంది. "ఇండియా యొక్క అతి చిన్న, చిన్న మధ్య స్థాయి సంస్థలు( ఎం ఎస్ ఎం ఈ లు) త్వరగా మారుతున్న ఆర్థిక వాతావరణం లో బాగా పని చెయ్యాలి అనుకుంటున్నారు" అని మిస్టర్ చాజెద్ అన్నారు. "వారి ఆత్మ స్థైర్యం, టెక్నాలజీ ని మెరుగుపరచడం ఆధునీకరణ కొత్త మార్కెట్ లను విశ్లేషించడం అనేవి ఇండియాలో త్వరగా ఎదుగుతున్న ఆర్థిక స్థాయి కి నడిపిస్తున్నాయి.

"ఎం ఎస్ ఎం ఈ లలో సానుకూల దృక్పథం దేశీయ అంతర్జాతీయ అంశాల కలయికకు కారణమని చెప్పవచ్చు. దేశీయంగా, సాంకేతిక పురోగతులు, మెరుగైన ఇంటర్నెట్ కనెక్టివిటీ వంటి మెరుగైన మౌలిక సదుపాయాలు ఆర్థిక డిజిటలైజేషన్‌లో ఎం ఎస్ ఎం ఈ లకు మద్దతు ఇచ్చే ప్రభుత్వ విధానాలు చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందడానికి ప్రయోజనకరమైన వాతావరణాన్ని పెంపొందించాయి. "భారతీయ ఉత్పత్తులకు పెరిగిన అంతర్జాతీయ డిమాండ్ సేవలకు తగ్గట్టు ఎం ఎస్ ఎం ఈ ముందుకు సాగింది ఎక్కువ లాభాలను ప్రోత్సాహిస్తుంది. ప్రభుత్వ స్కీములు ఆర్థిక ఇన్సెంటివ్ లను ఎక్స్పోర్ట్ మద్దతు ని అందిస్తాయి మరిన్ని ఎం ఎస్ ఎం ఈ లకు ఎక్కువ ప్రేరణని అందించడానికి అతర్జాతీయ ఉనికి ని అందిస్తూ విస్తరిస్తున్నాయి."ఎలా ఐతేనేమి పెరుగుతున్న ధరలు అనేవి చాలా చిన్న వ్యాపారాలకు ఒక సవాలు గా నిలుస్తాయి. గత సంవత్సరం 40 శాతం మంది సమాధానం ఇస్తూ పెరుగుతున్న ఖర్చులకు తగ్గట్టు పెద్ద ఛాలెంజ్ ని గుర్తించాయి. ఈ ఒత్తిడిని ని దృష్టి లో పెట్టుకొని 72 శాతం వ్యాపారాలలో 2024 సంవత్సరం బాహ్య నగదు మద్దతు ని పొందుతున్నారు. వారిలో 34 శాతం మంది ఫినాన్స్ యొక్క అవసరాన్ని ధరలను పంచడం లో ముఖ్య కారణాన్ని గుర్తించారు. అది మాత్రమే కాకుండా ఫినాన్స్ యొక్క అందుబాటు ఎప్పుడూ మనకి తగ్గట్టు ఉండాలి. 2024 లో బయట నుంచి అప్పు తీసుకున్న వారి లో 43 శాతం మంది ఫినాన్స్ అనేది చాలా సులభ్యమఫ లభిస్తుంది అని నివేదించారు. ఈ ట్రెండ్ ఈ సంవత్సరం కూడా కొనసాగుతుంది. దానిలో 39 సారం మంది సులువుగా ఆర్థిక సహాయాన్ని పొందుతున్నారు.

"ఎం ఎస్ ఎం ఈ లను విస్తరించడానికి ఆర్థిక చేరికను మెరుగుపరచడంపై ప్రభుత్వం దృష్టి సారించింది, వివిధ పథకాలు వాటికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాయి" అని 2025 ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చే ఎం ఎస్ ఎం ఈ వర్గీకరణ ప్రమాణాలకు ప్రభుత్వం ఇటీవల చేసిన సవరణను ప్రస్తావిస్తూ, శ్రీ చాజెద్ అన్నారు. "చిన్న వ్యాపారాలు సవరించిన ఎం ఎస్ ఎం ఈ వర్గీకరణ కింద టర్నోవర్ పెట్టుబడి ప్రమాణాలలో గణనీయమైన మార్పులను గమనించాలి, వీటిలో పెరిగిన పరిమితులు అదనపు ఆర్థిక సహాయం ఉన్నాయి. ఈ మార్పులు మరిన్ని సంస్థలు రాయితీ రుణాలు, పూచీకత్తు లేని రుణాలు ఇతర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సులభంగా పొందేందుకు వీలు కల్పిస్తాయి."ఇంకొక మంచి గుర్తింపు ఏంటి అంటే బలమైన హైరింగ్ ట్రెండ్. 2024 లో 46 శాతం మంది భారతదేశపు చిన్న వ్యాపారులు వారి పని వారిని పెంచుతున్నట్టు నివేదించారు. ఆసియా పసిఫిక్ మార్కెట్ లలో సర్వే చేసిన వారిని అగ్ర ఉద్యోగ సృష్టికర్తలు గా మార్చారు. ఈ సంవత్సరం ఇంకా మెరుగైన లాభాలను ఆశిస్తున్నారు. 64 సారం ప్రణాళిక తో ఎక్కువ మంది ఉద్యోగులను 45 శాతం కన్నా ఎక్కువ సర్వే సరాసరి ఉన్న వారిని నియమించుకోవాలి అనుకుంటున్నారు..

## గూగుల్ లోగోలో మార్పును గమనించారా..? ఇంతకీ ఏం మారిందంటే..?



న్యూఢిల్లీ-నవభూమి:ప్రముఖ సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్ లోగోలో స్వల్ప మార్పులు చేసింది. దాదాపు పదేళ్ల తర్వాత గూగుల్ తన ఐకానిక్ లోగోలోను మారుస్తూ నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న లోగోలో ఎరుపు, పసుపు, ఆకుపచ్చ, నీలం బాక్సులుగా కనిపించేవి. దీనికి బదులుగా ఇకపై ఎరుపు పసుపు రంగులోకి, పసుపు ఆకుపచ్చ రంగులోకి, ఆకుపచ్చ నీలం రంగులోనే కొత్త గ్రేడియంట్ డిజైన్‌ను తీసుకువచ్చింది. అయితే, గూగుల్ త్వరలో మరికొన్ని ఆర్టిఫిషియల్ ఫీచర్స్‌ను పరిచయం చేయబోతున్నది. ఈ క్రమంలోనే కంపెనీ కొత్తగా గ్రేడియంట్ డిజైన్‌లోకి లోగోని మార్చినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం గూగుల్ లోగో ప్రస్తుతం ఐవోఎస్, పిక్సెల్ డివైజ్‌లలో కనిపిస్తున్నది. దాంతో పాటు గూగుల్ 16.18 బీటా వెర్షన్ ఉన్న ఆండ్రాయిడ్ డివైజ్‌లలోనూ ఈ లోగో కనిపిస్తున్నది.ఇదిలా ఉండగా.. గూగుల్ ప్రధానమైన వర్డ్‌మార్క్‌లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదు. గూగుల్ ప్రస్తుతం తన ఉత్పత్తుల్లో ఏఐకి పెద్దపీట వేస్తున్నందున.. భవిష్యత్‌లో గ్రేడియంట్ డిజైన్‌ని ఇతర సేవలకు విస్తరించే అవకాశాలున్నాయని ఓ నివేదిక తెలిపింది. టెక్ దిగ్గజం 2015 తర్వాత తొలిసారిగా లోగోలో మార్పులు చేయడం విశేషం. గూగుల్ కొత్త లోగోపై సోషల్ మీడియా వేదికగా పలువురు స్పందించారు. కొందరు లోగో బాగుందని చెప్పగా.. తేడా ఏం కనిపించడం లేదని తెలిపారు. గూగుల్ లోగో మార్చారా? నాకు పాత లోగోనే ఇష్టమని.. కొత్తదానికంటే పాతదే బాగా కనిపిస్తుందని ఓ యూజర్ చెప్పాడు. ఏఐ, డిజిటల్ ఎక్స్‌పీరియన్స్ పెరుగుతున్న నేపథ్యంలో లోగోను మరింత డైనమిక్‌గా, స్క్రీన్ ఫ్రెండ్లీగా భావిస్తుందని.. జెమినీ వంటి గూగుల్ ఉత్పత్తుల దృశ్య శైలికి సరిపోతుందని మరో యూజర్ పేర్కొన్నారు.

## ఇక నుంచి యాడ్స్.. ప్రైమ్ వినియోగదారులకు షాక్ ఇచ్చిన అమెజాన్




న్యూఢిల్లీ-నవభూమి:ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ఇండియాలోని తమ వినియోగదారులకు షాక్ ఇచ్చింది. జూన్ 17వ తేదీ నుంచి సినిమాలు టీవీ షోల మధ్యలో ప్రకటనలను ప్రసారం చేయనున్నట్లు అమెజాన్ అధికారికంగా ప్రకటించింది. ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయంతో కంటెంట్‌పై మరింత పెట్టుబడి పెట్టాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. అయితే, ప్రకటనలు చూడటానికి ఇష్టపడని వినియోగదారుల కోసం ఒక ప్రత్యేకమైన యాడ్-ఫ్రీ ప్లాన్‌ను కూడా అమెజాన్ అందుబాటులోకి తీసుకురానుంది. ఈ యాడ్-ఫ్రీ ప్లాన్‌ను ఎంచుకోవడానికి వినియోగదారులు అదనంగా రుసుము చెల్లించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో తెలియనున్నాయి.ప్రస్తుతానికి ఉన్న అమెజాన్ ప్రైమ్ మెంబర్‌షిప్ ధరలో ఎలాంటి మార్పు ఉండదని అమెజాన్ స్పష్టం చేసింది. ప్రకటనలతో కూడిన కంటెంట్‌ను చూడటానికి అభ్యంతరం లేనివారు ప్రస్తుత ప్లాన్‌తోనే కొనసాగవచ్చు. అయితే, ప్రకటనలు లేకుండా చూడాలనుకునేవారు అదనపు రుసుముతో కొత్త ప్లాన్‌కు మారాల్సి ఉంటుంది. ఈ కొత్త ప్లాన్ నెలవారీగా రూ. 129 లేదా ఏడాదికి రూ. 699 ఉండవచ్చని తెలుస్తోంది.భారతదేశంలోని ఓటీటీ మార్కెట్‌లో తీవ్రమైన పోటీ నెలకొన్న నేపథ్యంలో అమెజాన్ తీసుకున్న ఈ నిర్ణయం వినియోగదారులపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి. నెట్‌ఫ్లిక్స్ వంటి కొన్ని ప్రధాన వేదికలు ఇప్పటికీ ప్రకటనలు లేని సేవలను అందిస్తున్నాయి. అమెజాన్ యొక్క ఈ చర్య వినియోగదారులను ఇతర వేదికల వైపు ఆకర్షించే అవకాశం కూడా ఉంది. ఏది ఏమైనప్పటికీ, జూన్ 17 నుంచి ప్రైమ్ వీడియోలో ప్రకటనల ప్రారంభం కానున్నాయి.

## బంగారం కొనాలనుకునే వారికి గుడ్‌న్యూస్.. తగ్గిన బంగారం ధరలు



న్యూఢిల్లీ-నవభూమి:ముందెన్నడూ ఊహించని విధంగా బంగారం ధరలు భారీగా తగ్గుతూ వస్తున్నాయి. భారత్, పాకిస్తాన్ యుద్ధం ముందు వరకు బంగారం ఆకాశాన్ని అంటుతూ దూసుకుపోయింది. అయితే, యుద్ధం రావటంతో మార్కెట్‌లో అనిశ్చితి ఏర్పడింది. బంగారం ధరలు తగ్గాయి. లక్ష రూపాయల దగ్గర ట్రేడ్ అయిన స్వచ్ఛమైన బంగారం ఇప్పుడు భారీగా పడిపోయింది. 98 వేల దగ్గర ట్రేడ్ అవుతోంది. యుద్ధం ముగిసి, కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత కూడా బంగారం ధరలు దిగజారుతూ ఉన్నాయి. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

**13వ తేదీనాటి బంగారం ధరలు ఇలా..**

గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం.. నిన్న హైదరాబాద్ మహా నగరంలో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర 96880 దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 88800 దగ్గర ట్రేడ్ అయింది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 72660 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు 18,22,24 క్యారెట్ల బంగారంపై 10 రూపాయలు తగ్గింది. 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర ఈ రోజు 96870 దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 88790 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 72650 దగ్గర ట్రేడ్ అవుతోంది.

**నేటి వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..**

పసిడి కంటే వెండి ధరలు నిలకడగా తగ్గుతూ వస్తున్నాయి. బంగారం పెరగటం.. తగ్గటంతో సంబంధం లేకుండా వెండి ధరలు ప్రతీ రోజు తగ్గుతూ వస్తున్నాయి. నిన్న 100 గ్రాముల వెండి ధర 10900 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,09000 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు 100 గ్రాములపై 10 రూపాయలు, కేజీపై 100 రూపాయలు తగ్గింది. ఈ రోజు 100 గ్రాముల వెండి ధర 10890 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ బంగారం ధర 1,08900 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## ఫార్మా కంపెనీలకు ట్రంప్ అల్టిమేటం



న్యూఢిల్లీ-నవభూమి: సుంకాల పోటుతో ప్రపంచ వాణిజ్యాన్ని అతలాకుతలం చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దృష్టి ఇప్పుడు ఫార్మా కంపెనీలపై పడింది. ఇక నుంచి అమెరికాలో ఔషధాలను విక్రయించే ఫార్మా కంపెనీలు.. అమెరికాతో అత్యంత ప్రాధాన్యతా హోదా (ఎంఎఫ్ఎన్) ఉన్న దేశాల్లో.. ఏ దేశంలో తక్కువ ధరకు తమ ఔషధాలను అమ్ముతాయో, అదే ధరను తమ దేశంలో అమలు చేయబోతున్నట్టు ప్రకటించారు. డాక్టర్ల సిఫారసు (ప్రిస్క్రిప్షన్)పై అమ్మే ఔషధాలకు ఇది వర్తిస్తుంది. దీంతో అమెరికాలో ఈ ఔషధాల ధరలు 30 నుంచి 80 శాతం వరకు తగ్గుతుందన్నారు. నెల రోజుల్లో ఫార్మా కంపెనీలు తమ ఔషధాల ధరలు తగ్గించకపోతే ఎగ్జిక్యూటివ్ ఆదేశాల ద్వారా దీన్ని అమలు చేస్తామని డొనాల్డ్ ట్రంప్ మరీ హెచ్చరించారు.వర్ధమాన దేశాలకు ఇబ్బందే: అమెరికా ఈ విధానాన్ని అమలు చేస్తే భారత్‌తో సహా అనేక దేశాల్లో ఔషధాల ధరలు పెరగనున్నాయి. ఫార్మా కంపెనీలు తమ పేటెంట్, ఆఫ్ పేటెంట్ ఔషధాలను విస్తృత మార్కెట్ లేదా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నేరుగా లేదా స్థానిక ఫార్మా సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని ధరలు తగ్గించి ఇతర దేశాల్లో అమ్ముతుంటాయి. ట్రంప్ ఆదేశాలు అమల్లోకి వస్తే ఇక అది కుదరకపోవచ్చు. ఈ కంపెనీలు తమ లాభాలను కాపాడుకునేందుకు అమెరికాతో సమాన స్థాయిలో వర్ధమాన దేశాల్లోనూ ధరలు నిర్ణయించే అవకాశం ఉంది. అదే జరిగితే అనేక దేశాల్లోని పేదలకు ప్రిస్క్రిప్షన్ ఔషధాలు భారమయ్యే ప్రమాదం ఉందని భావిస్తున్నారు.ఎగుమతులకూ దెబ్బే: ట్రంప్ అన్నంత పని చేస్తే ఆ ప్రభావం మన దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే ఔషధాలపైనా పడనుంది. మన దేశం నుంచి ఏటా 700 కోట్ల డాలర్ల (సుమారు రూ.59,500 కోట్లు) విలువైన ఔషధాలు అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. అమెరికాలో తమ లాభాలను కాపాడుకునేందుకు ఈ కంపెనీలు ఇక దేశంలోనూ తమ ధరలను పెంచాల్సి ఉంటుంది. అంతేగాక అమెరికా, జపాన్, ఈయూ దేశాల ఫార్మా కంపెనీలు తమ పేటెంట్ హక్కులనూ మరింత గట్టిగా అమలు చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. లేకపోతే ఈ కంపెనీలు కొత్త ఔషధాల పరిశోధన, అభివృద్ధి కోసం చేసే ఖర్చులు రాబట్టుకోవడం కష్టమవుతుందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ చెప్పారు.

## ఆల్టో కే10 వ్యాగన్ ఆర్‌లో 6 ఎయిర్‌బ్యాగ్స్



న్యూఢిల్లీ-నవభూమి: చిన్న కారు ఆల్టో కే10 సహా వ్యాగన్ ఆర్, సెలీరియో, ఈకో కార్లన్నింటిలోనూ ఆరు ఎయిర్‌బ్యాగ్స్‌ను పొందుపరిచినట్లు మారుతి సుజుకీ ఇండియా ప్రకటించింది. కస్టమర్లకు మరింత మెరుగైన భద్రతా ఫీచర్లను అందించాలన్న ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. భారత్‌లో ఆధునిక రహదారుల మౌలిక వసతులు శరవేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో వాహనాల్లో మరింత శక్తివంతమైన భద్రతా చర్యలు అవసరమయ్యాయని కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (మార్కెటింగ్, సేల్స్) పార్థో బెనర్జీ అన్నారు.

## క్రెడిట్ కార్డు వాడి చాలా రోజులైందా.. నెక్స్ట్ జరిగేది ఇదే..





న్యూఢిల్లీ-నవభూమి: క్రెడిట్ కార్డులు మన నిత్య జీవితంలో ఓ భాగంగా మారిపోయాయి. మంచి క్రెడిట్ స్కోరు పెంచుకునేందుకు కూడా ఇవి కీలకం. క్రెడిట్ స్కోరు బాగుంటే రుణాలు పొందటం సులభతరం అవుతుంది. ఇక ప్రస్తుతం చాల మంది దగ్గర ఒకటికి మించి క్రెడిట్ కార్డులు ఉంటున్నాయి. దీంతో కొన్ని కార్డులను వాడకుండా వదిలేస్తున్నారు. మరి ఇలా చేస్తే పర్యవసానాలు ఏంటో ఈ కథనంలో తెలుసుకుందాం.క్రెడిట్ కార్డు ఎక్కువ రోజులు వాడకపోతే అది నిద్రాణస్థితిలో ఉన్నట్టు బ్యాంకులు డిక్లేర్ చేసే అవకాశం ఉంది. కొన్ని బ్యాంకులు ఆరు నెలల తరువాత మరికొన్ని ఏడాది తరువాత ఇలాంటి ప్రకటన చేస్తాయి. ఇది బ్యాంకులను బట్టి మారుతుంటుంది. అయితే, కార్డును డార్మెంట్‌గా ప్రకటిస్తున్నట్టు ముందుగా కార్డుదారులకు సమాచారం అందించాకే ఈ ప్రకటన చేస్తాయి.కొన్ని సందర్భాల్లో బ్యాంకులు ఇలాంటి కార్డులను క్లోజ్ చేస్తాయి. ముందు హెచ్చరికలు పంపించాకే వాటిని క్లోజ్ చేస్తాయి. మంచి క్రెడిట్ హిస్టరీ గనుక ఉన్నట్టైతే కార్డును తొలగించినప్పుడు ప్రతికూల ప్రభావం పడుతుంది.క్రెడిట్ కార్డు దారులు బ్యాంకులకు వార్షిక ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. కార్డులు వాడకపోయినా ఈ చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో, కార్డుపై ఖర్చులు తప్పవు.క్రెడిట్ కార్డుకు ఉన్న ప్రధాన ఆకర్షణల్లో క్యాష్ బ్యాక్ ఆఫర్లు, రివార్డు పాయింట్లు ముఖ్యమైనవి. కార్డును తరచూ వాడకపోతే ఈ ప్రయోజనాలను కోల్పోవాల్సి వస్తుంది. గతంలో గెలుచుకున్న రివార్డు పాయింట్ల గడువు కూడా ముగిసి అవి వృథా అయిపోతాయి.అధిక క్రెడిట్ లిమిట్ ఉన్నా కార్డులను ఎక్కువగా వాడకపోతే క్రెడిట్ యూటిలైజేషన్ నిష్పత్తి తక్కువగా ఉంటుంది. ఫలితంగా క్రెడిట్ కార్డు స్కోరు పెరుగుతుంది. అదే కార్డు మూసేస్తే మాత్రం క్రెడిట్ స్కోరు తగ్గుతుంది.

## ఈ స్టాక్‌పై రూ.4 లక్షల పెట్టుబడి..ఏడేళ్ల లోనే రూ.56 లక్షల లాభం..


న్యూఢిల్లీ-నవభూమి:స్టాక్ మార్కెట్. ఇది అనేక మందికి కూడా అర్థం కాదని, దీని నుంచి పెద్ద ఎత్తున నష్టాలు వస్తాయని పలువురు చెబుతుంటారు. కానీ స్టాక్ మార్కెట్ గురించి సరిగ్గా తెలుసుకుని, దీర్ఘ కాలంలో మంచి స్టాక్స్ ఎంపిక చేసుకుని ఇన్వెస్ట్ చేస్తే మాత్రం భారీ లాభాలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఆయా కంపెనీల షేర్స్ కొనుగోలు చేసి కనీసం ఐదేళ్లు లేదా పదేళ్ల వరకు చూస్తే మాత్రం, మీరు చేసిన పెట్టుబడి కంటే రెట్టింపు మొత్తాలను పొందవచ్చని అంటున్నారు. ఇక్కడ కూడా అచ్చం అలాగే జరిగింది. కానీ ఇది ఓ చిన్న కంపెనీ స్టాక్ విషయంలో జరగడం విశేషం. ఎందుకంటే చిన్న కంపెనీల స్టాక్ ఎంపిక చేసుకుని పెట్టుబడులు చేయడం అంత ఈజీ కాదని చెప్పవచ్చు.650% కంటే ఎక్కువ..అలాంటి కంపెనీలను ఎంచుకుని భారీ లాభాలను అందించిన వాటిలో ఇప్పుడు రతి స్టీల్ కూడా చేరింది. ఎందుకంటే ఈ కంపెనీలో ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడిదారులకు ఇది గత ఐదు సంవత్సరాలలో దాదాపు 650% కంటే ఎక్కువ రాబడిని అందించింది. ఈ క్రమంలో ఈ స్టాక్ అనేక మంది చిన్న పెట్టుబడిదారుల కలలను నిజం చేసింది. ఈ మధ్య కాలంలో ఈ స్టాక్ పనితీరులో భారీ హెచ్చుతగ్గులు కనిపించాయి. ఈ నేపథ్యంలో స్మాల్ క్యాప్ స్టాక్ రతి స్టీల్ షేర్లు సోమవారం 7% కంటే ఎక్కువ పెరిగి రూ.30కి చేరుకున్నాయి.4 లక్షల రూపాయలు..ఈ కంపెనీ స్టాక్ ఏడేళ్ల క్రితం అంటే 2018లో రూ.2గా ఉంది. ఆ సమయంలో ఈ కంపెనీ స్టాక్స్ రెండు లక్షలు కొనుగోలు చేసి, ఇప్పటి వరకు ఉంచిన వారికి మంచి లాభాలు వచ్చాయని చెప్పవచ్చు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11
హైదరాబాద్
బుధవారం
14 । మే । 2025





# త్రివిధ దళాధిపతులతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ కీలక భేటీ



**న్యూఢిల్లీ-నవభూమి:**త్రివిధ దళాధిపతులతో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక భేటీ నిర్వహించారు. ఇవాళ ఉదయం ఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి సీడీఎస్ అనిల్ చౌహాన్‌తోపాటు ఆర్మీ చీఫ్, నేవీ చీఫ్, వైస్ ఎయిర్ చీఫ్, రక్షణ కార్యదర్శి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాల్పుల విరమణ, ఆపరేషన్ సిందూర్, సరిహద్దుల్లో భద్రతా పరిస్థితులపై అధికారులతో రాజ్‌నాథ్ చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.మరోవైపు పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకున్న విషయం తెలిసిందే. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు 'ఆపరేషన్ సిందూర్' తో అన్ని విధాలుగా దెబ్బతీసింది. ఈ నేపథ్యంలో పలు దేశాల సైనిక రాయబారులకు కేంద్రం ఇవాళ ప్రత్యేక బ్రీఫింగ్ ఇవ్వనుంది. మధ్యాహ్నం 3:30 గంటలకు ఢిల్లీలోని రక్షణ శాఖ కార్యాలయంలో కీలక భేటీ జరగనుంది. ఇందులో 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన ముఖ్య వివరాలను ఆయా దేశాల ప్రతినిధులతో పంచుకోనుంది. ఈ బ్రీఫింగ్‌కు ముందు త్రివిధ దళాధిపతులతో రాజ్‌నాథ్ భేటీ నిర్వహించి.. ఆయా అంశాలపై చర్చలు జరుపుతున్నారు.

## డుప్లికేట్ ఓటర్ ఐడీకార్డుల సమస్యను పరిష్కరించాం: ఎన్నికల సంఘం



**న్యూఢిల్లీ-నవభూమి:**కేంద్ర ఎన్నికల సంఘంఇవాళ కీలక ప్రకటన చేసింది. ఎపిక్ నెంబర్లు.. ఓటరు ఐడీ నెంబర్లకు చెందిన 20 ఏళ్ల నాటి సమస్యను పరిష్కరించినట్లు ఈసీఐ తెలిపింది. డూప్లికేట్ ఓటర్ ఐడెంటిటీ కార్డు నెంబర్ల సమస్యను పరిష్కరించినట్లు ఎన్నికల సంఘం పేర్కొన్నది. 2005 నుంచి వివిధ రాష్ట్రాలు.. ఓవర్‌లాపింగ్ ఆల్ఫాన్యూమరిక్ సిరీస్‌ను వాడుతోంది. దీని వల్ల ఆ సమస్య ఉత్పన్నమైనట్లు ఈసీ చెప్పింది. అయితే దేశవ్యాప్తంగా సుమారు 99 కోట్ల ఓటర్ల ఐడీ కార్డులను వెరిఫికేషన్ చేశామన్నారు. వీటిల్లో చాలా తక్కువ సంఖ్యలో డూప్లికేట్ ఓటర్ ఐడీ కేసులు ఉన్నట్లు గుర్తించామన్నారు. అయితే ఆ కేసులన్నీ వాస్తవమైనవే అని, ఆ ఓటర్లకు అందరికీ కొత్త, విశిష్టమైన ఎపిక్ నెంబర్లతో ఐడీలు జారీ చేసినట్లు ఎన్నికల సంఘం పేర్కొన్నది. డూప్లికేట్ ఓటరు ఐడీ కార్డులతో ఓటింగ్‌లో ఎటువంటి సమస్య రాలేదని ఈసీ చెప్పింది. ఎందుకంటే సంబంధింత పోలింగ్ స్టేషన్‌లోనే ఓట్లు వేయడం వల్ల సమస్య రాలేదన్నది.

## 6 రోజుల తర్వాత.. శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్‌లో తిరిగి ప్రారంభమైన విమాన కార్యకలాపాలు



**శ్రీనగర్--నవభూమి:**జమ్ము కశ్మీర్‌లోని శ్రీనగర్ ఎయిర్ పోర్ట్ లో విమాన సర్వీసులు తిరిగి ప్రారంభమయ్యాయి .భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలతో ఉత్తర, వాయువ్య ప్రాంతాల్లో దాదాపు 32 విమానాశ్రయాలను అధికారులు మూసివేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో సోమవారం ఆయా విమానాశ్రయాలు తిరిగి తెరుచుకున్నాయి.శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్‌ను కూడా అధికారులు నిన్ననే తెరిచినప్పటికీ విమాన కార్యకలాపాలు మాత్రం మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఇవాళ తొలి విమానం ఎయిర్ ఇండియాకు చెందిన 827 విమానం ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. దాదాపు ఆరు రోజుల తర్వాత ఈ ఎయిర్‌పోర్ట్‌లో విమాన కార్యకలాపాలు మొదలు కావడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

32 ఎయిర్‌పోర్టులు రీఓపెన్‌భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలతో ఉత్తర, వాయువ్య ప్రాంతాలలో మూసివేసిన 32 ఎయిర్‌పోర్టులను తిరిగి తెరిచినట్టు భారత విమానయాన నియంత్రణ సంస్థ సోమవారం ప్రకటించింది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ కుదరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. శ్రీనగర్, ఛండీగఢ్, అమృత్‌సర్‌లో విమానాల రాకపోకలు ప్రారంభమైనట్టు ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) స్పష్టం చేసింది. ప్రయాణికులు విమానాల స్టేటస్ కోసం ఆయా సంస్థల ఎయిర్‌లైన్స్‌లను నేరుగా లేదా వారి వెబ్‌సైట్‌ల ద్వారా వివరాలను తెలుసుకోవాలని ఏఏఐ సూచించింది.

## సీబీఎస్‌ఈ పది ఫలితాలు కూడా వచ్చేశాయ్..



**న్యూఢిల్లీ-నవభూమి:** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్‌ఈ)10వ తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం మధ్యాహ్నం తర్వాత సీబీఎస్‌ఈ బోర్డు వీటిని విడుదల చేసింది. ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 4 మధ్య సీబీఎస్‌ఈ 10, 12వ తరగతి పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. 23,71,939 మంది విద్యార్థులు సీబీఎస్‌ఈ పది పరీక్షలకు హాజరయ్యారు. తాజా ఫలితాల్లో 93.66 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. అయితే, 10వ తరగతి ఫలితాల లింక్ ఇంకా ఎక్కడా యాక్టివ్‌లో లేదు.ఇక ఇవాళ ఉదయం సీబీఎస్‌ఈ 12వ తరగతి ఫలితాలు కూడా విడుదలైన విషయం తెలిసిందే. దాదాపు 16 లక్షలకుపైగా విద్యార్థులు సీబీఎస్‌ఈ 12వ తరగతి పరీక్షలకు హాజరయ్యారు. అందులో 88.39 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లో బాలుర కంటే బాలికలే ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు.

## అమెరికా వస్తువులపై భారత్ ప్రతీకార సుంకాలు..!



**శ్రీనగర్--నవభూమి:** భారత వస్తువులపై అమెరికా విధించిన సుంకాల కు ప్రతీకారంగా.. అమెరికా వస్తువులపై భారత్ సుంకాలు విధించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థకు తెలియజేసింది. భారత స్టీల్, అల్యూమినియంపై అమెరికా విధించిన సుంకాలకు ప్రతిగా భారత్ ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రత్యేకమైన అమెరికా వస్తువులకు ఇస్తున్న రాయితీలను నిలిపివేసి, దిగుమతి సుంకాలను పెంచనున్నట్లు వెల్లడించింది.అమెరికా ఇటీవల విధించిన టారిఫ్‌ల కారణంగా 7.6 బిలియన్ డాలర్ల విలువైన భారత ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుంది. అందుకే అగ్రరాజ్యం రక్షణాత్మక వైఖరిని అవలంభిస్తోందని భారత్ తప్పుపట్టింది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై భారీఎత్తున టారిఫ్‌లు విధించారు. క్రూడ్ స్టీల్ తయారీలో ప్రపంచంలోనే భారత్ రెండో స్థానంలో ఉంది. ఇప్పుడు దీనిపై ట్రంప్ టారిఫ్‌ల ప్రభావం పడనుంది.ఇప్పుడు అమెరికా వస్తువులపై ప్రతీకార టారిఫ్‌లు విధిస్తామని ప్రపంచ వాణిజ్య సంస్థకు భారత్ తెలియజేయడం ఇరుదేశాల మధ్య వాణిజ్య ఘర్షణ పెరుగుతోందనడానికి సంకేతంగా చెప్పవచ్చు. సరికొత్త వాణిజ్య ఒప్పందానికి న్యూఢిల్లీ-వాషింగ్టన్ అత్యంత సమీపానికి వచ్చినట్లు వార్తలొస్తున్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. అమెరికాకు వాణిజ్యలోటును తగ్గించడం కోసం ఈ డీల్ ద్వారా భారత్ చాలా రాయితీలను ఆఫర్ చేసినట్లు

# కావేరీ నదిలో శవమై తేలిన పద్మశ్రీ అవార్డు గ్రహీత.. అసలెవరీ సుబ్బన్న అయ్యప్పన్..?



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత వ్యవసాయ పరిశోధనా మండలి మాజీ డైరెక్టర్ జనరల్, పద్మశ్రీ అవార్డు గ్రహీత సుబ్బన్న అయ్యప్పన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే మే 7వ తేదీ నుంచి ఈయన కనిపించకుండా పోగా.. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు అతడు ప్రతిరోజూ కావేరీ నది ఒడ్డున ఉన్న సాయిబాబా ఆశ్రమానికి వెళ్లేవారని తెలుసుకుని అక్కడకు వెళ్లారు. అక్కడే ఒడ్డుపై ఆయన బైక్ కనిపించగా.. అనుమానం వచ్చిన పోలీసులు నదిలో వెతికించారు. ఇలా కావేరీ నదిలో ఆయన మృతదేహం లభ్యం అయింది.ప్రస్తుతం 70 ఏళ్ల వయసు కల్గిన సుబ్బన్న అయ్యప్పన్.. వ్యవసాయం మత్స్య (ఆక్వాకల్చర్) శాస్త్రవేత్త. 2010 జనవరి నుంచి 2016 ఫిబ్రవరి వరకు ఆయన భారత వ్యవసాయ పరిశోధనా మండలికి డైరెక్టర్ జనరల్‌గా, వ్యవసాయ పరిశోధనా విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శిగా సేవలు అందించారు. భారత దేశంలో "నీలి విప్లవం" తీసుకు వచ్చిన వ్యక్తిగా ఆయన ప్రశంసలు కూడా అందుకున్నారు. చేపల పెంపకంలో కొత్తకొత్త, మెరుగైన పద్ధతులను అందుబాటులోకి తీసుకు వచ్చి.. ఎంతో మంది మత్స్యకారులకు అండగా నిలిచారు. భారతదేశం చేపలను పెంచే పట్టుకునే విధానాన్ని కూడా మార్చారు.

%అలాగే సుబ్బన్న అయ్యప్పన్.. భారత వ్యవసాయ పరిశోధనా మండలికి నాయకత్వం వహించిన మొదటి పంటయేతర శాస్త్రవేత్తగా కూడా గుర్తింపు పొందారు. ఇలా చాలా ఏళ్ల పాటు ప్రజల కోసం విపరీతమైన కృషి చేసిన ఈయన సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. అందుకే పద్మశ్రీ అవార్డును అందజేసి సత్కరించింది. ఇదిలా ఉండగా.. మైసూరులో తన కుటుంబ సభ్యులతో పాటు కలిసి ఉండే ఈయన మే 7వ తేదీ నుంచి కనిపించకుండా పోయారు. దీంతో కుటుంబ సభ్యులు.. బంధువులు, స్నేహితుల అందరికి ఫోన్ చేసి అడిగారు. ఎక్కడా ఆయన ఆచూకీ లభించక పోవడంతో.. స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈక్రమంలోనే ఆయన రోజూ ఎక్కడికి వెళ్తారు, ఏమేం చేస్తారు వంటివి అడగ్గా.. ఆయన దినచర్య గురించి కుటుంబ సభ్యులు చెప్పారు. ముఖ్యంగా ప్రతిరోజూ ఉదయం సుబ్బన్న అయ్యప్పన్ శ్రీరంగపట్నం సమీపంలోని కావేరీ నది ఒడ్డున ఉన్న సాయిబాబా ఆశ్రమానికి ధ్యానం కోసం వెళ్లేవారని చెప్పగా.. పోలీసులు ఒకసారి అక్కడకు వెళ్లారు. ఈక్రమంలోనే అక్కడి నది ఒడ్డున ఆయన ద్విచక్ర వాహనం కనిపించింది. దీంతో అందులో ఏమైనా దూకి ఉంటారా అని అనుమానం రాగా.. స్థానిక మత్స్యకారులను పిలిపించి అందులో వెతికించారు. ఇలా సుబ్బన్న అయ్యప్పన్ మృతదేహం లభ్యం అయింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఆయన కావాలనే ఆత్మహత్య చేసుకున్నారా లేక ఎవరైనా అందులో తోసి హత్య చేశారా అనే విషయాలను మాత్రం తెలియరాలేదు. అయ్యప్పన్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతం.. సైన్యం సంచలన ట్వీట్



**శ్రీనగర్--నవభూమి:**జమ్మూ కశ్మీర్‌లో మంగళవారం (మే 13) ఉదయం ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. షోపియాన్‌లోని కెల్లర్ ప్రాంతంలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన మూడు రోజుల తర్వాత జరిగిన తొలి ఎన్‌కౌంటర్ ఇదే. షోపియాన్‌లోని జంపాత్రి కెల్లర్ ప్రాంతంలో నలుగురు ఉగ్రవాదులు ఉన్నారన్న నిఘా వర్గాలు సమాచారంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. వెంటనే ఇండియన్ ఆర్మీ, జమ్మూ కశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. ఆ ప్రాంతానికి చేరుకుని నిర్బంధ తనిఖీలు నిర్వహించాయి.భద్రతా బలగాలు సోదాలు చేస్తున్న సమయంలో ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు అలర్ట్ అయ్యాయి. అనంతరం జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమైనట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి. హతమైనవారిని లష్కరే తొయిబా ఉగ్రవాదులుగా గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.తొలుత కుల్గామ్‌లోనూ.. తర్వాత షోపియాన్‌లో కాల్పులు మొదలయ్యాయి. దాదాపు మూడు గంటలుగా భీకర కాల్పులు జరిగినట్లు స్థానికులు తెలిపారు. అటవీ ప్రాంతంలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌పై భారత సైన్యం ట్వీట్ చేసింది. దీనికి 'ఆపరేషన్ కెల్లర్' అని పేరు పెట్టారు. రాష్ట్రీయ రైఫిల్స్ విభాగానికి చెందిన నిఘా సమాచారంతో ఆ ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపింది.

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా మే 7న ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోకి భారత సైన్యం ప్రవేశించి మెరుపుదాడులు చేసింది. దీంతో పాక్ రగిలిపోతూ భారత్‌పై మే 8,9 తేదీల్లో క్షిపణులు, డ్రోన్లు, యుద్ధ విమానాలతో దాడికి ప్రయత్నించింది. అయితే, ఈ దాడులను భారత సైన్యం సమర్ధవంతంగా అడ్డుకుని.. వాటిని తిప్పికొట్టింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకుని.. అణు యుద్ధానికి దారితీస్తుందనే ఆందోళన వ్యక్తమైంది. ఈ సమయంలో అమెరికా మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయి.

భారత్ ప్రతీకార దాడి.. పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలే టార్గెట్..అయితే, ఉగ్రవాదాన్ని ఆపాల్సిందేనని, లేకుంటే చర్చల ప్రసక్తేలేదని భారత్ తేల్చిచెప్పింది. అంతేకాదు, అవతల నుంచి ఒక్క తూటా పేలినా.. ఇవతల నుంచి క్షిపణులు విరుచుకుపడతాయని పాకిస్తాన్‌కు భారత్ స్పష్టం చేసింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోదీ.. పాకిస్థాన్ గడ్డపై ఉన్న ఉగ్రమూకల స్థావరాలను కూల్చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పాక్ చేస్తున్న అణ్వాయుధాల బెదిరింపులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. ఒకవేళ పాక్ అణ్వాయుధాలు ప్రయోగిస్తే.. ఆ తర్వాత ఏం చేయాలో భారత్‌కు తెలుసునని పేర్కొన్నారు. భవిష్యత్‌లో పాకిస్తాన్ ఏం చేస్తుంది అనేదానిపై ఒక కన్నేసి ఉంచినట్లు వెల్లడించారు.ఉగ్రవాదం-చర్చలు.. ఉగ్రవాదం వాణిజ్యం ఎప్పుడూ ఒకే దగ్గర ఉండవని మోదీ తేల్చి చెప్పారు. అదే సమయంలో నీళ్లు, రక్తం కలిసి ఒకే దగ్గర ప్రవహించలేవని ప్రధాని మోదీ హెచ్చరించారు.

**గూగుల్ ట్రెండ్స్‌లో ఆపరేషన్ కెల్లర్**

ఆపరేషన్ సిందూర్ తర్వాత జరిగిన తొలి ఎన్‌కౌంటర్ కావడంతో ఆపరేషన్ కెల్లర్ గూగుల్ ట్రెండ్స్‌లో నిలిచింది. ఈ ఎన్‌కౌంటర్‌లో హతమైనవారిలో.. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో పాల్గొన్న టెర్రరిస్టులు కూడా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వార్తల గురించి ఎక్కువ మంది సెర్చ్ చేస్తున్నారు.

ఛండీగర్, ఢిల్లీ, కర్ణాటక, హర్యానా, పంజాబ్ తదితర రాష్ట్రాల్లో ఆపరేషన్ కెల్లర్ గురించి ఎక్కువ మంది సెర్చ్ చేస్తున్నారు.

# ఆ ఏడు సిటీలకు విమానాలు రద్దు



**శ్రీనగర్--నవభూమి:**పహల్గామ్ ఉగ్రదాడి, తర్వాత ఆపరేషన్ సిందూర్ వంటి పరిణామాలతో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల వేళ సరిహద్దుకు సమీపంలోని విమానాశ్రయాలను ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా మూసివేశారు. అయితే, ఇరుదేశాల కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చి, ఉద్రిక్తతలు కాస్త తగ్గుముఖం పట్టడటంతో మూసివేసిన 32 విమానాశ్రయాలను తిరిగి తెరిచినట్టు కేంద్రం ప్రకటించింది. అయితే, ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు మే 13న మాత్రం శ్రీనగర్, జమ్మూ, అమృతసర్, చండీగఢ్ సహా ఇతర సరిహద్దు నగరాలకు తమ విమాన సర్వీసులను రద్దు చేసినట్టు ప్రకటించాయి.

ఎయిర్ ఇండియా ప్రకటించిన వివరాల ప్రకారం.. జమ్మూ, లేహ్, జోధ్‌పూర్, అమృతసర్, భుజ్, జామ్‌నగర్, చండీగఢ్, రాజ్‌కోట్‌లకు విమాన సేవలు ఈ రోజు (మే 13న) నిలిపివేశారు. అటు, ఇండిగో సంస్థ కూడా జమ్మూ, అమృతసర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు విమానాలను రద్దు చేసింది.ఎయిర్ ఇండియా (ట్విట్టర్)లో పోస్ట్ చేస్తూ.. "తాజా పరిణామాల దృష్ట్యా.. ప్రయాణికుల భద్రతను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుంటూ మే 13, మంగళవారం నాడు పై నగరాలకు విమాన సేవలు రద్దు చేశాం.. పరిస్థితిని మేము పర్యవేక్షిస్తూ సమయానికి అప్డేట్ ఇస్తాం" అని పేర్కొంది. ఇండిగో సంస్థ కూడా ఇలానే స్పందించింది: 'మీ ప్రయాణాలకు అంతరాయం కలిగించినందుకు చింతిస్తున్నాం. కానీ భద్రతే మా అత్యంత ప్రాధాన్యత. మా బృందాలు పరిస్థితిని గమనిస్తున్నాయి. ఏదైనా అప్డేట్ ఉంటే వెంటనే తెలియజేస్తాం' అని తెలిపింది.ఈ విమానాశ్రయాలు మొదట గత వారం భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో తాత్కాలికంగా మూసివేశారు. అయితే, భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. దీంతో సోమవారం (మే 12) నుంచి పౌర విమానాలకు మళ్లీ అనుమతి ఇచ్చారు. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకటించిన ప్రకారం.. మే 15 వరకు తాత్కాలికంగా మూసివేసిన 32 విమానాశ్రయాలు మళ్లీ తెరుచుకున్నాయి. అధంపూర్, అంబాలా, అవంతిపూర్, బఠిండా, బికనేర్, హల్వారా, హిండన్, జైసల్మేర్, కండ్లా, కాంగ్రా (గగ్గల్), కేశోడ్, కిషన్‌గఢ్, కులు మనాలి (భుంటార్), లూధియానా, ముంద్రా, నలియా, పఠాన్‌కోట్, పటియాలా, పోర్‌బందర్, సర్సావా, సిమ్లా, థాయిస్, ఉథర్లాయ్ లాంటి విమానాశ్రయాలు ఉన్నాయి.

**ఉద్రిక్తతల నేపథ్యం:**


ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడితో పాకిస్థాన్2కు సంబంధాలు ఉన్నట్లు గుర్తించిన భారత్.. మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (%ూశీఖ%) లోని లష్కరే తొయిబా (%ూమ%), జైషే మహమ్మద్ (%జీవవీ%), హిజ్బుల్ ముజాహిదీన్ శిబిరాలను ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో 100కి పైగా ఉగ్రవాదులను భారత సాయుధ దళాలు హతమార్చాయి. భారత దాడులకు ప్రతీకారంగా పాకిస్థాన్ సైన్యం డ్రోన్లు, క్షిపణులు, యుద్ధ విమానాలతో దాడులకు ప్రయత్నించింది. కానీ, వాటిని భారత వాయుసేన విజయవంతంగా తిప్పికొట్టింది.

# మరిన్ని S-400 మిస్సైల్స్ ఇవ్వండి..!



**శ్రీనగర్--నవభూమి:**ఎస్-400 భారత్ ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్‌ని రష్యా నుంచి దిగుమతి చేసుకోనుంది. ఇటీవల పాకిస్తాన్ డ్రోన్లు, మిసైల్స్‌తో దాడికి ప్రయత్నించగా ఎస్-400 సహాయంతో వాటిని భారత్ విజయవంతంగా కూల్చివేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అదనపు యూనిట్ల కోసం రష్యాను కోరింది. ఈ విషయాన్ని రక్షణ వర్గాలు వెల్లడించినట్లుగా ఇండియా టుడే తెలిపింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్, పీవోకేలోని తొమ్మిది ఉగ్రస్థావరాలను భారత్ ధ్వంసం చేసింది. అనంతరం పాకిస్తాన్ భారత్‌పై డ్రోన్లు, మిస్సైల్స్ దాడికి ప్రయత్నించింది.ఆ సమయం లో సరిహద్దుల్లో మోహరించిన ఎస్-400 మిస్సైల్ సిస్టమ్ అడ్డుకున్న విషయం తెలిసిందే. ఖచ్చితత్వంతో సరిహద్దు నుంచి వైమానిక ముప్పును ఎదుర్కోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పని చేసిన నేపథ్యంలో.. భారత్ తన వైమానిక రక్షణ సామర్థ్యాన్ని మరింత విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది. భారత్ విజ్ఞప్తికి రష్యా అంగీకారం తెలిపే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. రష్యాలో తయారు చేసిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను భారత్‌లో 'సుదర్శన్ చక్ర'గా పిలుస్తూ వస్తున్నారు. ఎస్-400 ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన మొబైల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్. దీన్ని సులభంగా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలించేందుకు అవకాశం ఉంటుంది. దాన్ని ఓ వాహనంపై అమర్చవచ్చు. ఒకేసారి మల్టిపుల్ టార్గెట్స్‌ని ధ్వంసం చేస్తుంది.ఒకేసారి 36 టార్గెట్‌లను ట్రాక్ చేసే సామర్థ్యం దీనికి ఉంది. అలాగే, 12 టార్గెట్స్‌పై ఒకే సారి దాడి చేస్తుంది. 600 కిలోమీటర్ల దూరం నుంచే ట్రాక్ చేస్తూ.. 400 కిలోమీటర్ల పరిధిలోనే శత్రువుల మిస్సైల్స్‌ను కూల్చే సత్తా వీటి సొంతం. విమానాలు, డ్రోన్లు, క్రూయిజ్ మిసైల్స్, బాలిస్టిక్ మిసైల్స్ ఇలా వేర్వేరు లక్ష్యాలను ఒకేసారి టార్గెట్ చేసి ఛేదిస్తుంది. వీటిని రియాక్షన్ టైమ్ చేలా వేగంగా ఉంటుంది. ఎస్-400 యాంటీ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్‌ను ఫైర్ చేసేందుకు ఐదు నిమిషాల్లోనే రెడీ చేయొచ్చు. ఇందులో 3డీ ఫేజ్‌డ్ అరే రాడార్ ట్రాకింగ్ సిస్టమ్ ఉంటుంది. ఈ మిస్సైల్ సిస్టమ్ కోసం భారత్ సుమారు రూ.35వేలకోట్లతో రష్యాతో ఒప్పందం చేసుకుంది. ఇప్పటి వరకు ఐదు యూనిట్లు డెలివరీ తీసుకుంది.

# దక్షిణ బంగాళాఖాతం, నికోబార్ దీవులకు చేరిన రుతుపవనాలు.. విస్తారంగా కురుస్తున్న వర్షాలు




**న్యూఢిల్లీ-నవభూమి:** నైరుతీ రుతు పవనాలు ముందుగానే వచ్చేశాయి. దక్షిణ బంగాళాఖాతంతో పాటు నికోబార్ దీవులకు రుతుపవనాలు చేరుకు న్నాయి. దీంతో అక్కడ వర్షాలు కురుస్తున్నాయి. గత 24 గంటల్లో నికోబార్ దీవుల్లో కొన్ని చోట్ల సాధారణ, మరికొన్ని చోట్ల భారీ వర్షపాతం నమోదు అయ్యింది. గడిచిన రెండు రోజుల నుంచి నికోబార్ దీవుల్లో విస్తృతంగా స్వల్ప స్థాయి వర్షం నమోదు అయ్యింది.దక్షిణ బంగాళాఖాతం, నికోబార్ దీవులు, అండమాన్ సముద్ర ప్రాంతాల్లో గత రెండు రోజుల నుంచి పశ్చిమ దిశ నుంచి వీస్తున్న గాలుల తీవ్రత పెరిగింది.సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో పశ్చిమ గాలి 20 నాట్ల వేగంతో వీస్తున్నది. నైరుతీ రుతుపవనాలు కదులుతున్న తీరుతో కేరళలోకి కూడా వర్షాలు ముందుగానే ప్రవేశించే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.ప్రస్తుతం అందుతున్న డేటా ఆధారంగా.. మే 13వ తేదీ నాటికి బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లోకి నైరుతీ రుతుపవనాలు ప్రవేశించినట్లు స్పష్టం అవుతున్నది. దక్షిణ అరేబియా సముద్రం, మాల్దీవులు, కొమోరిన్ ప్రాంతాలకు కూడా నైరుతీ త్వరగా ప్రవేశించే అవకాశాలు ఉన్నట్లు భావిస్తున్నారు. రానున్న మరో 3 లేదా 4 రోజుల్లో దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవులు, అండమాన్ సముద్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

## ఆన్‌లైన్‌లో ఇథనాల్ కొన్నారు.. నీళ్లు కలిపి అమ్మారు.. కల్తీ మద్యం కేసులో నిజాలు



**అమృత్‌సర్-నవభూమి:** పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో కల్తీ మద్యం తాగిన కేసులో 21మంది మృతిచెందిన విషయం తెలిసిందే. ఆ విషాద ఘటనకు చెందిన కొన్ని చేదు నిజాలు బయటకు వచ్చాయి. కల్తీ మద్యం వ్యాపారం చేస్తున్న ప్రబ్‌జీత్ సింగ్‌ను పోలీసులు పట్టుకున్నారు. అయితే ఆ కేసుకు చెందిన విషయాలను ఎస్ఎస్పీ మణిందర్ సింగ్ మీడియాకు వెల్లడించారు. నిందితుడు ప్రభ్‌జీత్ సింగ్.. ఆన్‌లైన్‌లో సుమారు 50 లీటర్ల ఇథనాల్ కొన్నాడని, ఆ తర్వాత నీళ్లు కలిపి దాన్ని 120 లీటర్ల కల్తీ మద్యంగా మార్చినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు చెప్పారు. ఈ కేసులో కుల్బీర్ సింగ్, సాహబ్ సింగ్, గుర్జాంత్ సింగ్, నిందర్ కౌర్‌లను అరెస్టు చేశారు.సాహెబ్ సింగ్ అనే వ్యక్తి ఇథనాల్‌ను ఆన్‌లైన్‌లో ప్రొక్యూర్ చేశారని ఎస్ఎస్పీ తెలిపారు. ఆ తర్వాత దాన్ని బస్సులు, కొరియర్ సర్వీసుల ద్వారా డిస్ట్రిబ్యూట్ చేసినట్లు చెప్పారు. అయితే ఆన్‌లైన్‌లో ఇథనాల్ అమ్ముతున్న కంపెనీలను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఆ కంపెనీలపై చర్యలు తీసుకునేందుకు పోలీసులు రంగ ప్రవేశం చేసినట్లు చెప్పారు.అమృత్‌సర్ చుట్టు పక్కల గ్రామాల్లో కల్తీ మద్యం తాగిన బాధితులకు ప్రభుత్వం చికిత్స అందిస్తున్నది. కల్తీ సారా తాగి విష లక్షణాలతో బాధపడుతున్న వారిని గుర్తిస్తున్నారు. బాధిత కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలని శిరోమని అకాలీ దళ్ నేత బిక్రమ్ సింగ్ మజీత తెలిపారు.

## భారత్ దాడిలో 11 మంది సైనికులు చనిపోయారు : పాకిస్థాన్



**శ్రీనగర్--నవభూమి:** పహ ల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకున్న విషయం తెలిసిందే. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు 'ఆపరేషన్ సిందూర్' తో గట్టి బుద్ధి చెప్పింది. భారత్ చేపట్టిన ఈ దాడితో పాక్‌కు భారీ నష్టం వాటిల్లింది. ఈ ఆపరేషన్‌లో తనకు జరిగిన నష్టాన్ని పాక్ తాజాగా వెల్లడించింది.భారత్ జరిపిన దాడిలో 11 మంది సైనికులు మరణించినట్లు తాజాగా వెల్లడించింది. మృతుల్లో ఆరుగురు పాక్ ఆర్మీకి చెందిన వారు కాగా, ఐదుగురు వైమానికి దళానికి చెందిన వారని తెలిపింది. ఇక ఈ దాడిలో మరో 78 మంది గాయపడినట్లు వెల్లడించింది. భారత్ చేపట్టిన ఆపరేషన్‌లో 40 మంది పౌరులు చనిపోగా.. 121 మంది గాయపడినట్లు పేర్కొంది. ఈమేరకు ఆ దేశ సైన్యానికి చెందిన డీజీ ఐఎస్‌పీఆర్ ఓ ప్రకటన విడుదల చేసింది.మరణించిన సైనికుల పేర్లను కూడా పాక్ వెల్లడించింది. ఆర్మీకి చెందిన నాయక్ అబ్దుల్ రెహమాన్, లాన్స్ నాయక్ దిలావర్ ఖాన్, లాన్స్ నాయక్ ఇక్రముల్లా, నాయక్ వకార్ ఖలీద్, సిపాయ్ ముహమ్మద్ అదీల్ అక్బర్, సిపాయ్ నిసార్ మరణించినట్లు తెలిపింది. ఇక వైమానిక దళానికి చెందిన స్క్వాడ్రన్ లీడర్ ఉస్మాన్ యూసుఫ్, చీఫ్ టెక్నీషియన్ ఔరంగజేబ్, సీనియర్


# పాన్-ఇండియా సినిమా అనేది ఒక పెద్ద స్కాం : అనురాగ్ కశ్యప్



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాన్-ఇండియా సినిమాలకు కేటాయిస్తున్న భారీ బడ్జెట్‌లు, వాటి నిర్మాణానికి తీసుకుంటున్న ఎక్కువ సమయం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మంచి కథలు చెప్పడం కంటే కేవలం పెద్ద సెట్‌ల కోసమే ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారని ఆయన విమర్శించారు. 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్', 'బాహుబలి', 'కేజీఎఫ్' వంటి విజయవంతమైన చిత్రాల పద్ధతినే ఇప్పుడు చాలా పాన్ ఇండియన్ సినిమాలు అనుసరిస్తున్నాయని కశ్యప్ అన్నారు. ఈ ట్రెండ్ కొత్త ఆలోచనలకు అడ్డుపడుతోందని, కథను చెప్పే విధానం యొక్క నాణ్యతను తగ్గిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. పెద్ద స్థాయిలో వినోదం అందించడం కంటే బలమైన కథాంశాలపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. చాలా సినిమాలు మంచి కథల వల్లే విజయం సాధించాయని, కేవలం "పాన్-ఇండియా" అనే పేరు వల్ల కాదని ఆయన గుర్తు చేశారు. అయితే కొన్ని పాన్-ఇండియా చిత్రాల విజయాన్ని ఆయన అంగీకరించారు. ముఖ్యంగా ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఆర్ఆర్ఆర్' సినిమాను ఆయన మెచ్చుకున్నారు. అలాగే, 'స్త్రీ' వంటి సినిమాలు విడుదలయ్యే ముందు పాన్-ఇండియా చిత్రాలుగా గుర్తింపు పొందకపోయినా గొప్ప విజయాన్ని సాధించాయని ఆయన పేర్కొన్నారు. పెద్ద బడ్జెట్‌తో నిర్మిస్తున్న పాన్-ఇండియా సినిమాలలో కేవలం 1% మాత్రమే బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంటున్నాయని కశ్యప్ ఆందోళన వ్యక్తం చేశారు.



# సింపుల్ ఫ్రాక్‌లో గుండెలు మరిగిస్తోంది




ఒకే ఒక్క పేరు.. ఇప్పుడు అన్ని ఇండస్ట్రీలను మరిగిస్తోంది. టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ అన్ని చోట్లా ఈ నామధేయమే పదే పదే వినిపిస్తోంది. అంతగా తన ప్రతిభ, డ్యాన్సులతో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ బ్యూటీ పేరు శ్రీలీల. ఒక తెలుగమ్మాయి ఈ స్థాయిలో దూసుకెళ్లడం అన్నది మునుపెన్నడూ లేదు. కెరీర్ ప్రారంభించిన చాలా తక్కువ సమయంలో స్టార్ డమ్ అందుకున్న ఏకైక తెలుగు బ్యూటీగా గొప్ప గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం బాలీవుడ్ లో కార్తీక్ ఆర్యన్ సరసన రొమాంటిక్ కామెడీ చిత్రంలో నటిస్తోంది. ఆషిఖీ ఫ్రాంఛైజీ సినిమా కాదు కానీ, ఇంచుమించు అదే షేడ్స్ తో కొత్త కథలో నటిస్తోందని కథనాలొచ్చాయి. శ్రీలీలకు ఇది బాలీవుడ్ లో గేమ్ ఛేంజర్ గా మారుతుందని కూడా అంచనా వేస్తున్నారు. మొదటి సినిమా సెట్స్ లో ఉండగానే, బాలీవుడ్ లో మరో సినిమాకి సంతకం చేసిందని కథనాలొచ్చాయి. మాస్ జాతర, పరాశక్తి, లెనిన్ అనే మూడు చిత్రాల్లోను నటిస్తోంది. మరోవైపు సోషల్ మీడియా ఫోటోషూట్లు, మ్యాగజైన్ కవర్ షూట్లతోను శ్రీలీల దూసుకెళుతోంది. తాజాగా ఓపెన్ మ్యాగజైన్ శ్రీలీల ముఖ చిత్రంతో ఒక కథనాన్ని ప్రచురించింది. ఈ ఫోటోషూట్ లో శ్రీలీల స్ట్రైకింగ్ ఫోజులతో కట్టి పడేసింది. సింపుల్ ఫ్రాక్ లో ఈ బ్యూటీ కట్టి పడేసింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ నుంచి యూనిక్ ఫోటోగ్రాఫ్ వైరల్ గా మారుతోంది.

# హమ్మయ్య ఆ హీరోయిన్ హిట్టు కొట్టిందోచ్..!

అందాల భామ కెతిక శర్మ ఆకాష్ పూరీ చేసిన రొమాంటిక్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. అంతకుముందు డబ్ స్మాష్ వీడియోలతో సోషల్ మీడియాలో క్రేజీ ఫాలోయింగ్ ఏర్పరచుకున్న అమ్మడు తెలుగు ఆఫర్ అందుకోగానే సూపర్ అనిపించుకుంది. ఐతే రొమాంటిక్ సినిమాలో కెతిక గ్లామర్ షో మెప్పించినా సినిమా వర్క్ అవుట్ కాలేదు. ఇక ఆ తర్వాత అశ్వద్ధామ చేసినా అది తుస్సుమన్నది. హీరోయిన్ గా చేసిన సినిమాలు ఫ్లాప్ అయితే ఆ కథానాయికలకు అవకాశాలు రావడం కష్టం. కెతిక విషయంలో కూడా అదే జరిగింది. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్, సాయి ధరం తేజ్ చేసిన బ్రో సినిమాలో కూడా నటించింది కెతిక. అది కూడా అంతగా కెరీర్ కి హెల్ప్ అవ్వలేదు. ఐతే కెరీర్ డైలమాలో పడిన ఈ అమ్మడు శ్రీవిష్ణు సినిమా ఛాన్స్ అందుకుంది. సింగిల్ అంటూ వచ్చిన సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. సింగిల్ సినిమాలో కెతిక లుక్స్ కూడా చాలా బాగున్నాయి. అమ్మడు కాస్త స్లిమ్ గా మారినట్టుగా ఉంది. అవకాశాల కోసం తమని తాము మార్చుకునే హీరోయిన్స్ కి కచ్చితంగా టాలీవుడ్ లో మంచి ఎంకరేజ్ మెంట్ ఉంటుంది. రొమాంటిక్ సినిమాతోనే తెలుగు ఆడియన్స్ లో హాలిలిట్ ఇమేజ్ తెచ్చుకున్న కెతిక ఫైనల్ గా సింగిల్ తో సక్సెస్ రుచి చూసింది. ఈ సింగిల్ ఇచ్చిన హిట్ జోష్ తో కెతిక ఇక మీదట ఇదే సక్సెస్ ఫాం కొనసాగిస్తుందేమో చూడాలి. సినిమా కథల విషయంలో హీరోయిన్స్ అందరు చేసే తప్పులనే చేస్తూ వచ్చింది కెతిక శర్మ. కేవలం రెండు డైలాగ్స్, 3 పాటల్లో కనిపించే సినిమాలు చేసినా లెక్క పెట్టుకోవడానికి తప్ప కెరీర్ కు ఎలాంటి ఉపయోగం ఉండదు. ఐతే ఇప్పుడిప్పుడే రియాలిటీని అర్థం చేసుకుంటున్న కెతిక ఇక మీదట కథల విషయంలో జాగ్రత్త పడే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. సింగిల్ హిట్ జోష్ లో ఉన్న కెతిక ఇదే ఊపులో మరో సినిమా అవకాశం అందుకుని అది కూడా సక్సెస్ కొడితే మాత్రం ఇక అమ్మడికి టాలీవుడ్ కెరీర్ కి ఇబ్బంది ఉండదని ఫిక్స్ అవ్వొచ్చు.



# ప్రతి యూనిఫాం వెనుక నిద్రపోని ఒక తల్లి ఉంటుంది..

## అలియా భట్ ఎమోషనల్ పోస్ట్



పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు సద్దుమణిగిన నేపథ్యంలో బాలీవుడ్ నటి అలియా భట్ ఇండియన్ ఆర్మీని ఉద్దేశించి ప్రత్యేక పోస్ట్ పెట్టారు. అలియా రాసుకోస్తూ.. గత కొన్ని రాత్రులు భిన్నంగా అనిపించాయి. ఒక దేశం ఊపిరి బిగబట్టినప్పుడు గాలిలో ఒకవిధమైన నిశ్శబ్దం ఉంటుంది. గత కొద్ది రోజులుగా మనం ఆ నిశ్శబ్దాన్ని అనుభవించాం. ఆ నిశ్శబ్దమైన ఆందోళన ప్రతి సంభాషణ వెనుక ఉంది, ప్రతి వార్తా వెనుక, ప్రతి భోజన బల్ల చుట్టూ ఆ నిశ్శబ్దం వినిపిస్తూనే ఉంది. ఎక్కడో పర్వతాలలో మన సైనికులు మేల్కొని, దేశకోసం మనకోసం యుద్ధం చేస్తున్నారనే అనే బరువును మనం అనుభవించాం అంటూ అలియా అన్నారు. మనలో చాలామంది మన ఇళ్లలో నిద్రపోతుండగా, బోర్డర్‌లో ఉన్న ప్రజలు, సైనికులు చీకటిలో నిలబడి, తమ ప్రాణాలను అడ్డుగా పెట్టి మన నిద్రను కాపాడుతున్నారు. ఇది కేవలం ధైర్యం మాత్రమే కాదు, త్యాగం. ప్రతి యూనిఫాం వెనుక నిద్రపోని ఒక తల్లి కూడా ఉంటుంది. ఆరోజు తన బిడ్డ జోలపాటలు వినే రాత్రి కాదని, అనిశ్చితితో, ఉద్రిక్తతతో కూడిన రాత్రి అని తన తల్లికి తెలుస్తుందని తెలిపింది. ఇటీవలే జరిగిన మాతృ దినోత్సవం గురించి అలియా స్పందిస్తూ.. పూలు పంచుకుంటూ, ఆప్యాయంగా పలుకరించుకుంటున్న వేళ, దేశం కోసం ప్రాణాలర్పించిన వీర సైనికులను కని పెంచిన తల్లుల గురించి నేను ఆలోచించకుండా ఉండలేకపోయాను. ప్రాణాలు కోల్పోయిన వారిని, ఇక ఎన్నటికీ ఇంటికి రాని సైనికులను, ఇప్పుడు ఈ దేశ హృదయంలో శాశ్వతంగా చెక్కిన వారి పేర్లను మనం తలుచుకుని దుఃఖిస్తున్నాము. వారి కుటుంబాలకు దేశం యొక్క కృతజ్ఞతలో శక్తి లభించాలని కోరుకుంటున్నాను అని ఆమె అన్నారు. ఈ రాత్రి నుంచి ఉద్రిక్తతతో కూడిన నిశ్శబ్దం తక్కువగా ఉండాలని, శాంతి నుండి పుట్టిన నిశ్శబ్దం ఎక్కువగా ఉండాలని మేము ఆశిస్తున్నాము. ప్రార్థనలు చేస్తూ, కన్నీళ్లను దిగమింగుకుంటున్న ప్రతి తల్లిదండ్రులకు ప్రేమను పంపుతున్నాము. ఎందుకంటే మీ బలం ఈ దేశాన్ని మీరు ఊహించిన దానికంటే ఎక్కువగా కదిలిస్తుంది. మనం కలిసి నిలబడదాం. మన రక్షకుల కోసం. భారతదేశం కోసం. జై హింద్ అంటూ అలియా రాసుకోచ్చారు. దేశంలో నెలకొన్న పరిస్థి తులపై పలువురు బాలీవుడ్ ప్రముఖులు సోషల్ మీడియాలో స్పందిస్తున్న తరుణంలో, అలియా భట్ చేసిన ఈ భావోద్వేగపూరితమైన పోస్ట్ అందరినీ కదిలిస్తోంది. పహల్గామ్ దాడి నుండి ఇండియా-పాక్ ఘర్షణ కాల్పుల విరమణ వరకు పలు అంశాలపై బి-టౌన్ ప్రముఖులు తమ అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తం చేస్తున్నారు. మన సాయుధ దళాల కోసం అలియా చేసిన ఈ సూటి హృదయపూర్వకమైన సందేశం విశేషంగా నిలుస్తోంది.

# కాలేజ్ డేస్ నుండే మహేష్ బాబుకి త్రిష పరిచయమా?



కాలేజ్ డేస్ నుండే మహేష్ బాబుకి త్రిష పరిచయమా?.. ఏం చెప్పిందంటే..!సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రిష జోడీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ జోడికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఉంటుంది. వీరిద్దరు అతడు సినిమాలో నటించగా, అప్పట్లో ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికి కూడా ఈ సినిమా టీవీలో వేస్తే చాలు చాలా ఇంట్రెస్ట్‌గా ఎంతోమంది చూస్తూ ఉంటారు. ఒక రకంగా టీవీలో బ్లాక్ బస్టర్ సినిమా ఏది అంటే అతడు అనే అంటారు అందరూ. మహేష్ బాబు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన ఈ సినిమా థియేటర్స్ లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన బుల్లి తెరపై మాత్రం మంచి విజయం సాధించింది. ముఖ్యంగా ఈ చిత్రంలో త్రిష, మహేష్ మధ్య సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి బావ ప్రేమకోసం ఎదురుచూసే పల్లెటూరి అమ్మాయిగా త్రిష పాత్రలో ఒదిగిపోయింది. ఇక మహేష్ బాబు కూడా కాస్త యాటిట్యూడ్ ప్రదర్శిస్తూ సీరియస్‌గా చాలా అద్భుతంగా నటించారు. వారిద్దరి పాత్రలకి ప్రేక్షకులు ఇట్టే కనెక్ట్ అయ్యారు. అతడు తర్వాత త్రిష మహేష్ బాబు కలిసి సైనికుడు సినిమా చేశారు. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆ తర్వాత త్రిష, మహేష్ బాబు కలిసి నటించలేదు. ఇదిలా ఉంటే ఓ ఇంటర్వ్యూలో మహేష్ బాబు గురించి త్రిష ఆసక్తికర కామెంట్స్ చేసింది. మహేష్ బాబు తన ఫేవరెట్ హీరోల్లో ఒకరు అని చెప్పిన ఈ ముద్దుగుమ్మ .. మహేష్ బాబు సెట్ లో చాలా సరదాగా ఉంటాడని, చాలా హార్డ్ వర్క్ చేస్తాడు అని పేర్కొంది..ఎంత పెద్ద స్టార్ హీరో అయినా కూడా అందరిని చాలా గౌరవిస్తాడు. అసలు కారవాన్ లోకి కూడా వెళ్లడు. తన షూటింగ్ అయిపోయినా కూడా .. మానిటర్ దగ్గర కూర్చొని ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉంటారు.. చాలా మందికి తెలియని విషయం ఏంటంటే మహేష్ బాబు నాకు చాలా కాలం నుంచి తెలుసు. మేము ఇద్దరం కాలేజ్ డేస్‌లో చెన్నైలో ఉన్నాము. మా ఇద్దరికి మ్యూచువల్ ఫ్రెండ్స్ ఉండేవారు. వారి వల్ల మహేష్ తో పరిచయం ఏర్పడింది. ఆ టైం లో మేము యాక్టర్స్ అవుతామని ఊహించలేదు. అప్పుడు హాయ్, బాయ్ ఫ్రెండ్షిప్ మాత్రమే ఉండేది అని త్రిష పేర్కొంది. ఇక ఈ అమ్మడు చాలా రోజుల తర్వాత తెలుగులో చిరంజీవితో విశ్వంభర చేస్తుంది. ఇక మహేష్ బాబు రాజమౌళి సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా ఆఫ్రికన్ అడావుల నేపథ్యంలో ఉంటుందని తెలుస్తోంది. అలాగే ఈ సినిమాకు గరుడ, గోల్డ్ అనే టైటిల్స్ ను పరిశీలిస్తున్నారట.

# 'పూరి సేతుపతి' ప్రాజెక్ట్‌లో విద్యా బాలన్?



టాలీవుడ్ సంచలన దర్శకుడు పూరి జగన్నాథ్ తన తదుపరి పాన్-ఇండియా ప్రాజెక్ట్ కోసం కోలీవుడ్ స్టార్ విజయ్ సేతుపతితో కలిసి పనిచేయనున్న విషయం తెలిసిందే. 'పూరి సేతుపతి' అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రంలో ఈ చిత్రంలో జాతీయ అవార్డు గ్రహీత, సీనియర్ నటి టబు కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా, ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ విద్యా బాలన్ కూడా నటించనున్నట్లు ఫిల్మ్ సర్కిల్‌లో జోరుగా వార్తలు వినిపిస్తున్నాయి. లేటెస్ట్ రిపోర్ట్స్ ప్రకారం, పూరి జగన్నాథ్ ఈ సినిమాలో విద్యా బాలన్ కోసం ఒక శక్తివంతమైన పాత్రను ప్రత్యేకంగా రూపొందించారట. ఆమె ఈ చిత్రంలో ఒక రాజకీయ నాయకురాలిగా కనిపించనున్నట్లు సమాచారం. అయితే, ఈ విషయంపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. ఇదివరకే ఈ సినిమాలో ప్రముఖ నటీనటులైన రాధికా ఆప్టే, నివేత థామస్ మలయాళ స్టార్ ఫహద్ ఫాజిల్ ముఖ్య పాత్రల కోసం చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వచ్చాయి. దీంతో ఈ చిత్రం భారీ తారాగణంతో రూపొందనుందని తెలుస్తోంది. ఈ చిత్రం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది. పూరి జగన్నాథ్ విజయ్ సేతుపతి కెరీర్‌లో ఇది ఒక ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌గా నిలువనుంది. పూరి జగన్నాథ్ తన నట-నిర్మాత ఛార్మి కౌర్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించ నున్నారు. చిత్రం గురించిన మరిన్ని అధికారిక వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. ప్రొడక్షన్ కూడా త్వరలోనే ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ క్రేజీ కాంబినేషన్‌తో వస్తున్న ఈ చిత్రంపై సినీ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# మైండ్‌సెట్‌ను మార్చిన కింగ్.. టెస్టుల్లో ముగిసిన కోహ్లీ శకం



**హైదరాబాద్-నవ భూమి:** టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విరాట్ కోహ్లీ. ఆ ఫార్మాట్‌లో అనితరసాధ్యుడు అనిపించుకున్నాడు. సంప్రదాయ క్రికెటర్ల తరహాలో కాకుండా.. చాలా ధైర్యవంతుడి తరహాలో అతను టెస్టు క్రికెట్‌ను ఆడాడు. సచిన్ టెండూల్కర్ తర్వాత ఇండియన్ క్రికెట్‌లో ప్రభావంతమైన బ్యాటర్‌గా కింగ్ కోహ్లీ పేరు తెచ్చుకున్నాడు. భారత జట్టు టెస్టు పోకడనే మార్చేశాడతను. భారతీయ క్రికెటర్ల సైకాలజీపై ప్రభావాన్ని చూపిన క్రికెటర్‌గా కోహ్లీ నిలుస్తాడు. దశాబ్ద కాలంలో అతను కేవలం పరుగులు మాత్రమే పారించలేదు.. క్రికెట్ అభిమానుల్లో అతను ఆశల్ని పెంచాడు. బ్యాటింగ్‌లో సంప్రదాయ విధానాలను సవాల్ చేశాడు. కొత్త తరహా టీమిండియాను తయారు చేయడంలో సఫలం అయ్యాడు. టెస్టు ఫార్మాట్‌ను విరాట్ వీడడం అది జట్టుకు కొంత లోటే. బ్యాటింగ్ సగటుతో దుమ్మురేపిన కోహ్లీ లాంటి మరో బ్యాటర్ టెస్టుల్లో ఎవరూ లేరని చెప్పవచ్చు. నిజానికి ఒకప్పుడు భారత క్రికెటర్లు ఎక్కువగా టెక్నికల్ స్కిల్‌తో మాత్రమే ఆడేవారు. సైకాలజీ విషయానికి వస్తే వారిలో కొంత ఆత్మనూన్యత ఉండేది. కానీ కోహ్లీ ఎంట్రీతో టెస్టు క్రికెట్‌లో ఇండియన్ గేమ్ స్టయిల్ మారిపోయింది. గంగూలీ, ధోనీ కెప్టెన్లుగా తమదైన స్టయిల్‌లో రాణించగా.. కోహ్లీ మాత్రం అగ్నిశిఖలాగా భారతీయ టెస్టు క్రికెట్‌లో జోష్‌ను పెంచేశాడు. విదేశీ పిచ్‌లపై విరుచుకుపడే ఆటను అతను ప్రదర్శించాడు. విదేశీ గడ్డలపై కూడా ఈజీగా గెలవవచ్చు అని నిరూపించాడు. దేన్నీ వదిలేది లేదన్న స్టయిల్‌లో అతను గ్రౌండ్‌లో ఆడేవాడు. ఇంకా ఇంకా కావాలన్న కసితో అతను పర్ఫార్మ్ చేసేవాడు. కోహ్లీ కెరీర్‌ను రెండు సిరీస్‌లు మార్చేశాయి. అతని క్యారెక్టర్ ఏంటో కూడా ఆ సిరీస్‌ల్లో తెలిసిపోయింది. ఇంగ్లండ్, ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో కోహ్లీ ఓ కొత్త తేజంలా మెరిశాడు. క్రికెట్‌లో ధీటైన ఆ రెండు జట్లకు టఫ్ ఫైట్ ఇచ్చాడతను. 2014 సిరీస్‌లో ఇంగ్లండ్ బౌలర్ అండర్సన్ తన లేట్ స్వింగ్‌తో కోహ్లీని ఇబ్బందిపెట్టాడు. వాస్తవానికి ఆ సీజన్‌లో కోహ్లీ ఫెయిల్ అయ్యాడు. కానీ ఆ తర్వాత అతను బలోపేతం అయ్యాడు. టెక్నికల్ లోపాలను సరిదిద్దుకుని మళ్లీ రాణించాడు.

# టెస్టు క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన విరాట్ కోహ్లీ.. సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్టు



**హైదరాబాద్-నవ భూమి:** డ్యాషింగ్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ నేపథ్యంలో అతను ఇన్‌స్టా అకౌంట్‌లో ఓ భావోద్వేగపూరిత పోస్టును పెట్టాడు. టెస్టు క్రికెట్‌లో దేశం తరపున అరంగేట్రం చేసి 14 ఏళ్లు అవుతున్నట్లు కోహ్లీ తన పోస్టులో తెలిపాడు. టెస్టు ఫార్మాట్ తనకు ఎంతో నేర్పిందని, తనను పరీక్షించిందని, తతను తీర్చిదిద్దిందని, జీవితానికి కావాల్సిన ఎన్నో పాఠాలు నేర్పినట్లు కోహ్లీ పేర్కొన్నాడు. తెలుపు రంగు దుస్తుల్లో ఆడడం ఎంతో ప్రత్యేకంగా ఉంటుందన్నారు. టెస్టు ఫార్మాట్‌ను వీడడం సులువైన అంశం కాదు అని, కానీ సరైన సమయం అని, ఆ ఫార్మాట్ ఎంతో చేశానని, తనకు కూడా ఎంతో కలిసి వచ్చిందన్నారు. ఊహించినదాని కన్నా ఎక్కువే లాభం జరిగిందన్నాడు.

# ఆఫ్ఘనిస్తాన్‌లో చెస్‌పై బ్యాన్..



**న్యూఢిల్లీ-నవభూమి:** తాలిబన్ ప్రభుత్వం షాకింగ్ నిర్ణయం తీసుకున్నది. తమ దేశంలో చెస్ ఆడడంపై నిషేధం విధించింది. ఇప్పటికే పలు రకాల క్రీడలను వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆఫ్ఘనిస్తాన్‌లోని ఖామా ప్రెస్ ఈ విషయాన్ని వెల్లడించింది. మే ఒకటి నుంచి చెస్‌ని నిలిపివేస్తున్నట్లు క్రీడా మంత్రిత్వ శాఖ అధికారులు ధ్రువీకరించింది. గత సంవత్సరం ప్రభుత్వం ప్రకటించిన ధర్మ ప్రచారం, దుర్మార్గ నివారణ చట్టం కింద బ్యాన్ విధిస్తున్నట్లు స్పోర్ట్స్ డైరెక్టరేట్ ప్రతినిధి అటల్ మష్వానీ పేర్కొన్నారు. చెస్ జూదానికి మూలంగా పరిగణిస్తున్నామని.. ఇస్లామిక్ చట్టాలకు అనుగుణంగా ఉందో లేదో నిర్ధారించే వరకు నిషేధం అమలులో ఉంటుందని పేర్కొన్నారు. అప్పటి వరకు చెస్ సంబంధిత కార్యకలాపాలు ప్రారంభించేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేసింది. తాలిబన్ల ధర్మం ప్రచారం, దుర్మాగ నివారణ మంత్రిత్వ శాఖ సైతం ఆఫ్ఘనిస్తాన్ చెస్ సమాఖ్యను రద్దు చేసింది.. ఇస్లామిక్ చట్టం చెస్‌ను 'హరామ్' (నిషిద్ధం)గా ప్రకటించిందని ఖామా ప్రెస్ నివేదించింది. ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్లు అధికారాన్ని చేజిక్కించుకున్నప్పటి నుంచి సాంస్కృతిక, సామాజిక, క్రీడా కార్యక్రమాలపై ఆంక్షలు పెరుగుతున్నాయి. తాలిబన్ నిషేధం ప్రకటనకు ముందు అనేక మంది చెస్ ఆటగాళ్లు, చెస్ సమాఖ్య అధికారులు తమ కార్యకలాపాలను కొనసాగించేందుకు తాలిబన్ నేతృత్వంలోని క్రీడా మంత్రిత్వ శాఖ నుంచి అనుమతి, ఆర్థిక సహాయాన్ని అభ్యర్థించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే తాలిబన్ సర్కారు వారి ఆశలపై నీళ్లు చల్లుతూ.. నిషేధం విధించింది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**